

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



సంపుటి 11 | సంచిక 108
సోమవారం | 12 ఫిబ్రవరి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, బహుళ పక్ష తిథి : ద్వాదశి రా.8.23, పూర్వాషాఢ రా.2.33, వర్జ్యం ఉ.10.33 నుంచి 12.19 వరకు, రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ.6.48 గం; సూర్యాస్తమయం: సా. 6.13 గం.

ఇసుక తిన్నెల్లో నారాయణుడు



ఎడారి దేశంలో తొలి హిందూ దేవాలయానికి మోడీ శంకుస్థాపన

- భారత్ నిరాశావాద దశను దాటేసింది
- ప్రవాస భారతీయులతో నరేంద్ర మోడీ
- అబూధాబీలో మోడీకి ఘనస్వాగతం
- పలు ఒప్పందాలపై సంతకాలు
- అత్యంత మిత్ర దేశాల్లో యూఏఈ ఉందన్న నరేంద్ర మోడీ
- యూఏఈ అమరవీరులకు నివాళులు
- 21వ శతాబ్దం ఆసియాదేనని వెల్లడి



దుబాయి : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో హిందువుల తొలి ఆలయ నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. 55 వేల చదరపు మీటర్ల స్థలంలో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు. బోచసాన్వాసి శ్రీ అక్షర్ పురుషోత్తం స్వామి నారాయణ్ సంస్థ (బీఏపీఎస్) ఆధ్వర్యంలో ఈ ఆలయ నిర్మాణ ప్రాజెక్టు జరుగుతోంది. ఆలయ శంకుస్థాపన అనంతరం ఆయన దుబాయిలోని ఒపెరా హౌస్‌లో ప్రవాస భారతీయులతో ఏర్పాటు చేసిన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ, దుబాయిలోని ప్రవాస భారతీయులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. 'భారత్ నుంచి వచ్చిన 30 లక్షల మందికి గల్ఫ్ దేశాలు ఆశ్రయం కల్పిస్తున్నాయి. సొంత దేశంలోనే ఉంటున్న భావన కలిగేలా చేస్తున్నందుకు కృతజ్ఞతలు. హిందువుల కోసం ఆలయ నిర్మాణానికి అంగీకరించిన దుబాయి యువరాజుకు 125 కోట్ల భారతీయుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ఆలయం ప్రత్యేకంగా ఉండడమే కాదు వసుధైక కుటుంబం అనే సందేశాన్ని కూడా ఇస్తుందని విశ్వసిస్తున్నా' అని మోడీ పేర్కొన్నారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రపంచవ్యాప్తంగా భారత్ ర్యాంకు 142 నుంచి 100కు చేరడం అభినందనీయం. కానీ దీంతో మేము సంతృప్తి చెందడం లేదు. దీన్ని మరింత మెరుగుపడేలా చేసేందుకు కృషి చేస్తాం. మీ కలలను నిజం చేసేందుకు సమష్టి కృషి చేస్తాం' అని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న అతిపెద్ద సంస్కరణలైన వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ), పెద్ద నోట్ల రద్దు నిర్ణయాలను మోడీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేద ప్రజలు కూడా పెద్ద నోట్ల చలామణీ రద్దును అంగీకరించారని పేర్కొన్నారు. జీఎస్‌టీ నిర్ణయం కూడా సరైనదేనని మరో ఏడేళ్లలో ప్రజలు విశ్వసిస్తారని పేర్కొన్నారు. చాలా సంవత్సరాల తరువాత పొరుగు దేశాలతో భారత్ మెరుగైన సత్సంబంధాలను ఏర్పరచుకుంటోందని మిగతా 6లో

కూలిన విమానం

రష్యాలో 71 మంది మృతి

- కుప్పకూలిన సరటోవ్ ఎయిర్‌లైన్స్ విమానం
- టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే విషాదం
- ఆరుగురు విమానం సిబ్బంది సహా ప్రయాణికులంతా సజీవ దహనం



మాస్కో : రష్యాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. 71 మందితో వెళుతున్న ఓ విమానం కూలిపోయింది. సరటోవ్ ఎయిర్‌లెన్స్‌కు చెందిన ఏఎన్-148 విమానం రాజధాని మాస్కోలోని డొమొడెవోడో ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయింది. కానీ టేకాఫ్ అయిన రెండు నిమిషాలకే మిగతా 6లో

కాంగ్రెస్‌పై మోడీ అసత్యాలు

- ఆస్కార్ అవార్డును పొందగలిగేంత నటుడు మన ప్రధాని
- అంజయ్యకు ఎంతో గౌరవం ఇచ్చిన పార్టీ మాది
- ఢిల్లీలో కేవీపీ రామచంద్రరావు



6లో



హైదరాబాద్‌లో ఆదివారం నాడు జరిగిన మంద కృష్ణ మాదిగ కుమార్తె వివాహానికి హాజరై అభినందనలు తెలుపుతున్న సూర్య చైర్మన్ నూకారపు సూర్యప్రకాశరావు

యూరి అంతటి భీకర పోరు

- ఐదుగురు జవాన్లను బలిగొన్న ఉగ్రమూక
- క్షతగాత్రుల్లో జూనియర్ ఆర్మీ అధికారి కుమార్తె
- క్యాంపు సమీపంలోని స్కూళ్ల మూసివేత
- కొనసాగుతున్న ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్
- సైనిక అధికారుల ఇళ్లపై దాడి వెనుక మాస్టర్ మైండ్స్ వీరే
- హిజ్బుల్ ముజాహిదీన్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్, జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్
- దాడికి ముందు మాట్లాడుకున్న ఇద్దరు ఉగ్ర నేతలు
- వెల్లడించిన నిఘా వర్గాలు
- కొనసాగుతున్న సోదాలు

జమ్మూ : జమ్మూలోని సంజువాన్ ఆర్మీ శిబిరంపై శనివారం తెల్లవారు జామున ఉగ్రవాదులు జరిపిన దాడి యూరీ-2016 దాడి తరువాత ఒకానొక అత్యంత ఘోరమైన దాడిగా అధికారులు అభివర్ణించారు. నాడు యూరీ ఘటనలో 19 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరిగిన ఈ దాడిలో ఐదుగురు సైనికులు, ఒక పౌరుడు మరణించిన సంగతి తెలిసిందే. మరో వైపు భద్రతా దళాల కాల్పుల్లో నలుగురు జైషే మహ్మద్ ఉగ్రవాదులు కూడా హతమయ్యారు. భారీ మారణాయుధాలతో ఉగ్రవాదులు సంజువాన్ క్యాంపుపై దాడికి తెగబడి 24 గంటలు దాటిన తరువాత కూడా ఇంకా గాలింపు మిగతా 6లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

వినూత్నంగా బడ్జెట్

- అంచనాలకు చెల్లు
- వాస్తవికతకు దగ్గరగా నిర్వహణ పద్దు
- ఒక్కో ఉద్యోగి లెక్కన జీతాల వ్యయం మదింపు
- పెన్షన్లు, ఇతర నిర్వహణ ఖర్చుల వివరాలు సేకరణ
- ప్రభుత్వ ఆస్తులు, బకాయిల లెక్కలు కూడా
- అద్దె వాహనాల వినియోగంపైనా ఆరా
- ఆనవాయితీకి భిన్నంగా ఆర్థిక శాఖ కసరత్తు
- ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్న ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్





హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కాలానికి అనుగుణంగా పరుగెత్తాలని ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలకనుగుణంగా ఈ సారి తెలంగాణ బడ్జెట్ సరికొత్తగా ఉండబోతున్నది. అంచనాలను ఈ సారి ఏ మాత్రం పరిగణలోకి తీసుకోవడంలేదు. వాస్తవికతకు దగ్గరగా నిర్వహణ పద్దును ఆర్థికశాఖ అధికారులు రూపొందిస్తున్నారు. ప్రగతి పద్దు, నిర్వహణ పద్దులుగా గతేడాది కొత్త రూపు సంతరించుకున్న రాష్ట్ర బడ్జెట్.. ఈసారి మరిన్ని ప్రయోగాలతో సరికొత్తగా మారిపోతోంది. నిర్వహణ పద్దును అంచనాలు, ఊహాలతో కాకుండా వాస్తవికతకు దగ్గరగా ఉండేలా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర నిర్వహణ, పాలనాపరమైన ఖర్చులన్నింటినీ కచ్చితంగా లెక్కించేందుకు చర్యలు చేపట్టింది. వివిధ శాఖల వారీగా కూడా ఆదాయం, ఖర్చులు, నిర్వహణా వ్యయం, అద్దె వాహనాలు, బ్యాంకు ఖాతాల వివరాలను సేకరిస్తోంది. తద్వారా అనవసరపు ఖర్చులను నియంత్రించడం, గందరగోళ పరిస్థితిని నివారించవచ్చని భావిస్తోంది. ఆర్థిక శాఖ ఇప్పటికే ఈ దిశగా కసరత్తు ముమ్మరం చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లు, కార్యాలయాల ఖర్చులు, వాహనాలు, నిర్వహణ, పరిపాలనా పరమైన ఖర్చులన్నీ బడ్జెట్‌లో నిర్వహణ పద్దు కింద ఉంటాయి. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.49 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా.. అందులో రూ.61,607 కోట్లు నిర్వహణ పద్దులో చూపించింది. అయితే ఇందులో వాస్తవ ఖర్చులకు, మిగతా 6లో

శ్రీవారి సేవలో మంత్రి హరీశ్‌రావు



తిరుమల: తిరుమల శ్రీవారిని తెలంగాణ రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో ఆలయానికి చేరుకున్న ఆయనకు తితిదే అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం పలికి శేషవస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దైవానుగ్రహంతో రెండు తెలుగు రాష్ట్రాలులు దినదినాభివృద్ధి చెందుతున్నాయని, తెలుగు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు త్వరగా పూర్తి కావాలని కోరుకున్నట్లు తెలిపారు.

అంతా ఇంతే!



కానీ ఏపీ పరిస్థితే దిగజారుతోంది సార్..

టీడీపీతో అన్యాయమే

- ఉత్సాహంగా సాగిన వైఎస్ జగన్ 84వ రోజు పాదయాత్ర
- ప్రజలతో, విద్యార్థులతో మాట్లాడుతూ నడిచిన వైఎస్ జగన్
- ఘనస్వాగతం పలికిన మహిళలు, కార్యకర్తలు



నెల్లూరు, మేజర్‌న్యూస్‌: ఏపీ ప్రతిపక్షనేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 84వ రోజు ప్రజాసంకల్పయాత్ర ఎంతో ఉత్సాహంగా సాగింది. ఆదివారం ఉదయం నెల్లూరులోని బోడగుడిపాడు శివారు నుంచి ప్రారంభమైన పాదయాత్రకు ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు నీరాజనం పలుకుతున్నారు. జననేత జగన్‌కు కొత్తపాలెం గ్రామ రైతులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. జక్కేపల్లి గూడురు క్రాస్ రోడ్డు, కొత్త పాలెం గ్రామాల మధ్య మిగతా 3లో



6లో

పవన్‌తో ఉండవల్లి భేటీ

- ఏపీ జేఏసీ ఏర్పాటు దిశగా చర్యలు
- కేంద్రం ఇచ్చిన నిధుల లెక్కలు తేల్చేందుకు జేఎఫ్‌సీ ఏర్పాటు
- పవన్‌తో కలసి పని చేసేందుకు సై అన్న ఉండవల్లి
- ఏపీకి ఇచ్చిన నిధుల్లో కేంద్ర, రాష్ట్రాల వాదాల్లో ఎవరిది సత్యం ?
- అది తేల్చే పనిలో జేఎఫ్‌సీ ఏర్పాటుకు పవన్ నిర్ణయం

గొల్ల, కురుమల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

- కృతజ్ఞతగా ఏప్రిల్ 29న భారీ బహిరంగసభ
- గొల్ల, కురుమలు విజయవంతం చేయాలి
- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గొల్ల, కురుమ కులస్తుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఏప్రిల్ 29న సికింద్రాబాద్ జింఖానా మైదానంలో భారీ బహిరంగసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ నేపథ్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై తలసాని గొల్ల, కురుమ సంఘాల నేతలతో సమావేశమయ్యారు. టీఆర్ఎస్ ప్రభుత్వమే గొల్ల, కురుమలకు అండగా నిలుస్తుందని తలసాని అన్నారు. గొల్ల, కురుమలు ఈసభకు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయడానికి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గొల్ల, కురుమ భారీ బహిరంగసభను విజయవంతం చేసేందుకు ఏప్రిల్ మొదటివారంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలను తాను పర్యటిస్తానని తలసాని చెప్పుకొచ్చారు. రూ.5వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఏడు లక్షల గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 42 లక్షల గొర్రెలు పంపిణీ చేయగా, వాటి ద్వారా 15 లక్షల గొర్రె పిల్లలు జన్మించాయని మంత్రి అన్నారు. అంతేకాకుండా గొల్ల, కురుమల సంక్షేమ, హాస్టల్ భవనాల నిర్మాణం కోసం కోకాపేటలో 10 ఎకరాల స్థలం, 10 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ సమావేశంలో గొర్రెల, మేకల అభివృద్ధి సమాఖ్య చైర్మన్ కన్నెబోయిన రాజయ్యయాదవ్, రాష్ట్ర కురుమసంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేశం, అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షుడు బాబురావుయాదవ్, యాదవసంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్‌యాదవ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, నోముల నర్సింహయ్యయాదవ్, నాయకులు అరికెట నాగేశ్వరరావుయాదవ్, చిన్న శ్రీశైలం, బడుగుల లింగయ్యయాదవ్, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో శత్రువులుండరు

- ప్రత్యర్థులు మాత్రమే ఉంటారు
- క్రమశిక్షణ, సంస్కారం ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలు
- ముఖ్యంగా ఇది నేతలకు ఎంతో అవసరం
- రోశయ్యకు జీవిత సాఫల్య పురస్కారం
- ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాజకీయాల్లో ఒకరికొకరు శత్రువులు కాదని, కేవలం ప్రత్యర్థులేనని అన్నారు. పార్టీలు సభలో వ్యవహారాలను పరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఒకరినొకరు గౌరవించుకోవాలని ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. ఆధ్యాత్మికత, అభివృద్ధిలో ప్రపంచం మన వైపే చూస్తోందని.. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. సమయపాలన, క్రమశిక్షణ, సంస్కారం ఉన్నప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా నాయకులకు ఇవి ఎంతో అవసరమని తెలిపారు. ప్రస్తుత రాజకీయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లోపించాయని పేర్కొన్నారు. సుస్థిర ప్రభుత్వాలతోనే ప్రజాస్వామ్య పునాదులు బలంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో శత్రువులు ఉండరని... ప్రత్యర్థులు మాత్రమే ఉంటారని చెప్పారు. టి.సుబ్బిరామిరెడ్డి లలిత కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యను గజమాలతో సత్కరించి జీవన సాఫల్య పురస్కారం అందించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు... రోశయ్యకు స్వర్ణ కంకణం బహుకరించారు. రోశయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి, కార్యదక్షుడని కొనియాడారు. సౌమ్యత, విషయ స్పష్టతతో ఏ పనినైనా నిబద్ధతతో చేసేవారని తెలిపారు. రోశయ్యతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఒకరినొకరు గౌరవించుకోవాలని, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు.

ఆంధ్ర ఉద్యమంతో తన రాజకీయ జీవితం ప్రారంభమైందని రోశయ్య తెలిపారు. ఆ సమయంలోనే వెంకయ్యతో పరిచయం ఏర్పడిందని చెప్పారు. పార్టీ పెద్దలు అందించిన సహకారంతోనే చట్టసభల్లో తగిన గుర్తింపు లభించిందన్నారు. తనకు దక్కిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ... తనకు అప్పగించిన విధిని సక్రమంగా నిర్వహించానని రోశయ్య తెలిపారు. తెలుగు జాతి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత వెంకయ్య, రోశయ్యలకు దక్కుతుందని రాజ్యసభ సభ్యుడు టి.సుబ్బిరామిరెడ్డి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సుదీర్ఘ కాలంపాటు ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఘనత రోశయ్యదేనని కీర్తించారు. ఒక మహోన్నత వ్యక్తి మరో గొప్ప వ్యక్తికి సన్మానం చేయటం విశేషమన్నారు. చమత్కారాలు, ఛలోక్తులు



విసరటంలో వీరిద్దరూ ఎవరివారే సాటి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, ఎంపీ సుబ్బిరామిరెడ్డి, సాంస్కృతిక శాఖ సలహాదారు కేవీ రమణాచారి పాల్గొన్నారు.


చక్కటి ప్రేమ కథా చిత్రం

తొలిప్రేమ సినిమాపై కేటీఆర్ కామెంట్స్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: వరుణ్ తేజ్, రాశి ఖన్నా జంటగా నటించిన చిత్రం తొలిప్రేమ. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం శనివారం విడుదలైంది. కాగా..శనివారం రాత్రి ఈ సినిమాను తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వీక్షించారు. సినిమా బాగుందంటూ ట్విటర్ ద్వారా చిత్రబృందంపై ప్రశంసలు కురిపించారు. శనివారం రాత్రి సరదాగా గడిచిపోయింది. తొలిప్రేమ సినిమా చూశాను. చాలా కాలం తరువాత తెలుగులో ఓ చక్కటి ప్రేమకథా చిత్రం చూశాను. దర్శకుడు వెంకీ అట్లూరి సినిమాను చాలా బాగా తెరకెక్కించారు. పాటలు, నేపథ్య సంగీతం బాగున్నాయి. వరుణ్ తేజ్, రాశి ఖన్నా చాలా బాగా నటించారు అంటూ కేటీఆర్ ట్విటర్ వేదికగా ప్రశంసలు కురిపించారు. కేటీఆర్ ట్వీట్‌పై రాశి ఖన్నా స్పందించారు. మీకు సినిమా నచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ధన్యవాదాలు సర్ అని ట్వీట్ చేశారు. గతంలోనూ కేటీఆర్ అర్జున్ రెడ్డి, ఫిదా తదితర చిత్రాలను చూసి చాలా బాగున్నాయంటూ ప్రశంసించారు.

పట్టా పాసుపుస్తకాల ముద్రణ ప్రారంభం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలో పట్టా పాసు పుస్తకాల ముద్రణ ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వ సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా ఏకకాలంలో నాలుగు సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్‌లలో వీటి ముద్రణ జరుగుతుంది. హైదరాబాద్‌తో సహా మధ్యప్రదేశ్‌లోని దేవాస్, మహారాష్ట్రలోని నాసిక్, ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా ప్రెస్‌లలో రోజుకు 2.5 లక్షల పైగా పాసుపుస్తకాల ముద్రణ జరుగుతోంది. 1.4 కోట్ల ఎకరాల సాగుకు యోగ్యమైన భూములకుగాను 70 లక్షల పాసుపుస్తకాలను ప్రభుత్వం సిద్ధంచేస్తోంది. పట్టాదారు పాసు పుస్తకంపై కాకతీయుల తోరణం, చార్మినార్, భారీ నీటి పారుదల ప్రాజెక్టులు, ఎరువులు చల్లుతూ దుక్కి దున్నుతున్న రైతుల చిత్రాలతో ఉండనున్నాయి. 18 భద్రతా ప్రమాణాలతో పాస్‌పోర్ట్ తరహాలో ముదురు ఆకుపచ్చ రంగులో మొత్తం ఆరు కాలమ్స్‌తో 20 పేజీలుగా దీనిని రూపొందిస్తున్నారు. ఆధార్ అనుసంధానంతో పుస్తకంపై బార్‌కోడ్, క్యూఆర్ కోడ్, పట్టాదారు చేతి వేలిముద్ర, ఫొటో వంటి వాటితోపాటు మొబైల్‌నంబర్, బ్యాంకు ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ తదితర వివరాలు ఉంటాయి. మార్చి 11న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పాసు పుస్తకాలను పంపిణీ చేయనుంది.

కేంద్ర మంత్రి ఆర్‌కే సింగ్‌ను అడ్డుకునేందుకు వైసీపీ నేతల యత్నం

కృష్ణా, మేజర్‌న్యూస్: మచిలీపట్నం పర్యటనకు వచ్చిన కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి ఆర్‌కే సింగ్‌ను ఆదివారం వైసీపీ నేతలు అడ్డుకునే యత్నం చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సారి బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు మొండి చేయి చూపించారని, విభజన చట్టంలోని హామీలను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ వైసీపీ నేతలు మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకునే యత్నం చేశారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత పేర్ని నానితో పాటు కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

గవర్నర్‌ను కలిసిన కలెక్టర్ ఆమ్రపాలి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్ దంపతులను ఇవాళ వరంగల్ అర్బన్ కలెక్టర్ ఆమ్రపాలి కలిశారు. తన వివాహానికి రావాలని కలెక్టర్ ఆమ్రపాలి గవర్నర్ నరసింహన్ దంపతులను ఆహ్వానించారు. 2011 బ్యాచ్‌కు చెందిన ఢిల్లీ ఐపీఎస్ ఆఫీసర్ సమీర్‌శర్మతో కలెక్టర్ ఆమ్రపాలి వివాహం ఫిబ్రవరి 18న జరుగనుంది.

మోడీ మీ వ్యాఖ్యలు అర్ధరహితం

లేఖ రాసిన ఎన్.రఘువీరారెడ్డి

అమరావతి, మేజర్‌న్యూస్: సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కాంగ్రెస్ గౌరవించడం అంటూ పార్లమెంటులో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యల పట్ల ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులను కాంగ్రెస్ పార్టీ అవమానానికి గురిచేసిందంటూ మోదీ వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. నెహ్రూ నాయకత్వం పట్ల సంపూర్ణ విశ్వాసాన్ని, ప్రేమను కనబరుస్తూ నెహ్రూకే లేఖ రాసిన పటేల్ గురించి మీరు(మోదీ) మాట్లాడటం మీ కుటిల రాజకీయ ఎత్తుగడ తప్ప మరేమీ కాదని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఓ లేఖ రాశారు. లేఖలో ఏం పేర్కొన్నారంటే ఏపీ విభజన జరిగి 4 సంవత్సరాలు గడుస్తున్నా పునర్వవస్థీకరణ చట్టంలోని అంశాలు అమలు కావడం లేదని అన్నారు. రాష్ట్ర విభజనను దేశ విభజనతో పోల్చి మోదీ మాట్లాడటం తీవ్ర అభ్యంతరకరమన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలు సంధించారు. 1. పార్లమెంటు తలుపులు వేసి రాష్ట్ర విభజన చేసింది కాంగ్రెస్ అని విమర్శించారు. ఏదైనా బిల్లుపై పార్లమెంటులో ఓటింగ్ జరిగేటపుడు తలుపులు మూస్తారా లేక తెరుస్తారా, మీరు(మోదీ) సమాధానం చెప్పాలి. 2. తలుపులు మూసి కాంగ్రెస్ విభజన చేసినపుడు ఆనాటి ప్రతిపక్ష పార్టీగా బీజేపీ ఎందుకు విభజన బిల్లుకు ఆమోదం తెలిపింది. ఆ బిల్లును ఎందుకు వ్యతిరేకించలేదు, 3. తిరుపతి ఎన్నికల సభలో ఢిల్లీని మించిన రాజధానిని నిర్మించి ఇస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం చట్టంలో ఇచ్చిన దానికన్నా ఎక్కువే ఇస్తామని మమ్మల్ని గెలిపించమని కోరారా లేదా, 4. 2014 ఎన్నికల్లో నెల్లూరులో ఏపీకి ప్రత్యేక హోదా వెంకయ్యనాయుడే సాధించారని కనుక ఆ ఘనత తమదేనని మీరు చెప్పారా లేదా, 5. 2014 బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రత్యేక హోదాను 10 ఏళ్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారా లేదా, 6. మీరు అధికారంలోకి వచ్చాక



రెండు సంవత్సరాలపాటు హోదా అమలు చేస్తామన్నా అమలు చేయకపోవడంతో ప్రజా ఉద్యమం పెల్లుబికి ఏపీ అసెంబ్లీ రెండు సార్లు హోదా అమలుల చేమయని ఏకగ్రీవంగా తీర్మానం చేసి మీకు పంపిందా లేదా, మీ పార్టీ ఆ తీర్మానాన్ని రాష్ట్రంలో బలపర్చింది వాస్తవమా కాదా, 7. ఏపీ ముఖ్యమంత్రికి 16 నెలల పాటు మీరు అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడం ఏపీ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానానికి గురి చేయడం కిందకు వస్తుందా రాదా, ఏపీ విభజన అంశంలో కాంగ్రెస్ పార్టీ తనకు తానుగా నష్టపోయింది కానీ ఏపీ ప్రజలకు అన్యాయం చేయలేదన్నారు. అందుకే ప్రత్యేక హోదా, పోలవరానికి జాతీయ హోదా, లాంటి అనేక అంశాలను ఏపీకి ఇస్తూ చట్టం చేసిందని గుర్తు చేశారు. పార్లమెంటు సాక్షిగా ఏపీకి ఇచ్చిన హామీలను, కేబినెట్ నిర్ణయాలను అమలు చేయాలని ఏపీ ప్రజల తరవున తమరికి(మోదీ) అభ్యర్థిస్తున్నట్లు లేఖ ద్వారా తెలిపారు.

'మార్చి 31 తరువాత సిద్ధంగా ఉండండి'



చిత్తూరు, మేజర్‌న్యూస్: ఇచ్చిన మాటను మార్చి 31లోపల టీడీపీ సర్కార్ నెరవేర్చాలని లేదంటే ఎటువంటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉండాలని కాపులకు కాపు రిజర్వేషన్ ఉద్యమ పోరాటనేత ముద్రగడ పద్మనాభం పిలుపునిచ్చారు. చిత్తూరులో విలేకరులతో మాట్లాడుతూ కాపు జాతికి ఎన్నికల సమయంలో ఇస్తామన్న రిజర్వేషన్ హామీ నెరవేర్చలేదని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా గర్జన చేయాల్సి వచ్చిందని వివరణ ఇచ్చారు. హామీ మేరకు రిజర్వేషన్ ఇవ్వాలని కోరినందుకే ఎన్నో అవమానాలను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. గోదావరి జిల్లాల్లో కాపు సోదరులను టీడీపీ నాయకులు, పోలీసులు చాలా ఇబ్బందులు పెట్టారని వ్యాఖ్యానించారు. ఏ కోరిక తాము కోరకపోయినా హామీలు ఇచ్చింది మీరు, ఇచ్చిన హామీ మేరకు 5 శాతం రిజర్వేషన్ కాకుండా 10 శాతం ఇవ్వాలని కోరుతున్నాం అని తెలిపారు. జనాభా ప్రాతిపదికన ఇవ్వాలని, గవర్నర్ ఆమోదం తర్వాత రాష్ట్రపతి ఆమోదం పొందేలా చూడాలని ముద్రగడ పద్మనాభం ప్రభుత్వాన్ని కోరారు

ఉమ్మడి నల్గొండపై టీఆర్ఎస్ గురి

- కాంగ్రెస్ అగ్ర నేతలకు చెక్ చెప్పేందుకు పథకరచన
- పెద్ద ఎత్తున ద్వితీయశ్రేణి నేతల చేరికకు ప్రోత్సాహం
- గత ఎన్నికల్లో ఆరుస్థానాల్లో విజయం సాధించిన టీఆర్ఎస్
- ఐదు స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్, ఒక స్థానం సాధించిన సీపీఐ
- పార్టీ ఫిరాయింపులతో ఎనిమిదికి చేరిన టీఆర్ఎస్ సంఖ్యాబలం
- ఈసారి తన బలాన్ని నిలుపుకునే విధంగా కార్యాచరణ ప్రణాళిక
- రానున్న ఎన్నికల్లో నల్గొండ లోక్‌సభ బరిలో పార్టీ అగ్రనేత?!

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్‌పార్టీకి చెక్ చెప్పేందుకు అధికారపార్టీ పావులు కదుపుతోంది. కాంగ్రెస్‌పార్టీ అగ్రనేతలు జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో తమ బలంగా ఇంకా పెంచుకోవడమే లక్ష్యంగా ఆపార్టీ నాయకత్వం భారీగా వలసలను ప్రోత్సాహిస్తోంది. కాంగ్రెస్ అగ్రనేతలకు ఇన్నాళ్లూ దన్నుగా నిలుస్తున్న ద్వితీయశ్రేణి నాయకత్వంపై, స్థానిక ప్రజాప్రతినిధులను అపరేషన్ ఆకర్ష్ ద్వారా తమవైపు తిప్పుకునేందుకు టీఆర్ఎస్ ప్రయత్నాలు ప్రారంభించింది. అలాగే క్షేత్రస్థాయిలోను కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ను టీఆర్ఎస్‌లో చేర్చుకోవడం ద్వారా కాంగ్రెస్ అగ్ర నాయకుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీయాలని టీఆర్ఎస్ నాయకత్వం వ్యూహరచన చేస్తోంది. ఇటీవల నాగార్జునసాగర్ నియోజకర్గంలో సీఎల్పీనేత జానారెడ్డికి అత్యంత సన్నిహితులైన అనుచరులు టీఆర్ఎస్ నాయకత్వం తమవైపు తిప్పుకోవడంలో సక్సెసయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఆరు స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ ఐదు స్థానాలు దక్కించుకుంది. కాంగ్రెస్‌తో పొత్తు కారణంగా దేవరకొండ నియోజకవర్గం సీపీఐ ఖాతాలోకి వెళ్లింది. దీంతో టీఆర్ఎస్, కాంగ్రెస్ దానిమిత్రపక్షమైన సీపీఐలు కలిసి చెరి ఆరు స్థానాలు గెల్చుకుని జిల్లాలో సమ ఉజ్జీలుగా నిలిచారు. అయితే ఎన్నికల అనంతరం మిర్యాలగూడ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన భాస్కర్‌రావు, దేవరకొండనుంచి సీపీఐ తరుపున విజయం సాధించిన రవీంద్రకుమార్‌లు అధికారపార్టీలో చేరడంతో, టీఆర్ఎస్ సంఖ్యాబలం పెరిగింది. రానున్నా ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 స్థానాలు గెల్చుకునేందుకు టీఆర్ఎస్ ప్రణాళికలు రచిస్తోంది. కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలపై ఇప్పటినుంచే ప్రత్యేక దృష్టిసారించి బలం పెంచుకునేందుకు పెద్ద ఎత్తున చేరికలను ప్రోత్సాహిస్తోంది. ప్రధానంగా సీఎల్పీ నేత ప్రాతినిధ్యం వహిస్తున్న నాగార్జునసాగర్, సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నల్లగొండ, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పట్టు సాధించగలితే, మిగతా నియోజకవర్గాలను కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమి కాదని టీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు వరుసగా నాలుగు సార్లు హుజూర్‌నగర్, నల్గొండ నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచా రు. సీఎల్పీ నేత జానారెడ్డి నాగార్జునసాగర్ నుంచి ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఈ



ముగ్గురు నేతలకు చెక్‌పెట్టేందుకు అ ధికార టీఆర్ఎస్ అధినేత పక్కా స్కెచ్ తయా రు చేశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నల్లగొండ లోక్‌సభా నియోజకవర్గం నుంచి పార్టీకి చెందిన ఓ ముఖ్య నేత బరిలోకి దింపడం ద్వారా లోక్‌సభా పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో విజ యం తేలికవుతుందన్న టీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. గత ఎన్నికల్లో టీఆర్ఎస్ దక్షిణ తెలంగాణలోని నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. రానున్నా ఎన్నికల్లో ఈరెండు జిల్లాల్లో మెజార్టీ స్థానాలను గెల్చుకోవడం ద్వారా తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవచ్చునని భావిస్తోంది. గతంలో కరీంనగర్ లోక్‌సభాస్థానం నుంచి కేసీఆర్ , ఆ తర్వాత మహబూబ్‌నగర్, గత సార్వత్రిక ఎన్నికల్లో మెదక్ ఎంపీగా పోటీ చేసి విజయం సాధించగా, లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని అసెంబ్లీ సీట్లలోనూ ఆ పార్టీ ఎమ్మెల్యేలే గెలిచేలా పథకరచన చేశారు. అదే ఫార్ములాను ఇప్పుడు నల్లగొండ లోక్‌సభ స్థానంలోను ఉపయోగించాలని టీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. పార్టీ అగ్రనేతను రంగంలోకి దింపడం ద్వారా రానున్నా ఎన్నికల్లో మెరుగైన ఫలితాన్ని నమోదు చేయవచ్చునని ఆశిస్తోంది.


దక్షిణ భారత రాష్ట్రాలతో సమానంగా ఎదిగే వరకు ఏపీని కేంద్రం ఆదుకోవాలి

- ★ విభజన వల్ల ఎన్నో ఆస్తులు కోల్పోయాం
- ★ ప్రత్యేక ప్యాకేజ్ ప్రకారం 90:10 నిష్పత్తిలో రాష్ట్రానికి నిధులు రావాలి
- ★ టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్



అమరావతి,సూర్యబ్యూరో: రాష్ట్రాన్ని అసంబద్ధంగా విభజించారని టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ విమర్శిం చారు. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై తెలుగుదేశం ముఖ్యనేతలు, అందు బాటులో ఉన్న ఎంపీలతో సీఎం చంద్రబాబునాయుడు అమరావతిలో చర్చిస్తున్నారు. ఈ సమావేశానికి హాజరైన గల్లా జయదేవ్ మాట్లాడుతూ, విభజన సమయానికి రాష్ట్రం విద్యుత్ లోటుతో, లోటు బడ్జెట్ లో ఉందని, విభజన వల్ల ఎన్నో ఆస్తులు కోల్పోయామని అన్నారు. మిగతా దక్షిణ భారత రాష్ట్రాలతో సమానంగా ఎదిగే వరకు ఏపీని కేంద్రం ఆదుకోవాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని నాడు రాజ్యసభలో ప్రధాని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రత్యేక ప్యాకేజ్ ప్రకారం 90: 10 నిష్పత్తిలో రాష్ట్రానికి నిధులు రావాలని, తలసరి ఆదాయం ప్రకారం చూసుకుంటే రాష్ట్రానికి చాలా రావాల్సి ఉందని అన్నారు. ఏపీకి న్యాయం చేయాలని పార్లమెంటులోనూ అన్ని పక్షాలు డిమాండ్ చేశాయని, ఏపీకి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని అందరికీ అర్థమైందని అన్నారు. ఏపీలో జాతీయ రహదారుల కోసం లక్ష కోట్ల రూపాయలు చేశామని కేంద్ర ప్రభుత్వం అంటోందని, కానీ, ఖర్చు చేసింది కేవలం రూ.5,900 కోట్లు మాత్రమేనని అన్నారు.

ఫలించిన 'ఎన్‌ఫోర్స్‌మెంట్' ప్రయోగం



- పౌరసరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట
- ఏడాదిలో 843 ప్రాంతాల్లో తనిఖీలు, దాడులు
- క్రిమినల్ కేసులు 71, 6ఏ కేసులు 165 నమోదు
- పౌరసరఫరాల శాఖ కమిషనర్ సి.వి. ఆనంద్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: నిత్యావసర సరుకులు ముఖ్యంగా రేషన్ బియ్యంలో అక్రమాలను అడ్డుకునేందుకు పౌరసరఫరాలశాఖ చేసిన ప్రయోగం విజయవంతమైంది. ఏడాది క్రితం ఎస్‌పి ర్యాంకు రిటైర్డ్ పోలీసు అధికారుల నేతృత్వంలో ఏర్పాటు చేసిన నిఘా వ్యవస్థతో పౌరసరఫరాలో అక్రమాలకు, రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా అడ్డుకట్ట వేసింది. పౌరసరఫరాల శాఖలో జరుగుతున్న అక్రమాలు, ముఖ్యంగా రేషన్ బియ్యం దారి మళ్లింపులో నిఘా వ్యవస్థలేని లోటును గుర్తించి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు.

నిత్యావసర సరుకుల ప్రజాపంపిణీ వ్యవస్థలో అవినీతిని నిరోధించడానికి, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి, రైస్‌మిల్లర్లు, రవాణా కంట్రాక్టర్ల ఆగడాలు అరికట్టడానికి, నాణ్యత విషయంలో రాజీపడకుండా చూడడానికి రిటైర్డ్ పోలీసుల అధికారులతో పాటు రెవెన్యూ, కమర్షియల్ ట్యాక్స్ తదితర విభాగాలకు సంబంధించిన 20 మందితో ఐదు బృందాలుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని 2016 ఫిబ్రవరి 1వ తేదీన ఏర్పాటు చేశామన్నారు. ఏడాది కాలానికి ఈ విభాగం నిర్వహణకు రూ. 1.25 కోట్లు ఖర్చు కాగా, పౌరసరఫరాల శాఖకు సంబంధించి దాదాపు రూ. 500 కోట్ల మేరకు అక్రమాలను నియంత్రించడం జరిగిందని తెలిపారు. వీరిని నియమించుకోవడానికి రెండు నెలలుగా కసరతు చేశాం. నిజాయితీ, నిబద్ధత, పనిసామర్థ్యం, ఉద్యోగుల గత చరిత్ర వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని కాంట్రాక్ట్ విధానంలో నియమించడం జరిగిందని కమిషనర్ అన్నారు. నిత్యావసర సరుకులు దారి మళ్లకుండా చూడడం, ప్రభుత్వ ప్రయివేట్ గోడౌన్ల తనిఖీ, స్టేజ్ 1, స్టేజ్ 2, రవాణా తనిఖీలు, ఈపాస్ యంత్రాలు వాడకానికి ముందు, తర్వాత లావాదేవీల్లో వచ్చిన మార్పులు, జిపిఎస్ పనితీరు, సప్లై చైన్ మేనేజ్‌మెంట్ వంటి బాధ్యతలను ఈ బృందాలు నిర్వర్తిస్తున్నాయి. ఈ బృందాలు రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి కేసులు కూడా బుక్‌చేసి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్లకు, పౌరసరఫరాలసంస్థకు నివేదికలు అందజేస్తున్నాయి. జిల్లాస్థాయిలో కలెక్టర్లు వాటిపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. 2016 ఫిబ్రవరి నుండి 2018 జనవరి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మండల స్థాయి గోదాములు, రేషన్ దుకాణాలు, సిఎంఆర్ మిల్లులు, మధ్యాహ్న భోజనం కోసం సన్నబియ్యం అందుకునే సంస్థలు, హాస్టళ్ళు, ఆశ్రమ పాఠశాలలు, ఎల్‌పిజి గోదాములు, ఇతర రాష్ట్రాలకు రేషన్‌బియ్యం రవాణా చేస్తున్న వాహనాలు, రైళ్లు వంటి పలు ప్రదేశాల్లో 843 ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు, తనిఖీలు నిర్వహించారు. రూ.3 కోట్ల 60 లక్షల విలువ చేసే 12,915 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 2,619 క్వింటాళ్ల సీఎంఆర్ ధాన్యాన్ని, అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 3.90 లక్షల విలువగల చక్కెర, ఎల్‌పిజి సిలిండర్లు, కిరోసిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. 165 మందిపై 6ఎ కేసులు, 71 మందిపై క్రిమినల్ కేసులను నమోదుచేశారు. టాస్క్‌ఫోర్స్ బృందాల ఆకస్మిక తనిఖీలు, దాడులతో ధాన్యం, సన్నబియ్యం, రేషన్‌బియ్యంలో రూ.6.39 కోట్ల మేరకు అక్రమాలను, తరుగును నివారించ గలిగలిగామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నిఘాతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట్ జిల్లాల్లో ముగ్గురిపై ఆయా జిల్లా కలెక్టర్లు పీడీ కేసులు నమోదు చేశారు. బియ్యం అక్రమ రవాణా కూడా తగ్గుముఖం పట్టింది. మిల్లర్ల నుండి రావాల్సిన సీఎంఆర్‌ను కూడా పూర్తిస్థాయిలో రాబట్టగలుగుతున్నాం. తరుచూ రైస్ మిల్లులను తనిఖీ చేసి ప్రభుత్వ ధాన్యం ఉందా... సీఎంఆర్ సకాలంలో ప్రభుత్వానికి అప్పగిస్తున్నారా? వంటి వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో మంచి ఫలితాలు వస్తున్నాయి. మండలస్థాయి గిడ్డంగులు, రేషన్ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ బృందాలు ఆకస్మిఖ తనిఖీలు, దాడులతో చాలావరకు వాటి పనితీరు కూడా మెరుగుపడిందని కమిషనర్ ఆనంద్ అన్నారు. బియ్యం అక్రమ రవాణాను నియంత్రించడంలో సఫలమయ్యామని, తప్పుచేస్తే తప్పించుకోలేమనే భయాన్ని క్రియేట్ చేయగలిగామని కమిషనర్ అన్నారు.

కుట్రకు పర్యాయపదం మంత్రి కేటీఆర్

- ★ కుట్ర అని గూగుల్ ఇమేజెస్‌లో సెర్చ్ చేస్తే కేటీఆర్ ఫొటోలు
- ★ ప్రధాని పదవి వద్దని రాహుల్, సోనియా అనుకుంటే
- ★ కేటీఆర్ కుటుంబం మొత్తం పదవులు అనుభవిస్తోంది
- ★ టీ–పీసీసీ అధికారప్రతినిధి దాసోజు శ్రవణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాజకీయ కుట్రలలో వయసుకు మించి రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖల మంత్రి కేటీఆర్ ఆరి తేరారని, అందుకేనేమో కుట్ర అని గూగుల్ ఇమేజెస్‌లో సెర్చ్ చేస్తే, ఆయన ఫోటోలు వస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దాసోజు శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. కుట్ర అనే పదానికి కేటీఆర్ పర్యాయపదమన్నట్లు తయారయిందన్నారు. ఆదివారం కేటీఆర్‌కు శ్రవణ్ బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ప్రధాని పదవిని వద్దనుకుంటే, కేటీఆర్ ఇంటిల్లిపాదీ పదవులు అనుభవిస్తున్నారన్నారు. కేటీఆర్ కుటుంబానికి రాహుల్ కుటుంబానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని విమర్శించారు. ప్రధాని మోదీ తెలంగాణ బిల్లుపై విచ్చలవిడిగా మాట్లాడుతుంటే విమర్శించాల్సింది పోయి మెప్పుకోలు కోసం టీఆర్ఎస్ నేతలు పాకులాడుతున్నారని ధ్వజమెత్తారు. పార్లమెంటులో తెలంగాణ ఉద్యమ అస్తిత్వాన్ని ప్రధాని మోదీ తూలనాడుతుంటే టీఆర్ఎస్ నేతలు ఎందుకు మౌనంగా వహించారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో మోదీ మాట్లాడగానే ఇక్కడ టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పై వ్యూహాత్మకంగా ఎదురుదాడి చేస్తున్నారని విమర్శించారు. ఎయిమ్స్, పోలవరం ముంపు, రైల్వే జోన్ ఇలా వేటికి బడ్జెట్ లో నిధులు ఇవ్వకున్నా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మోదీతో ఉన్న లోపాయికరి ఒప్పందం ఏంటో చెప్పాలని నిలదీశారు. మోదీతో కుమ్మక్కై తెలంగాణ ప్రజల ఆత్మాభిమానాన్ని కేటీఆర్ తాకట్టు పెట్టారని ఘాటుగా విమర్శించారు. మోదీతో లోపాయికారి ఒప్పందంపై గన్ పార్క్ వద్ద చర్చకు రావాలని సవాల్ విసిరారు.

ఇక ఇంటర్ వరకు తెలుగు తప్పనిసరి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలుగు తప్పనిసరిపై తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్సును తీసుకురానుంది. ఇంటర్మీడియట్ వరకు తెలుగుభాషను తప్పనిసరి చేయాలని ఇప్పటికే నిర్ణయించిన ప్రభుత్వం.. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇందుకోసం అనుసరించాల్సిన విధివిధానాలు, సిలబస్ రూపకల్పన, పాఠ్యపుస్తకాల తయారీకోసం తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎస్వీ సత్యనారాయణ నేతృత్వంలో ఓ కమిటీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా అందించింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్ వరకు తెలుగు భాషను తప్పనిసరి చేస్తూ కొత్త చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ముందుగా ఆర్డినెన్సును తీసుకురానుంది. ఈ మేరకు కసరత్తు పూర్తి చేసిన తెలంగాణ పాఠశాలల విద్యాశాఖ ముసాయిదాను రూపొందించి న్యాయశాఖ పరిశీలనకు పంపించింది. న్యాయశాఖ పరిశీలన అనంతరం గవర్నర్ ఆమోదంతో ఆర్డినెన్సును జారీ చేస్తారు. ఉర్దూ మాతృభాష కలిగిన వారికి మాత్రం తెలుగు స్థానంలో ఉర్దూ భాషలో చదివే వెసులుబాటు కల్పిస్తారు.

జర్నలిస్టుల సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయాలి

ఏపీ డబ్ల్యు జెఎఫ్ పెర్‌రెషన్ అధ్యక్షుడు జి ఆంజనేయులు

అమరావతి,సూర్యబ్యూరో: ఏపీలోని జర్నలిస్టులకు వసతి కల్పన పనుల పురోగతి గురించి చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఏపీ డబ్ల్యు జెఎఫ్ పెఢరెషన్ అధ్యక్షుడు జిఆంజనేయులు తెలిపారు. ఆది వారం ఆయన మాట్లాడుతూ ఏపీ లోని జర్నలిస్టులందరికీ త్రిబుల్ బెడ రూమ్‌ల ఇంటి వసతికి సంబందించిన ఇప్పటికి ఉన్నత స్థాయి అధికారులు, మంత్రులతో సమావేశాలు అనేక జరిగాయని, నియమ నిబంధనలు , విధివిధానాలు ఖరారు చేయడంతో తీవ్ర జాప్యం జరుగు తుందని అన్నారు. జర్నలిస్టులు అసంతృప్తి నెలకొందని, ఈ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో జర్నలిస్టులందరికి ఇంటివారవు తామనుకున్న పటికి ప్రభుత్వ ఉత్తర్వులు పురోగతి కనిపించడంలే దన్నారు. మంత్రి కాలువ శ్రీనివాసులు సచివాలయంలో జర్నలిస్టులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ల అభిప్రాయాలు తెలిపాయి. మొత్తం రాష్ట్రంలో రాజధానితో సహా కలిసి 17,298 మంది అక్రిడిటేషన్లు ఉన్న జర్నలిస్టులు ఉన్నారు.





ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ, జ్యోతి దంపతుల కుమార్తె డా. మందకృష్ణవేణి, డా.ఇంద్రకంటి పృథ్వీరాజ్ వివాహం నగరశివారు నాగోల్‌లోని ఒక ఫంక్షన్‌హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వివాహ వేడుకకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, వివాహ కార్యక్రమానికి సూర్యదినపత్రిక అధినేత నూకారపు సూర్యప్రకాశ్‌రావు హాజరయి వధు, వరులను ఆశీర్వదించారు.

కాళేశ్వరం టీఆర్ఎస్‌కు కలిసొచ్చేనా?!

- నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు టీఆర్ఎస్ సర్కార్ చర్యలు
- నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీష్
- గడువులోగా కాళేశ్వరం పూర్తి చేసేందుకు మూడు షిఫ్టుల్లో పనులు
- పనుల పురోగతిపై ప్రశంసలు కురిపిస్తున్న కేంద్రబృందం, నిపుణులు, గవర్నర్
- కాళేశ్వరంకు జాతీయ హెూదా ప్రకటించాలని టీఆర్ఎస్ ప్రభుత్వం విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించని కేంద్రం బడ్జెట్‌లోను నిధుల కేటాయింపులో రిక్తహస్తం
- అయినా గడువులోగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు రానున్నా ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్‌కు ఎంతవరకు రాజకీయంగా లబ్ధి చేకూర్చుతుందన్న చర్చ రాష్ట్ర రాజకీయాల్లో కొనసాగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, భారీనీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావులు నిరంతరం పర్యవేక్షిస్తూ పరుగులు పెట్టిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే ఉత్తర తెలంగాణతోపాటు దక్షిణతెలంగాణలోని ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కొన్ని ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయని సాగునీటిరంగ నిపుణులు చెబుతున్నారు. రానున్నా ఎన్నికల నాటికి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేయాలని కేసీఆర్, హరీష్‌రావులు భావిస్తున్నారు. రానున్నా ఎన్నికల నాటికి కాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తయితే, ప్రజలు, రాష్ట్ర రైతాంగం స్వచ్ఛందంగా ముందుకొచ్చి అధికారపార్టీకి దన్నుగా నిలుస్తారన్న ఆశాభావాన్ని పలువురు టీఆర్ఎస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన సాగునీటిరంగ నిపుణులు,కేంద్ర బృందం అధికారులు, చివరకు ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నర్సింహన్ ప్రశంసలు కురిపిస్తున్నతీరు చూస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఎంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతుందో ఇట్టే అర్థమవుతుంది. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన 15వ ఆర్థిక సంఘం కార్యదర్శి అరవింద్ మెహతా మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు దేశాభివృద్ధిలో కీలకపాత్ర కానుందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును సవరించిన అంచనాల మేరకు 88 వేల కోట్ల రూ.ల ఖర్చు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయహోదా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం, అధికారపార్టీ ఎంపీలు పలుమార్లు కేంద్రానికి విన్నవించినప్పటికీ, సానుకూల స్పందన లభించలేదు. అయినా కాళేశ్వరం ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేసేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతోపాటు, వివిధ సంస్థల ద్వారా రుణాలను సేకరించి సకాలంలో పూర్తి చేయాలని భావిస్తోంది. కేంద్ర బడ్జెట్‌లో కాళేశ్వరానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికీ, కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ పరిగణలోకి తీసుకున్నట్లు కనిపించలేదు. అయినా కేంద్రంపై ఒత్తిడిని పెంచి నిధులు సాధించుకునేదిశగా పోరాటం చేయాలని టీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. ఒకవేళ కేంద్రం నిధులు మంజూరు చేయకపోయినా, నిర్దేశిత సమయానికి కాళేశ్వరాన్ని పూర్తి చేయడం ద్వారా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా రాష్ట్ర రైతాంగానికి మేలు చేయాలని టీఆర్ఎస్ సర్కార్ భావిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీటితో పాటు మిషన్ భగీరథ కింద ఇంటింటికీ తాగునీటిని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నిర్దేశిత సమయంలో కాళేశ్వరం పూర్తయితే అన్ని రాష్ట్రాలకు ఈ ప్రాజెక్టు రోల్ మోడల్ కానుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్దేశిత లక్ష్యానికి పూర్తి చేసేందుకు మూడు షిఫ్టుల్లో నిర్మాణకార్మికులు పనులు చేస్తున్నారు. పనుల వేగాన్ని బట్టి చూస్తే, వచ్చే వానాకాలం నాటికి ప్రాజెక్టు మొదటి మైలు రాయిని దాటుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని సాగునీటిరంగ నిపుణులు అంటున్నారు.

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా టీఆర్ఎస్‌కు మేలు

రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులు, నూతన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా రానున్నా ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు సానుకూల వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలో పలుసాగునీటి ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయగలిగితే రాష్ట్ర రైతాంగం టీఆర్ఎస్‌కు దన్నుగా నిలిచే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం నష్టం కలిగించే ఏ అంశాన్నీ సహించం



అమరావతి,సూర్యబ్యూరో: రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని టీడీపీ నేత కళా వెంకట్రావు అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై తెలుగుదేశం ముఖ్యనేతలు, అందుబాటులో ఉన్న ఎంపీలతో సీఎం చంద్రబాబునాయుడు ఆదివారం నిర్వహించిన సమావేశంలో చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కళా వెంకట్రావు మాట్లాడుతూ, రాష్టాన్ని అసంబద్ధంగా విడగొట్టారని, ప్రత్యేక ప్యాకేజ్ లో చెప్పినవన్నీ కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని, రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని అన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని, రాష్ట్రానికి నష్టం కలిగించే ఏ అంశాన్నైనా సహించమని కళా వెంకట్రావు మరోమారు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కావాల్సిన కేటాయింపులు కేంద్ర బడ్జెట్ లో లేవని, ఈ కేటాయింపుల్లో రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాలేదని, కేవలం స్వార్థ ప్రయోజనాల కోసమే ప్రధాన ప్రతిపక్షం ఉన్నట్టుందని ఆయన విమర్శించారు.

జగన్‌కు మోడీ పేరెత్తాలంటే వణుకు

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



నెల్లూరు,సూర్యబ్యూరో: అన్ని రాష్టాలకు ఇచ్చిన నిధులతోపాటే విభజన చట్టంలో ఉన్న వాటిని కూడా అమలు చేయమని అడుగుతున్నామని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి మాట్లాడుతూ జగన్‌కు మోడీ పేరు ఎత్తాలంటేనే ఒణికి పోతున్నారన్నారని ఎద్దేవా చేశారు. హోదా కావాలని మాట్లాడే దమ్ము జగన్‌కు లేదని అన్నారు. రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసమే తాము కేంద్రంతో ఫైట్ చేస్తున్నామని మంత్రి సోమిరెడ్డి స్పష్టం చేశారు

టీడీపీ అవినీతిపై పోరాటం చేస్తా

బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్య క్షుడు,ఎంపీ హరిబాబు



కర్నూలు,సూర్యబ్యూరో: భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు, విశాఖపట్నం ఎంపీ కంభంపాటి హరిబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుపై విరుచుపడ్డారు. నియోజకవర్గాల సంఖ్య పెంచకపోవడంతోనే కేంద్రంపై చంద్రబాబు వైఖరి మారిందని ఆయన విమర్శించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపుపై మాట్లాడుతూ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వకపోవడంతోనే అమరావతికి నిధులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో తాము 175 స్థానాల్లో పోటీచేస్తామని తెలిపారు. టీడీపీ అవినీతిపై పోరాటం చేస్తామని హరిబాబు అన్నారు.

బ్రహ్మాండం బద్దలు కాలేదేం బాబు

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి



భీమవరం, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని విభజిస్తే తలెత్తే సమస్యలను ముందుగానే పసిగట్టాం. అందుకే సమైక్య రాష్ట్రానికి మద్దతుగా నిలిచాం. నాలుగేళ్లక్రితం చంద్రబాబును అడిగా పదేళ్లు బీజేపీతో సావాసం చేశావు కదా, గుణపాఠం నేర్చుకోలేదా, మళ్లీ వాళ్లతోనే ఎందుకు వెళ్తున్నావు అని ప్రశ్నించా. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉంది, రాబోయే రోజుల్లో మేమిద్దరం కలిసి రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం, బ్రహ్మాండం బద్దలు కొడతాం, చూస్తూ ఉండండి అన్నాడు. చివరకు ఏమైంది ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు, పదేళ్లు ఇస్తామని మొదటికే మోసం చేశారు. హోదా బదులు ప్యాకేజీ అన్నారు, చివరకు దాన్నీ లేకుండా చేశారు. ఇప్పుడేమో టీడీపీ వాళ్లు వచ్చి సీపీఎం సహకారం కావాలని అడుగుతున్నారు. మేము మద్దతిచ్చేది ప్రజలకోసమే తప్ప పార్టీలకోసం కాదు అని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తేల్చిచెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో శనివారం సీపీఎం రాష్ట్ర 25వ మహాసభలు ప్రారంభమయ్యాయి. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి పి.మధు, తెలంగాణ రాష్ట్ర శాఖ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్, హైమావతి తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు అవినీతి వల్లే రాష్టానికి ద్రోహం

వై.వీ.సుబ్బారెడ్డి

నరసాపురం, మేజర్‌న్యూస్: సీఎం చంద్రబాబు నాయుడు అసమర్థత, అవినీతి వల్లే విభజన హామీలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేస్తోందని నరసాపురంలో వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. కేంద్రం ఇచ్చే నిధులు అవినీతిమయం అవుతున్నాయన్న ఉద్దేశంతోనే ఏపీపై కేంద్రం చిన్న చూపు చూస్తోందన్నారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేది లేనిది త్వరలో శాసన సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల తర్వాతే రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే పార్టీలతో పొత్తు పెట్టుకుంటామన్నారు. ప్రత్యేక హోదా విషయంలో కలిసివచ్చే పార్టీలతో కలిసి పోరాడుతామని పేర్కొన్నారు. శాసనసభ్యుల కొనుగోలును టీడీపీ వ్యాపారంగా పెట్టుకుందని ధ్వజమెత్తారు. రామాయపట్నం పోర్టును టీడీపీ ఉద్దేశ పూర్వకంగానే అడ్డుకుంటుందని మండిపడ్డారు. విభజన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఓటుకు నోట్లు కేసులో అడ్డంగా దొరికి పోయిన కారణంగానే చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేని పరిస్థితిలో ఉన్నారన్నారు.

విలువలకు మారుపేరు శ్రీకాంత్

- ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్ట్ శ్రీకాంత్ సంస్మరణ సభ
- హాజరైన రామచంద్రమూర్తి, టంకశాల, సి రామచంద్రయ్య,

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః జర్నలిస్టు దిగ్గజం, సాహితీవేత్త గుర్రంకొండ శ్రీకాంత్ సంస్మరణ సభ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగింది. ఈ సభలో సీనియర్ జర్నలిస్టు, సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ రామచందమ్రూర్తి, వార్త పత్రిక పూర్వ సంపాదకులు టంకశాల అశోక్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, 99 టివి ఎడిటర్ కె.అజిత, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజమౌళి చారి, టియుడబ్ల్యుజె నేత పల్లె రవి, సీనియర్ జర్నలిస్టులు పాశం యాదగిరి, మంజరి హాజరయ్యారు. అలాగే శ్రీకాంత్ సతీమణి కుసుమ శ్రీకాంత్, శ్రీకాంత్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. శ్రీకాంత్ శిష్యబృందం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

గుర్రంకొండ శ్రీకాంత్ దశాబ్ద కాలం పాటు వార్త ఇనిస్టిట్యూట్ ఆఫ్ జర్నలిజం (విఐజె) ప్రిన్సిపాల్ గా సేవలందించారు. ఆయన దగ్గర జర్నలిజం పాఠాలు నేర్చుకున్న వారిలో ఎక్కువ మంది అప్పటి జర్నలిజం విద్యార్థులు ఈ సంస్మరణ సభలో పాల్గొన్నారు. 99 టివి ఎడిటర్ అజిత అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్య అతిథిగా హాజరైన రామచందమ్రూర్తి మాట్లాడుతూ శ్రీకాంత్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముక్కుసూటిగా మాట్లాడే తత్వం ఉన్న వ్యక్తి శ్రీకాంత్ అని కొనియాడారు. 1995 మే 25వ తేదీన ఉదయం పత్రిక మూసివేసిన తర్వాత దాన్ని తిరిగి తెరిపించేందుకు ప్రయత్నాలు ఎన్నో జరిగాయని రామచందమ్రూర్తి గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో దాన్ని రీఓపెన్ చేసేందుకు మాజీ మంత్రి సి.రామచంద్రయ్యతోపాటు తాను, తన టీం లో శ్రీకాంత్ కూడా ఉన్నారని గుర్తు చేశారు. సమాజం గురించి పట్టింపు ఉన్న వ్యక్తి శ్రీకాంత్ అని కొనియాడారు. శ్రీకాంత్ ఎలాంటి సంకోచం లేకుండా తన అభిప్రాయాలు ముక్కుసూటిగా చెప్పేవారని గుర్తు చేశారు. వామపక్ష మేధావిగా శ్రీకాంత్ నిలిచిపోయారని కొనియాడారు. జర్నలిజంలో ఫలానా వారి శిష్యులం అని చెప్పుకోవడానికి పెద్దగా ఇష్టపడే రోజులు కావని చెప్పారు. అదికూడా ఎలక్ట్రానిక్ మీడియా విస్తరించిన ఈ రోజుల్లో శిష్యులు అని చెప్పుకోవడం అసలే ఇష్టపడడంలేదన్నారు. కానీ.. నేడు ఇంత మంది జర్నలిస్టులు శ్రీకాంత్ శిష్య బృందం అని చెప్పుకుంటూ సంస్మరణ సభ జరపడం అభినందించదగిన పరిణామం అన్నారు. శ్రీకాంత్ వాతావరణంలో ఉన్న కాలుష్యానికి గురి కాకుండా చివరి వరకు విలువలు, వ్యక్తిత్వాన్ని కాపాడుకున్న గొప్ప జర్నలిస్టు అని కొనియాడారు. ప్రెస్ క్లబ్ లో సాయంత్రం కార్యక్రమాలు కాకుండా పగలు కార్యక్రమాలు పెరగాలన్నారు. చర్చలు, డిబేట్స్ జరపాలని సూచించారు. కరెంట్ ఎఫైర్స్ మీద నిరంతరం చర్చలు జరపాలని సూచించారు.

మాజీ వార్త ఎడిటర్ టంకశాల అశోక్ మాట్లాడుతూ.. శ్రీకాంత్ శిష్య బృందం ఈ కార్యక్రమం చేపట్టడం అభినందించదగిన పరిణామం అన్నారు. చివరి వరకు తన వ్యక్తిత్వాన్ని నిలుపుకున్న అరుదైన వ్యక్తి శ్రీకాంత్ అని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ ఎంపి, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య మాట్లాడుతూ శ్రీకాంత్ కు హిస్టారికల్ నాలెడ్జీ గొప్పగా ఉండేదన్నారు. ఆయన వల్ల తనకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఏనాడైనా చట్టసభలో తాను మాట్లాడినదానిలో ఏమైనా లోపాలుంటే వెంటనే తనను కలిసి వాటిపై క్లారిటీ ఇచ్చేవారని గుర్తు చేసుకున్నారు. గుర్రంకొండ శ్రీకాంత్ ఎన్టీఆర్ పర్సనల్ సెక్రటరీగా పనిచేశారని, ఆ సమయంలో శ్రీకాంత్ ను ఎంతో ఇష్టపడేవారని చెప్పారు.



ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజమౌళి చారి మాట్లాడుతూ శ్రీకాంత్ పేరు మీద స్మారక లెక్చర్ ప్రారంభిస్తే బాగుంటుందని చెప్పారు. గొప్ప జర్నలిజం గురువు శ్రీకాంత్ తో తాను కలిసి పనిచేయలేకపోవడం దురదృాష్టంగా భావిస్తున్నానని చెప్పారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టిన ఊరిని, విద్య నేర్పిన గురువును మరచిపోరాదన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఉపాధ్యక్షులు పల్లె రవి మాట్లాడుతూ పరిమితమైన వనరులు ఉన్న రోజుల్లో కూడా ఎంతో మంది జర్నలిస్టులను తీర్చిదిద్దిన ఘనత శ్రీకాంత్ కు దక్కిందన్నారు. శ్రీకాంత్ పేరు మీద ఉత్తమ ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులకు అవార్డులు స్తే బాగుంటుందన్నారు. తాను పూర్తిగా సహకరిస్తానని చెప్పారు.

ఎన్నికలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్

12న కలెక్టరేటర్ల వద్ద దీక్షలు ధర్నాలు

జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య

అమరావతి,సూర్యబ్యూరో: అసెంబ్లీ పార్ల మెంట్ ఎన్నికల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని,ఇంజనీరింగ్, ఇతర కాలేజీ కోర్సులు చదివే బిసి విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలని పెరిగిన ధరల ప్రకారం విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 ఏపీలోని అన్ని కలెక్టరేట్ల వద్ద సామూహిక దీక్షలు చేపట్టాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, ఏపీ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కె శంకరరావు పిలుపు ఇచ్చారు. ఆదివారం సమావేశాలు ఉద్దేశించి కృష్ణయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు దాటిన మెజారిటి ప్రజలైన బిసిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. ఇది ప్రజా స్వామ్మ దేశమేనా, అయితే బిసిలకు భాగ స్వామ్యం ఓట్లలో వాటా యుంది, కాని అధికారంలో వాటా ఏది? బిసిలు దేశ సంపద సృష్టిస్తున్నారని తెలిపారు. రాజకీయ రంగంలో బిసిలకు ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వార తెలిసిందన్నారు. కేంద్ర మంత్రి వర్గంలో, లోక సభ, రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్లో 70 సంవత్సరాల బిసిల ప్రాతినిధ్యం సర్వే చేసి లెక్కించగా 14 శాతం దాటలేదన్నారు. 56 శాతం జనాభా గల బిసిలకు రాజకీయ రంగంలో 14 శాతం ప్రాతినిధ్యం లేదంటే చట్టసభలో బిసిలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెట్టవలసిన అవసరం ఉందన్నారు. కేంద్ర ఉద్యోగాలలో బిసిలకు 9శాతం దాటలేదని అన్నారు. పారిశ్రామిక,కంట్రాక్టు కార్పొరేట్ రంగాలలో ఒక శాతం దాటలేదంటే బిసిలకు ఎంత అన్యాయం జరుగుతుందో తెలుస్తుందని తెలిపారు.ఏపీ,తెలంగాణ సీఎంలు అఖిల పక్షాలతో ప్రతినిధి బృందం వెళ్లి ప్రధాని నరేంద్రమోడిని కలిసి పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టించాలని కోరారు. తెలంగాణ అసెంబ్లీ ఏపీ అసెంబ్లీలో చట్టసభలో బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని తీర్మాణం చేశారు. పార్లమెంటులో36 రాజకీయ పార్టీలు ఉండగా, ఏఒక్క రాజకీయ పార్టీ కూడా పార్లమెంటులో బిసిల పక్షాన నోరెత్తి మాట్లాడడంలేదన్నారు.అనే సమస్యలు ప్రస్తావనకువచ్చాయి,కాని 70 కోట్ల మంది బిసిల సమస్యల గురించి మాట్లాడడం లేదన్నారు. బిసి పార్లమెంటు సభ్యులుకూడా నోరెత్తి మాట్లాడడం లేదన్నారు. విదేశీయులకు ఉన్న గౌరవం ఈదేశంలో బిసిలకు ఓట్లేసే యంత్రాలుగా చూస్తున్నారని ఆరోపించారు.పార్లమెంటులో బిసి బిల్లు ప్రవేశపెట్టి,చట్ట సభలో బిసిలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు.ఇందుకు రాజ్యాంగా సవరణ చేయాలని తెలిపారు.పంచాయితీ రాజ్ సంస్థలో బిసి రిజర్వేషన్లు 34 శాతం నుండి 50 శాతంకు పెంచాఅన్నారు.పెంచిన రిజర్వేషన్లులకు రాజ్యాంగా భద్రత కల్పించాలని కోరారు. బిసిల విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లను బిసిల జనాభా ప్రకారం 27 శాతం నుంచి56 శాతంకు పెంచాలని తెలిపారు.కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బిసిలకు సామాజిక రక్షణ,భద్రత కల్పించడానికి బిసి యాక్టును తీసుకు రావాలని అన్నారు.

మహాశివరాత్రికి 1500 స్పెషల్ ఆర్టీసీ బస్సులు

మంత్రి మహేందర్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః మహాశివరాత్రికి కీసరగుట్టతో పాటు అన్ని శైవక్షేత్రాల్లో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా మంత్రి మహేందర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని శైవక్షేత్రాలన్నింటికీ 1500 స్పెషల్ ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. శ్రీశైలానికి 800, కీసరగుట్టకు 308, వేములవాడకు 200, ఏడుపాయలకు 150 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు చెప్పారు. కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ ఉత్సవాల్లో కలెక్టర్ ఎంవీ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. విఘ్నేశ్వరుడి పూజలతో రామలింగేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ పథకాల స్టాల్స్‌ను, బ్రహ్మోత్సవాల క్రీడోత్సవాలను మంత్రి ప్రారంభించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యం, మంచినీటి సరఫరా ఏర్పాటు చేసినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు. హైదరాబాద్, రంగారెడ్డి రీజియన్ పరిధిలో నుంచి మహాశివరాత్రి నేపథ్యంలో శ్రీశైలానికి 200 ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్టు ఆర్ఎం యాదగిరి తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం ముద్రించిన కరపత్రాలను ఎంజీబీఎస్‌లో ఆవిష్కరించారు. ఈ రోజు నుం చి 14వ తేదీ వరకు ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఐఎస్‌సదన్, కేపీహెచ్‌బీ నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపించనున్నామన్నారు.

పేద వైశ్యులను ఆదుకునేందుకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఐవీఎఫ్ అధ్యక్షుడు ఉప్పల వినతి
- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి
- ప్రభుత్వ పథకాల ద్వారా పేద వైశ్యులను అదుకుంటామని హామీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః పేద వైశ్యులను ఆదుకునేందుకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్యవైశ్యులు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈమేరకు ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేస్తున్నారు. ఆర్యవైశ్యులంతా కోటీశ్వరులు కాదని, చాలమంది కడుపునిండా తిండితినలేని పేదలు కూడా ఉన్నారని ఇటీవల జరిగిన ఒక సభలో తమిళనాడు మాజీ గవర్నర్ రోశయ్య వ్యాఖ్యలను పరిశీలిస్తే, పేద ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఇట్టే అర్థమవుతాయి. ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అదేసభలో పాల్గొన్న హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి హామీ ఇచ్చారు. అన్ని వర్గాలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండే ఆర్యవైశ్యుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అవగహన ఉన్నదని చెప్పారు. ఖచ్చితంగా ఆయన ఆర్యవైశ్యుల కోరు కుంటున్నట్లుగా ఫెడరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుం టారన్నారు. రాష్ట్రం లోని 25 లక్షల మంది జనాభా ఉన్న ఆర్యవైశ్యుల్లో మెజార్టీ కుటుంబాలు దారిద్రరేఖకు దిగు వనే ఉన్నారని ఐవీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ప్రభుత్వం, ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఇటీవల కలిసి విన్నవించారు. ముఖ్యమంత్రి సైతం ఆర్యవైశ్య ఫెడరేషన్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారని చెప్పారు. పేద ఆర్యవైశ్యులకు మిగతా సామాజికవర్గాలకు మాదిరిగానే ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలని కోరారు. పేద ఆర్యవైశ్యులకు కళ్యాణలక్ష్మి వంటి పథకాలను అమలు చేయడం ద్వారా, వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఉప్పల శ్రీనివాస్ తెలిపారు.




అన్ని పార్టీలు ఆర్యవైశ్యులకు టికెట్లు ఇవ్వాలి

రానున్నా ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలు గెలిచే అవకాశాలున్నా ఆర్యవైశ్యులను గుర్తించి టికెట్లు ఇవ్వాలని ఉప్పల శ్రీనివాస్ గుప్తా కోరారు. టీఆర్ఎస్ నాయకత్వం రానున్నా ఎన్నికల్లో జనాభాకు తగ్గట్లుగా టికెట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఇదే విషయమై అన్ని రాజకీయపార్టీల అధ్యక్షులను కలిసి విన్నవిస్తామని చెప్పారు.

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

రాక్షస స్త్రీలకు పరుషంగా జవాబిచ్చిన సీతాదేవి



– వనం జ్వాలానరసింహారావు, హైదరాబాద్

నీచుడైన రావణుడు నాకు ఏడాది గడువిచ్చాడు. అదివాడి చావు గడువు. అదిదగ్గర పడ్తున్నది. ఆ గండం తప్పించుకోవడం, మీ రాక్షసులకు తెలవదు. ఉత్పాతం ఇప్పుడే వుట్టున్నది... చూస్తుండండి. ధర్మ మార్గంలో అపాయం తప్పించుకోవడం తెలియని మూఢ రాక్షసులు, ఈ కీడుమూడింది నావల్లనేనని, రావణాసురుడి భోజనానికి నన్ను హింసించి పంపుతారేమో! ఆమాత్రం కీడుతప్పదు. రాముడు తమను చంపుతుంటే, వాళ్లు నన్ను చంపుతారు. నా ప్రాణేశ్వరుడు దయాశీలి, తామర రేకుల్లాంటి కళ్లున్న రామచంద్రమూర్తినే విడిచి ఏడుస్తున్న నన్ను మీరేంచేసినా, నేనేంచేయగలను?

ఈ లంకలో నేనింకా బ్రతికే వున్నాననీ, తనకై విలపిస్తున్నాననీ, రామచంద్ర మూర్తికి తెలియదేమో! లక్ష్మణుడైనా చెప్పేవాడే! భూమండలమంతా గాలించక ఎట్లావూరుకుంటాడు? ఒకవేళ నాపై శోకంతో అడవిలో మరణించాడేమో! ఇక నేనేం చేయాలి? రామా! రామా! అని నేనిక్కడ అంగలారుస్తున్నానుకదా! రాముడితో సాంగత్యం నాకుమంచిదా, ఆయనకు మంచిదా? శ్రీరాముడు పరమాత్ముడు, జీవాత్ములందరికంటే గొప్పవాడు. ఆయన స్వరూప–స్వభావాలు, జీవాత్ములకంటే వుత్తమమైనవి. ఆయన సర్వజ్ఞుడు. తానెవరెవరి విషయంలో ఎటా ప్రవర్తిస్తే బాగుపడతారో, అలానే చేస్తాడు. జీవకోటిని వుద్ధరించడంలో సర్వదా ఆసక్తి వున్నవాడు. రాజులందు ఋషిలాంటివాడు. జీవకోటులను పాలించేవాడు. ఇట్టిసదాచార సంపత్తిగల రాముడి ఆజ్ఞకు లోబడిపనిచేసే దాన్ని నేను. ఆయన విషయంలో పొరపాటుచేసి దారితప్పనూ వచ్చు. ఇలాంటి నావలన ఆయనకేం లాభం? నామేలుకోరి నేనే ఆయన్ను సేవించాలి. నేనుసేవించకున్నా ఆయనకొచ్చే లోపంలేదు.

రామచంద్రమూర్తి రాజు కాబట్టి ఎదురుగా వున్నవారిని ఎక్కువగా ప్రేమించడం, చాటునున్న వారిని మర్చిపోవడం జరగవచ్చు. అందువల్ల ఎదురుగా వున్నప్పుడు నన్నెంత ప్రేమించినా, కనుమరుగైన నన్ను మర్చిపోయాడేమో! అందుకే



వెతికే ప్రయత్నంకానీ, ఇక్కడకొచ్చే ఆలోచనకానీ చేయడం లేదేమో! రామచంద్ర మూర్తి కృతఘ్నుడుకాడే మర్చిపోవడానికి! ఒక్క ఉపకారంచేసినా ఎలప్పుడు గుర్తుంచుకుంటాడే! అట్టివాడు నన్ను మర్చిపోతాడా! చాటుగా వున్నప్పుడు, ఎదురుగా వున్నప్పుడు, వేరేలాగా నేను వుండవచ్చునుకాని రాముడలాంటివాడుకాదే! అంత ప్రేమ నీపైనున్న భర్త ఇంకారాలేదని అంటున్నావా రాక్షసీ! అది ఆయన లోపంకాదు. నన్ను ఆయన అనుగ్రహించేటంత మంచిగుణాలు నాలో లేవేమో! ఉన్నా ప్రారబ్ధవశాన్న వుణ్యఫలం చెడిపోయిందేమో! ఆకారణంతో నాభర్తనుండి నేను వేరైనానుకాని ఆయనకు నాపై దయలేకకాదు. ఆయన నన్ను మరువనూలేదు. దోషమెవరిదైనా ఎందుకు రాలేదంటే, ఏంచేస్తావిప్పుడంటే, ఒకటే సమాధానం. అటువంటి శూరుడు, ధైర్యసాహసాలు కలవాడు, శత్రుసంహారకుడు, కళ్యాణగుణధనం కలవాడు, గొప్పస్వభావం, గొప్ప మనసున్నవాడు, మిగుల గంభీరుడు, త్యాగైన శ్రీరామచంద్రమూర్తిని విడిచి బ్రతకడంకంటే చావడమే మేలు. రామచంద్రమూర్తి ఎందుకురాలేదంటే దానికి రెండు కారణాలున్నాయి. బహుశా కందమూలాలు తిని, శస్త్రాలు వదిలి, నా ఎడబాటువల్ల కలిగిన దుఃఖంతో, అవమానంతో, శోకతప్తులైన అన్నతమ్ములిద్దరూ మరణించైనానా వుండాలి. వంచకుడైన రావణుడు నీతిమంతులైన రామలక్ష్మణులను మోసగించి చంపించైనా వుండాలి. వారు మరణించి వుండి రాలేకపోయారేకాని, జీవించి వుంటే వచ్చేవారే! ఇంత దుర్దశలకు పాల్పడి ఇంత కష్టమనుభవిస్తున్న ఈనీచురాలికి చావే సుఖం. అయినా యముడికి నామీద దయలేదు. ఏం చేయాలి?

మనస్సును, ఇంద్రియాలను జయించి, శీతోష్ణాలు, సుఖ–దుఃఖాలు, లాభ నష్టాలు, అనే విషయాలను త్యజించి, ప్రియమైనా, అప్రియమైనా, మనస్సు దగ్గరకు రానీయక, సుఖంకలిగితే సంతోషించక, దుఃఖం కలిగితే బాధపడక, ఎటువంటీ దిగులులేని మునీశ్వరులెంత వుణ్యాత్ములోకదా! దేహాభిమానం వుంటే సంతోషం, భయం రెండూ కలుగుతాయి. శుభకరాలైన గుణాలున్న మునులకు మ్రొక్కాలి. ఆత్మ జ్ఞానముండి నాకు ప్రియుడైన, సద్గుణవంతుడిని, రామచంద్ర మూర్తిని, విడిచి, ఆత్మజ్ఞానంలేక, నాప్రీతిపాత్రుడుకాక, దుర్గుణాలున్న పాపవు రావణుడికి స్వాధీనపడి బ్రతకడంకన్న చావనైనా చస్తాను అని రాక్షసస్త్రీలకు పరుషంగా జవాబిస్తుంది సీతాదేవి. ఆత్మహత్య మహాపాపం అంటారు. అలా బలవన్మరణం చేసినవారికి మైల, మృతాశౌచం పట్టకూడదంటారు. అలాగే అగ్నిసంస్కారం కూడా చేయకూడదట. నీళ్లు విడవకూడదట.

(లంకానగర పతనం గురించి, రాక్షసనాశనం గురిన్చి, సీతాదేవి తనకు భూమ్యాకాశాలలో కనిపించిన శకునాలను బట్టి చెప్పింది. ఉత్పాతచిహ్నాలు అరిష్ట సూచకాలు. రామదర్శన భాగ్యం కలిగిన జనులు ధన్యులని చెప్పాలి. సంసారమందున్న భక్తులు ఎట్టిరూపంలో భగవంతుడిని చూడదల్చుకున్నారో, పరమపదంలో కూడా అట్టిరూపంలోనే చూడగల్గుతారు. సీతారాములను సేవిస్తూ ముక్తులయ్యేవారికి, పరమపదంలో భక్తులకు, భగవంతుడు సీతారామమూర్తిగానే కనపడతాడు. జీవాత్మలు భగవంతుడిని సేవించడం తమ మేలుకొరకే గాని, ఆయన్ను వుద్ధరించడానికి కాదు. జీవాత్మలు సేవించనంత మాత్రాన ఆయనకు వచ్చిన లోటేం లేదు. జీవాత్మలు భగవంతుడి విషయంలో ఎన్ని అపచారాలు చేసినా, భగవంతుడట్లా చేయడు. దూరంగా వున్నంత మాత్రాన బిడ్డలను తల్లితండ్రులు మర్చిపోతారా? అట్లానే భగవంతుడు.)

వికల లాస్యం



ఎందుకు చూస్తోంది
ప్రపంచమంతా
గుడ్లప్పగించి
ఈ దారుణాన్ని..

ఎందుకు సహిస్తోంది
మానవాళి
ఈ మానహననాన్ని..

ఎందుకు మిన్నకుంది
ప్రభుత
చేష్టలుడిగిన దానిలా..

మొదలైందిలా
ఒక కలం
కత్త
ఉన్మత్తుల కుత్తుకపై..

చెలరేగిందిలా
కాళికలా
ఒక కామదహన
జ్వాలికలా..

నగ్నసత్యాల
విశృంఖలతను
బుగ్గజేయ
గుప్పిటిగుంభనాల
అందాలకు
రక్షనీయ..!!

గొల్లపెల్లి రాంకిషన్ (రాఖీ)
9849693324.

ప్రశంస



చెవుల్లో చెరుకుపానకంపోసినట్టుగ
తియ్యగా వినిపిస్తది ప్రశంస
వినగానే చూడండి
నూరుకిలోల మనిషైనా దూదిలా తేలిపోతాడు!
బక్కమొగం గాలూదిన బుడగల్లే ఉబ్బితబ్బిబ్బవుతుంది
ఒకర్ని మెచ్చుకోవడం మంచిదే కానీ
ఎవరైనా కేవలం మెచ్చుకోవాలనుకుంటే అశాంతే!

ప్రశంసల్ని మధురవిషమంటాను
దానికి బానిసైతే బతుక్కి ప్రమాదమేనంటాను
మామూలుగా అడుగేస్తేనే పిడుగంటారె
నేలమీద నడిస్తేనే అద్భుతమని ఎత్తేస్తారె
తీక్షణంగా గమనించండి
పద్ధాక పొగిడేవాడిలో గొప్ప నటుడుంటాడు

అవసరానికి ఆలింగనం చేసుకున్నట్టుగా
ప్రాపకం పొందడానికి పొగడ్తని అస్త్రంగ వాడుకుంటారు!

ఎక్కడైనా లోపాల్ని ప్రస్తావించేవాడే హితైషి
లోపలిజాగాకి పరిమళాల్ని అద్దేవాడే గొప్పమనిషి
దోషాల్ని సరిదిద్దేవాడెవడూ ముద్దుగ అనిపించడుగానీ
అదే పొగిడిచూడు వలలో పడని వాడుండడు!
పొగిడినవాడినే కలలోనైనా తలచుకుంటది లోకం!

ప్రశంస ముందుకు నడిపే ఇంధనమైతే ఫర్లేదు

వెనక్కి నెట్టే బంధనమైతేనే తిరకాసు
కనిపెట్టండి అప్రమత్తంగా..
పొగడ్త వెనుక అగడ్తలుండొచ్చు
కపటవుకత్తులుండొచ్చు
బలిచ్చే ముందు బాగామేపినట్టు కుయుక్తులుండొచ్చు!

మిత్రులారా!
పొగడ్త ఓ మత్తుమందు
అలవాటు చేసుకున్నారని కనిపెడితే జనం
భలే భలే వాడేసుకుంటారు జాగ్రత్త!
భలే భలే బోల్తాకొట్టిస్తారు ఇంకా ఇంకా జాగ్రత్త!!

మెట్టా నాగేశ్వరరావు

ప్రేమికుల రోజు



నీలో..నాలో..
మనలో...
నిక్షిప్తమైన ప్రేమ!
చేతల్లో..చూపుల్లో..
జాలిలో..దయలో...
మమేకమైన ప్రేమ!

మనసుకు మరకచేస్తున్నాం!
మానవత్వాన్నిమైలపరుస్తున్నాం!

బిడ్డను ముద్దాడేది మాతృాఎప్రేమ!
నడవడిక నేర్పేది నాన్న ప్రేమ!
గుణగణాలు నేర్పేది గురువు ప్రేమ!
ప్రపంచాంతర్యం నేర్పేది స్నేహితుల ప్రేమ!

సోదరీమణలకు సోదర ప్రేమ!
వ్యాధగ్రస్థులకు వైద్య ప్రేమ!
సైనికులకు దేశభక్తి ప్రేమ!
నాస్తికులకు దైవప్రేమ!
భక్షకులకు మాంసప్రేమ!
ఉన్మాదులకు పైశాచికప్రేమ!

ఏడాదికోసారి పండగలొచ్చినట్టు
వచ్చేనో రోజు మళ్లీ...
ఇరు హృదయాలు ఒకటవ్వడానికి
ప్రేమికులరోజు
ప్రేమకోరోజు సరియగునా???

–కుంచె చింతా లక్ష్మీనారాయణ.
9908830477

సరదా సరదాగా....



నేస్తమా..!
నువ్వు, నా నవ్వుల్లో జతకలిపావో, కన్నీళ్లు తుడిచావో, చీకట్లో వెలుగునింపావో కానీ, రాకెట్లా దూసుకొచ్చావు.మరిగే కష్టాల్లో , విరిగే బంధాల్లో, పెరిగే అనుబంధాల్లో తరిగే వయసులో , కరిగే కాలంలో, భయంలో అభయంలా అల్లుకున్నావు
మన స్నేహమే మెరువుల గుంపుల్లా, వెన్నెల తరగల్లా, వెలుగుల్లో నీడల్లా,మల్లెల మనసుల్లా చిలిపి తలవుల్లా, మమతల వరదల్లా, నువ్వు నేను కలిసే, పెద్దల్లో పిల్లల్లా, పిల్లల్లో చెణుకుల్లా ఒదిగిపోయామో కదా...!
నీ రాకతో, ఆలింగనం చేసుకున్న ఆనందాలెన్నో. వశం చేసుకున్న వసంతాలెన్నో.
నన్ను చేరలేక జారుకున్న చింతలేన్నో. నన్నే వెదుకుతూ పెదవులపై నర్తించిన నవ్వులెన్నో.
నీ చెవిని చేరాలని ఆరాటంలో మాటగా మారిన ఊసులెన్నో. నా మనస్సును తాకి ఉక్కిరిబిక్కిరి చేసిన ఊహలెన్నో. నా దరికి రాలేనంటూ నిద్ర తప్పుకున్న నిశీది రాతలెన్నో.
నా వెన్నెలయ్య జావళీలతో జారుకున్న జాములెన్నో.నా మనో మంజూషం లో మక్కువగా దాచుకున్న పలుకులెన్నో.ఒగలుపోతున్న కులుకులెన్నో.
ఎడారి లాంటి మనో మాగణంలో నీవు పండిచిన మమతల సిరులెన్నో.
నన్ను, నీలా మార్చాలనుకోకుండా, నన్ను అచ్చు నాలా నీలోకి ఆహ్వానించే నీ స్నేహం నన్ను, నన్నుగా పరిచయం చేసింది ఈ లోకానికి.
అనుభవించిన ఆ క్షణాలు ఎలా ఉన్నా, దాటేశాక మాత్రం ప్రతి జ్ఞాపకమో పరిమళాన్ని సంతరించుకుంటుంది.మనస్సులో కోలాహాలాన్ని సృష్టిస్తూ. కొన్ని స్నేహాలంతేనోమో అందనంత దూరంలో ఉంటూ అందమైన అనుభూతుల్ని మిగిలిస్తూ, మనసు పొరలనతడుముతూ, బ్రతకటం నేర్పిస్తూ వెన్నంటే వుంటాయి.
అందమైన బంధాలు అందరికీ అందవు.
మనసాకాశంలో నువ్వు వెలిగించిన నక్షత్రాలెన్నో.

జీవన ప్రస్థానంలో ఏదో ఒక మజిలీ దగ్గర ఆగి వెనక్కి తిరిగిచూసుకుంటే కొన్నిస్నేహాలు, కొన్ని సంతోషాలు..కొన్ని ఆవేశాలు.. కొన్ని అవస్థలు.. కొన్ని అనుబంధాలు మరిన్ని వేదనలూనూ!

– కుప్పా లాస్యప్రియ

జయహో



ఒళ్ళంతా కవిత్వం
కళ్ళంతా కవిత్వం,
అనుక్షణం కవిత్వం
అక్షరాల నిండా కవిత్వం!
వారు మనుషులు కాదు
నడిచే కవిత్వం,
సిరా నిండా కవిత్వమే
కలం కదిలితే కవిత్వమే!

వారి కళ్ళతో
కొత్త లోకాన్ని చూపిస్తారు,
వారి అక్షరాలతో
కొత్త అడుగులు
వేయిస్తారు!
కొత్త కొత్త ఎత్తులతో
మనసును చిత్తుచేస్తారు,
కొత్త కొత్త ఊహలతో
గుండెను కదిలిస్తుంటారు!

నిద్రపోయిన నరాలను
ఉత్తేజితులను చేస్తారు,
మూగబోయిన మనసును
మిరుమిట్లుగొల్పుతారు!
కవిత్వమొక నీటి ఊట
కవిత్వమొక అమృత తేట!

గిరిధర్ కుమార్

వణుకు



ఆసింట జరగడి...ఆసిటజరగడి..
గబ్బు కొడుతున్న వాసనేత్తది...
అర్రే.,మీరస్సలు స్నానాలు సేత్తరా !
ఇంత కప్పు కొడుతుటే...
తలకి నూనే అయినా పెడత్తార్రా
ఎండిన గడ్డిలా వుంటే తల...
అసలుకి మీరు అన్న మేనా తినేది !?

యెందుకో యేమో దొర
మా బతుకులు ఇట్టే తగలడ్డయ్...
మా దగ్గర వున్న సమస్తాని'
మీరూ ' దోసుకున్నాకా..
ఇంకా...మా దగ్గరేవుంటాయి...
అయినా...!
దొర మేవంటే మీకూ
అంత సులకన ఎందుకు దొర !
ఇప్పుడిప్పుడే...
మేము ఒక్క ముద్ద తిటునా అనేగా !

గబ్బు కొడుతున్న కంపూ మీదే దొర
మీ 'శరీరాలు 'తెల్లగా ఉన్నా...
మీ మనసు 'కంపు'కొడతానే
వుంటది !
సర్లే...దొర !
కూచొని కూచొని పిర్రలకు వుల్లు
పడ్డట్టున్నాయ్

కానీ...
ఆ చూపుడువేలు సాక్షిగా మేం
ఇప్పుడు చేబుతున్నాం
మీ నకరాలు మీ యేశాలు
మీ ఆధిపత్యాలు , మీ
అహంకారాలు ,
మీ పెత్తనాలు ,మీ పీఠాలు
కుప్పకూల్చే
రోజు వచ్చిందిలే కానీ

ఇక లేగవడి...లేగవడి...
కూర్చున్నది సల్లేగాని....మా
కుర్చీలో మేం కూర్చోవాలి...
మా రాజ్యాన్ని మేం యేలాలి....
లేండేహే లేండీ లేండేహే....

– తంగిరాల సోని
96 766 09 234

తిరు వెంకటాద్రీశ... ఆనంద నిలయం

తిరుమల అనగానే బంగారు గోపురం కళ్ల ముందు ప్రత్యక్షమవుతుంది. దీనిని ఆనంద నిలయ విమానం అంటారు. ఇది త్రితల గోపురం (మూడంతస్థుల గోపు రం). కింది మొదటి రెండంతస్థులు దీర్ఘ చతురస్త్రాకారం గాను, మూడవది అయిన చివరి అంతస్థు వర్తులాకారం గాను ఉంటుంది. గోపురం విశేషాలు కొన్ని..

ఏకకలశ శిఖరంతో నిర్మించిన ఈ బంగారు గోపురం ఎత్తు కలశంతో సహా 37 అడుగుల 8 అంగు ళాలు. ఈ గోపురం కింద నిర్మించిన ప్రాకారం ఎత్తు 27 అడుగుల 4 అంగుళాలు. అంటే భూమితలం నుండి బంగారు కలశం వరకు కూడా మొత్తం ఆనంద నిలయ విమానం ఎత్తు 65 అడుగుల 2 అంగుళాలు.

బంగారు శిఖరంలో దీర్ఘచతుస్రాకారవు మొదటి అంతస్థు 10 అడుగుల 6 అంగుళాలు ఎత్తును కలిగివుంది. ఈ భాగంలో ఎలాంటి బొమ్మలు లేవు. కేవలం చిన్న చిన్న లతలు, తీగలు, మకరతోరణాలు, చిన్న శిఖరాలు మాత్రమే ఇందులో వున్నాయి.

గోపురంలోని దీర్ఘచతురస్రాకారవు రెండవ అంతస్థు 10 అడుగుల 9 అంగుళాలు ఎత్తును కలిగి వుండడమే కాకుండా ఇందులో చుట్టూ 40 బొమ్మలు ఉన్నాయి.

ఈ రెండు అంతస్థులోనే ఉత్తర దిక్కున పడమటి వరకు (వాయువ్యమూలకు) శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్తరాభిముఖంగా వేంచేసి దర్శనమిస్తుంటారు. ఈయనే విమాన వేంకటేశ్వరస్వామి.

గోపురంలోని చివరి అంతస్థు వర్తులాకారాన్ని కలిగివుండి, 16 అడుగుల 3 అంగుళాల ఎత్తుతో విరాజి ల్లుతోంది. ఈ భాగంలో మహాపద్మంతో పాటు 20 బొమ్మ లు వున్నాయి. ఈ చివరి వర్తులాకారంలోనే నాలుగు మూలల్లో 8 సింహాల బొమ్మలు వున్నాయి. అంటే ఒక్కొక్క మూలలో చిన్న పద్మాన్ని పరివేష్టించిన రెండు సింహాల వంతున నాలుగు మూలల్లో మొత్తం 8 సింహాలు వున్నాయి. బంగారు కలశానికి ఆనుకొని క్రింది భాగంలో వున్న మహాపద్మ చిలకలు, లతలు, హంసలు వంటి చిత్రా లతో అత్యంత విలక్షణంగా ఆకర్షణీయంగా విరాజిల్లుతోంది.

క్రీ.శ.839 సంవత్సరంలో పల్లవరాజు అయిన విజయదంతి విక్రమవర్మ ఈ ఆనంద నిలయ విమానానికి స్వర్ణకవచం ఏర్పరిచారు. క్రీ.శ.1262 సంవత్సరంలో జాతవర్మ సుందరపాండ్య దేవుడు కూడా స్వర్ణ



కవచాన్ని సమర్పించారు.

క్రీ.శ.1359 సంవత్సరంలో జూలై 6వతేదీన సాళువ మంగిదేవ మహారాజు ఆనంద నిలయ విమానం పై వున్న పాత కలశాన్ని తీసివేసి కొత్త బంగారు కలశాన్ని ప్రతిష్టించారు.

క్రీ.శ.1417 సంవత్సరంలో విజయనగర సామ్రాజ్యం అమాత్యుడగు చంద్రగిరి మల్లన తిరుమల శ్రీ వారి ఆలయంలో ఎన్నో మండప నిర్మాణాలు చేపట్టినాడు. క్రీ.శ.1417 ఆగస్టు 25 నాటికి బంగారువాకిలి ముందు న్న మహామణి మండపాన్ని (ఘంటా మండపం) నిర్మిం చాడు. ఆ సందర్భంలో ఆనంద నిలయ విమాన జీర్ణోద్ధరణ చేశాడు.


విజయనగర సామ్రాజ్యాధినేత అయిన శ్రీ కృష్ణదేవరాయలు, సర్వజగత్సార్వభౌముడైన సప్తగిరీశున కు ఎన్నో సేవలు, ఉత్సవాలు నిర్వహించారు. ఎన్నో ఆభర ణాలు, బంగారు పాత్రలు సమర్పించుకున్నాడు. శ్రీ వేంక టేశ్వరస్వామివారి దివ్యమూల విరాణ్మూర్తితో పాటు ఉత్సవమూర్తి అయిన శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ మల యప్పస్వామికి అనేక నగలు, నాణ్యాలు సమర్పించు కున్నారు. ఈ విజయనగర చక్రవర్తి క్రీ.శ.1513 నుండి 1521 వరకు ఏడు పర్యాయాలు తిరుమల క్షేత్రాన్ని సందర్శించి శ్రీ వేంకట ప్రభువులను అర్చించి, ఆరా ధించినాడు.

క్రీ.శ.1517 జనవరి 2న ఐదవసారి తిరు మల యాత్రకు వచ్చిన సందర్భంలో ఆలయ ప్రాంగణం లో స్వామివారికి అభిముఖంగా తన దేవేరులు తిరు మలదేవి, చిన్నాదేవులతో కూడి తమ నిలువెత్తు విగ్రహాల్ని నమస్కార భంగిమలో అతి నిరాడంబర భక్తుల వేషంలో ప్రతిష్టించుకొన్నాడు. ముఖ్యంగా క్రీ.శ.1518 సెప్టెంబర్ 9వతేదీ గురువార ం బహుధ్యాన సంవత్సరం కన్యామాసం (భాద్రపద) పౌర్ణమినాడు 30 వేల బంగారు వరహాలతో ఆనంద నిలయ విమానానికి బంగారు మలాము చేయిం చాడు. ఆ తర్వాత విజయనగరరాజు అయిన వీరనరసింగ దేవ యాదవరాయలు తన ఎత్తు బంగారాన్ని తులాభారం వేసికొని, ఆ బంగారంతో ఆనందనిలయ విమానంతో పాటు బంగారు వాకిళ్లకు కూడా బంగారు పూతను పూయించాడు.

క్రీ.శ.1630లో కంచిక్షేత్ర వాస్తవ్యులైన కోటి కన్యాదానం తాతాచార్యులు అనే వైష్ణవాచార్యులు ఆనంద నిలయ విమానానికి బంగారు మలాము చేయించాడు.

తిరుమల తిరుపతి దేవస్థానం, మహంతుల పాలనలో వున్న సమయంలో అంటే క్రీ.శ.1908 సంవత్స రం సెప్టెంబర్ 30వతేదీన అనగా కీలకనామ సంవత్సరం అశ్వయుజ పౌర్ణమినాడు తిరుమలలోని బావాజీమఠం మహంతు అయిన ప్రయాగదాసుకు సోదర శిష్యుడైన అధికారి రామలక్ష్మణదాసు ఆనందనిలయ విమానం పై బంగారు కలశాన్ని ప్రతిష్టించారు.

పిదప 1958 ఆగస్టు 18 నుండి 27 వరకు పదిరోజులపాటు మహా వైభవంగా ఆనందనిలయ విమాన మహాసంప్రోక్షణ కార్యక్రమం జరుపబడింది. మళ్లీ శ్రీ వారి విగ్రహం (మేడికర్ర విగ్రహం)లోని కళలను యథాతథం గా ఆనందనిలయంలోని శ్రీ వారి దివ్యమూల విరాణ్మూర్తి కి కళాకర్షణ కార్యక్రమం అత్యంత ఘనంగా సశాస్త్రీయం గా వైఖానసాగమోక్తంగా నిర్వహింపబడింది. 1958లో జరిగిన మహాసంప్రోక్షణ కార్యక్రమంలో దేశం నలుమూ లల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని దర్శించారు.



పెట్రోలు ధరలు మరింతగా పెరిగే అవకాశం: అరుణ్ జైట్లీ

న్యూఢిల్లీ: అంతర్జాతీయ క్రూడాయిల్ మార్కెట్లో ధరల అనిశ్చితి కొనసాగుతున్నందున, ఆ మేరకు భారత్ పైనా ప్రభావం పడుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వ్యాఖ్యానించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ ఉర్జిత్ పటేల్ తో సమావేశమైన అనంతరం జైట్లీ మీడియాతో మాట్లాడారు. ఇండియాలో పెట్రోలు ధరలు పెరిగే అవకాశాలపై స్పందిస్తూ, ఇంటర్నేషనల్ మార్కెట్లో ముడి చమురు ధరల సరళి ప్రకారం, ధరల్లో మార్పు తప్పదని అన్నారు. రాష్ట్రాలు విధిస్తున్న సుంకాలను తగ్గిస్తే ప్రజలకు ఊరట లభిస్తుందని చెప్పారు. క్రూడాయిల్ ధరలు ఏ వైపునకు సాగుతాయో అంచనా వేసే పరిస్థితి లేదని తెలిపారు. పరపతి విధాన సమీక్షలు దేశాభివృద్ధికి దోహదపడేలా ఉండాలి తప్ప, రోజురోజుకూ మారే ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని విధానాలను మార్చుకుంటూ పోరాదని సూచించారు. ఇండియాలో రుణ లభ్యత పెరుగుతోందని, నోట్ల రద్దు తరువాత ఆర్బీఐ తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు బ్యాంకుల వద్ద నిధులను పెంచాయని అన్నారు. కాగా, ప్రస్తుతం ముడి చమురు ధర బ్యారెల్ కు 60 డాలర్లకు చేరిన సంగతి తెలిసిందే.

భారత్‌ను వదిలేసి చైనా వైపు మాల్దీవుల మొగ్గు

● ద్వంద్వ నీతి పాటిస్తున్న మాలే అధ్యక్షుడు ● భారత్‌పై తమ విధానాన్ని మార్చేసుకున్న మాల్దీవులు ● రాజకీయ సంక్షోభ నివారణకు ప్రతిపక్ష నేతలు భారత సాయాన్ని అర్థించడమే కారణం ● చైనాతో సంబంధాలను మరింత పటిష్ఠ పరుచుకునేందుకు యమీన్ యత్నం

న్యూఢిల్లీ: వారం రోజుల్లోనే మాల్దీవుల విధానం మారిపోయింది. నిన్నమొన్నటి వరకు ఇండియా ఫస్ట్.. చైనా నెక్స్ట అన్న మాల్దీవులు ఇప్పుడు చైనా ఫస్ట్, భారత్ నెక్స్ట అనే పాటపాడుతోంది. ఇండియా ఫస్ట్ అనేదే తమ విధానమని కొన్ని వారాల క్రితం భారత్‌లో పర్యటించిన మాల్దీవుల అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ ప్రత్యేక దూత, విదేశాంగ మంత్రి మొహమ్మద్ అన్నారు. అయితే ప్రస్తుత దేశంలో నెలకొన్న అస్థిర పరిస్థితులు, సుప్రీంకోర్టు, ప్రతిపక్ష నేతలు భారత సాయాన్ని అర్థించడంతో మాల్దీవుల విధానం ఒక్కసారిగా మారిపోయింది.

నిజానికి చైనాతో మాల్దీవుల ప్రస్తుత అధ్యక్షుడు యమీన్‌కు అంత సఖ్యత లేదు. గత అధ్యక్షుడు మహమ్మద్ నషీద్ 2011లో మాలేలో చైనా రాయబార కార్యాలయ ఏర్పాటుకు అనుమతించారు. అలాగే చైనా ఆర్థిక విధానాలను అనుమతించారు. ఆ తర్వాత యమీన్ అధ్యక్షుడయ్యాక దానిని మరింత ముందుకు తీసుకెళ్లారు. ఆ తర్వాత చైనాతో స్వేచ్ఛా వాణిజ్యంపై ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా మాల్దీవులపై భారత్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేశారు. అర్ధరాత్రి వేళ కేవలం 15 నిమిషాల్లోనే ఈ డీల్‌ను అంగీకరించారు.

నిజానికి భారత్ 1981లోనే మాల్దీవులతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం భారత్ అవసరమైన వస్తువులను మాల్దీవులకు ఎగుమతి చేయగా, మాల్దీవులు ఉత్పత్తి చేసే ఏ వస్తువునైనా భారత్‌లో విక్రయించుకోవచ్చు. అయితే ప్రస్తుతం ఆ దేశంతో ఉన్న కాస్తోకూస్తో సంబంధాలు కూడా ఇప్పుడు పూర్తిగా దెబ్బతినే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికి కారణం ఇటీవల నెలకొన్న రాజకీయ సంక్షోభమే.

ప్రతిపక్ష నేతలు, సుప్రీం కోర్టు బాహాటంగానే భారత్ సాయాన్ని అర్థించడం అధ్యక్షుడు యమీన్‌కు నచ్చలేదు. దీంతో ఆయన చైనా వైపు మరోమారు దృష్టిసారించారు. చైనాతో బంధాన్ని బలోపేతం చేసుకోవాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే భారత్‌తో ఆ దేశం కుదుర్చుకున్న రాడార్ ఇన్‌స్టాలేషన్ ప్రాజెక్టు నత్తనడక సాగుతోంది. మరోవైపు మాలే-హల్‌హులే ఫ్రెండ్‌షిప్ బ్రిడ్జిలో చైనా పెట్టుబడులు గుమ్మరించడం. అంతేకాదు హల్‌హుమాలె, చైనా మిలటరీ బేస్ అయిన లము అటోల్‌లో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లోనూ చైనా ఇబ్బడిముబ్బడిగా పెట్టుబడులు పెడుతోంది. చైనాలో మాల్దీవుల ప్రత్యేక దూత మహమ్మద్ సయీద్ గురువారం మాట్లాడుతూ మాల్దీవుల్లో చైనా పెట్టుబడులను రక్షించుకునేందుకు భద్రత కల్పించాలని కోరారు. ఇవన్నీ చూస్తుంటే మాల్దీవులు క్రమంగా చైనా వైపు జరుగుతున్నట్టు అనిపిస్తోందని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.



రద్దయిన నోట్లను ఇంకా లెక్కిస్తున్నాం

● స్పష్టం చేసిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ● 15 నెలల నుంచి లెక్క పూర్తి కాలేదు ● స.హ. చట్టంపై అడిగిన ప్రశ్నకు సమాధానం ● ఇక ట్విటర్‌లో జీఎస్టీ సందేహాల నివృత్తి ● కొత్త పద్ధతిని ఆవిష్కరించిన ఐటీ శాఖ



న్యూఢిల్లీ: పెద్ద నోట్లు రద్దు చేసి 15 నెలలు గడిచినప్పటికీ రిజర్వు బ్యాంకుకు తిరిగి వచ్చిన నోట్ల లెక్కింపు ఇంకా కొనసాగుతోంది. రద్దయిన నోట్లు మొత్తం ఎన్ని వచ్చాయో తెలియజేయాల్సిందిగా సహచట్టం(ఆర్టీఐ) ద్వారా ఓ పిటిషన్‌దారుడు కోరాడు. దీనిపై స్పందించిన ఆర్‌బీఐ.. బ్యాంకుల నుంచి వచ్చిన రద్దయిన నోట్ల లెక్కింపు కొనసాగుతూనే ఉందని వెల్లడించింది. జూన్ 30, 2017 వరకు రూ.15.28ట్రిలియన్ రద్దయిన నోట్లు వచ్చాయి. ఎప్పటి లోగా నోట్ల లెక్కింపు పూర్తవుతుందనే ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు ఆర్‌బీఐ నిరాకరించింది. మొత్తం 59 సోఫెస్టికేటెడ్ కరెన్సీ వెరిఫికేషన్ అండ్ ప్రాసెసింగ్(సీవీపీఎస్) యంత్రాలతో నోట్లు లెక్కిస్తున్నట్లు ఆర్‌బీఐ వెల్లడించింది.

అయితే.. ఏయే ప్రాంతాల్లో నోట్ల లెక్కింపు జరుగుందనే విషయాన్ని మాత్రం చెప్పేందుకు విముఖత వ్యక్తం చేసింది. ఎనిమిది సీవీపీఎస్ యంత్రాలతో బ్యాంకుల్లో నోట్ల లెక్కింపు జరుగుతుండగా.. ఏడు సీవీపీఎస్ యంత్రాలతో ఆర్‌బీఐ రీజనల్ కార్యాలయాల్లో నోట్ల లెక్కింపు జరుగుతోంది. 2016, నవంబర్ 8న రూ.500, రూ.1000 నోట్లను మోదీ సర్కారు రద్దు చేసిన విషయం తెలిసిందే. 2016-17 వార్షిక నివేదిక ప్రకారం రూ.15.28లక్షల కోట్ల రద్దయిన నోట్లు తిరిగి బ్యాంకులకు వచ్చి చేరాయి. నోట్ల రద్దు చేసే సమయానికి 1,716.5కోట్ల రూ.500నోట్లు చెలామణీలో ఉండగా.. 685.8కోట్ల వెయ్యి నోట్లు ఉన్నాయి.

ఇక ట్విటర్‌లో జీఎస్టీ సందేహాల నివృత్తి

ఇదిలావుండగా, కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అమలు చేసినప్పటినుంచి పన్ను చెల్లింపుదారులు, చిన్న వ్యాపారులకు రిటర్నులు ఎలా దాఖలు చేయాలనే విషయంలో అనేక సందేహాలు ఇప్పటికీ ఉన్నాయి. సామాజిక మాధ్యమమైన ట్విటర్ ద్వారా జీఎస్టీకి సంబంధిచిన సందేహాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ఆర్థిక శాఖ నూతన పద్ధతిని ఆవిష్కరించింది. దీనికి గాను ఆర్థిక శాఖలోకి ఎనిమిది మంది అసిస్టెంట్ కమిషనర్లను నియమించినట్లు ఆర్థిక శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జీఎస్టీకి సంబంధించి ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నా ట్విటర్ లేదా ఈమెయిల్ ద్వారా ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన వారి సందేహాలను నివృత్తి చేయడమే వీరి ప్రధాన బాధ్యత. వీరిలో రాజ్ కరణ్ అగర్వాల్, రజినీ శర్మ, రౌనక్ జమీల్ అన్సారీ, శాంతను, బుల్లో మము, హీరాలాల్, మనీష్ చౌదరి, అనిష్కా అగర్వాల్ ఈ జాబితాలో ఉన్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వస్తు సేవల పన్నుకు సంబంధించి ఎన్నో సందేహాలను అడుగుతున్న నేపథ్యంలో ఎనిమిది మంది అసిస్టెంట్ కమిషనర్లతో నూతన పద్ధతిని ఆవిష్కరించినట్లు ఆర్థిక శాఖకు చెందిన ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) 2017, జులై 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే.




హ్యుందాయ్ డిజిటల్ అనుభూతి



న్యూఢిల్లీ: న్యూఢిల్లీలో జరుగుతున్న వాహన ప్రదర్శనలో హ్యుందాయ్ పెవీలియన్ అందరినీ ఆకర్షిస్తోంది. ఇండియాలో తొలిసారిగా అందుబాటులోకి వచ్చిన గిలా సెల్ఫీతో పాటు హ్యుందాయ్ ఏర్పాటు చేసిన వర్చువల్ రియాలిటీతో పాటు ఐదు విధాలైన వినూత్న అనుభూతులను దగ్గర చేశామని సంస్థ సీనియర్ జనరల్ మేనేజర్ పునీత్ ఆనంద్ వెల్లడించారు. ఓ ఇన్నోవేటివ్ బ్రాండ్‌గా తమ పెవీలియన్‌ను డిజిటలైజ్ చేశామని, బీసీసీఐ, ఫిఫాతో భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేశామని ఇక్కడికి వచ్చిన వారు మరపురాని అనుభూతులతో తిరిగి వెళుతున్నారని చెప్పారు.

సాంకేతికతతో పెరిగే దిగుబడి




హైదరాబాద్: రైతులు తమకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడటం ద్వారా మరింత మెరుగైన దిగుబడిని అందుకోవచ్చని నిపుణులు సూచించారు. హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్శిటీ, సీఐఐ ఆధ్వర్యంలో అగ్రిటెక్ సౌత్ 2018 సదస్సు జరుగగా, పలువురు వక్తలు రైతులకు విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారు. వ్యవసాయ రంగంతో సంబంధమున్న పలువురు నిపుణులు సదస్సులో పాల్గొన్నారు. వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు, యునైటెడ్ ఫార్మర్స్ ఎంపవర్‌మెంట్ సృష్టికర్త నూకల నరేష్ రెడ్డి, మహారాష్ట్రకు చెందిన షేట్కారీ సంఘటన్ సభ్యుడు గున్వంత్ పాటిల్, బీహార్ ప్రముఖ రైతు సుధాన్షు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి వైద్య పరికరాల ప్రదర్శన


హైదరాబాద్: హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 23 నుంచి మూడు రోజుల పాటు ఇండియాలోని అతిపెద్ద బీ2బీ మెడికల్ ఎక్విప్‌మెంట్ ట్రేడ్ పెయిర్ జరగనుంది. మెడెక్స్‌పర్ట్ బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ ప్రదర్శనలో సర్జికల్ కాటన్ నుంచి పెద్ద పెద్ద వైద్య పరికరాలను అందుబాటులో ఉంచనున్నట్లు కావేరీ హాస్పిటల్ జాయింట్ ఎండీ మెడెక్స్‌పర్ట్ ప్రమోటర్ డాక్టర్ మణివన్నన్ వెల్లడించారు. దాదాపు 5 వేల రకాలకు పైగా ఉత్పత్తులు ఇక్కడ ప్రదర్శనకు కొలువుదీరుతాయని అన్నారు. ఇదే తరహా ప్రదర్శనలు త్వరలోనే చెన్నై, ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, కోల్‌కతా, కొలంబోలోనూ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

1.5 కోట్ల మందికి చేరువైన 'మ్యూజికల్ డాట్ లై'



ముంబై: ప్రపంచంలోని అతిపెద్ద షార్ట వీడియో యాప్ మ్యూజికల్ డాట్ లై ఇండియాలో 1.5 కోట్ల మంది యూజర్లదరికి చేరింది. ప్రస్తుతం తమ యాప్‌లో రోజుకు 2.5 లక్షల వీడియలోలు అప్ లోడ్ షవుతున్నాయని బాలీవుడ్ సెలబ్రిటీలు శ్రద్ధా కపూర్, టైగర్ ష్రాఫ్, షాహిద్ కపూర్, దిశా పటానీ వంటి ఎంతో మంది తమ వీడియోలు అప్ లోడ్ చేస్తున్నారని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.


అడ్వెంచర్స్ బియాండ్ బారియర్స్‌తో ఫైర్‌ఫాక్స్ డీల్



హైదరాబాద్: దివ్యాంగులకు ప్రోత్సాహ, ఇచ్చేలా హైదరాబాద్, గచ్చిబౌలిలోని రాక్ క్లైంబింగ్ ప్రాంతంలో వారికి పోటీలు నిర్వహించేందుకు అడ్వెంచర్స్ బియాండ్ బారియర్స్ ఫౌండేషన్, ఫైర్‌ఫాక్స్ ఓ డీల్ కుదుర్చుకున్నాయి.


ఇందులో భాగంగా శరీర సౌష్టవం కలిగిన వ్యక్తులతో పాటుగా దివ్యాంగులకు ఎఫ్రీడే ఎబిలిటీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటివరకూ ఇదే తరహా కార్యక్రమాలను పూణె, ముంబై, గుర్‌గావ్, బెంగళూరుల్లో జరిపామని, ఈ భాగస్వామ్యం ద్వారా అందరికీ సాహసం అనే అంశాన్ని ప్రదర్శిస్తూ, దివ్యాంగుల చుట్టూ ఉన్న అపోహలను పోగొట్టడమే తమ లక్ష్యమని ఫైర్‌ఫాక్స్ బైక్స్ సీఈఓ ఆదిత్య ముంజాల్ వెల్లడించారు.

ప్రేమికుల దినోత్సవం కోసం కాలిఫోర్నియా వాల్‌నట్స్



హైదరాబాద్: ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం సందర్భంగా తమ మనసుకు నచ్చిన వారికి మరపురాని కానుకలు అందించేందుకు ప్రత్యేక ప్రొడక్టులను సిద్ధం చేసినట్టు వాల్ నట్స్ తెలిపింది. చాక్లెట్లు, పూలను బహుమతిగా ఇచ్చే బదులు గుండెకు మంచి చేసే వాల్‌నట్స్ బహుమతిగా ఎంపిక చేసుకోవాలని సూచించింది. ఆరోగ్యాన్ని కాపాడే వాల్‌నట్స్‌ను బహుమతిగా ఇవ్వడం వల్ల నచ్చినవారి పట్ల అంకితభావాన్ని చూపే వీలు కలుగుతుందని వెల్లడించింది.

కజారియా ప్రచారకర్తగా అక్షయ్ కుమార్



హైదరాబాద్: దేశవ్యాప్తంగా సిరామిక్ టైల్స్‌ను మార్కెటింగ్ చేస్తున్న కజారియా, బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్‌ను తమ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. మేకిన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా తమ లక్ష్యాలను చేరుకునే క్రమంలో అక్షయ్ ప్రచారం ఎంతో ఉపకరిస్తుందని ఈ సందర్భంగా సంస్థ సంయుక్త మేనేజి,గ్ డైరెక్టర్ రిషి కజారియా వెల్లడించారు. వచ్చే ఐదేళ్లలో రెండంకెల వృద్ధి రేటును నమోదు చేయడమే లక్ష్యంగా సంస్థ అభివృద్ధి ప్రణాళికలకు రూపకల్పన చేసినట్టు ఆయన తెలిపారు.

ఆటోషోలో అలరిస్తున్న రేస్‌మో

న్యూఢిల్లీ: టాటామోటార్స్‌కు చెందిన స్పోర్ట్స్ కార్ రేస్‌మో ఆటో ఎక్స్‌పో 2018లో వాహన ప్రియులను ఆకర్షిస్తోంది. 2017 జెనీవా ఆటోషోలో తొలిసారి దీనిని ప్రదర్శించారు. కానీ, 2018 ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శిస్తున్న రేస్‌మో 003 మోడల్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఇది పూర్తిగా ఎలక్ట్రిక్ కారు..! అత్యంత ఆకర్షణీయంగా ఉన్న రేస్‌మో రెండు సీట్లు ఉన్న స్పోర్ట్స్ కారు. దీని పొడవు 4మీటర్లు(3835ఎంఎం). ఈ కారులో ఇంజిన్ వెనుకవైపు ఉంటుంది. పెట్రోల్ వేరియంట్‌లో 1.2లీటర్ టర్బో ఛార్జ్‌డ్ రెవట్రన్ అల్యూమినియం ఇంజిన్‌ను పెడల్ షిఫ్ట్‌తో అమర్చారు. ఈ కారు 210 ఎన్‌ఎం టార్క్ వద్ద 186 బీహెచ్‌పీ శక్తిని విడుదల చేస్తుంది. కేవలం 6సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ కారుకు ప్రత్యేకమైన బాడీని అమర్చారు. మల్టీమెటీరియల్ శాండ్‌విచ్ స్ట్రక్చర్‌లో దీనిని తయారు చేశారు.

తెలంగాణలో కేఈఎఫ్ ఇన్‌ఫ్రా పెట్టుబడులు



హైదరాబాద్: తెలంగాణలో నిర్మాణ, బిల్డింగ్ మెటీరియల్స్ రంగాల్లో తొలిసారిగా మాన్యుఫాక్చరింగ్ పార్కును ఏర్పాటు చేసేందుకు కేఈఎఫ్ ఇన్‌ఫ్రా ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీ రామారావు, తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు చేతులు కలిపాయి. ఆపై కేటీఆర్ మాట్లాడుతూ, రూ. 600 కోట్ల పెట్టుబడితే కేఈఎఫ్ ఏర్పాటు చేయనున్న ప్లాంటు ద్వారా 10 వేల మందికి ఉపాధి లనించనుందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో నిర్మాణ రంగం దూసుకెళుతోందని వ్యాఖ్యానించిన ఆయన, ఈ తరహా మానుఫాక్చరింగ్ ప్లాంటును తెలంగాణలో ప్రారంభించడం ఇదే తొలిసారని తెలిపారు. మొత్తం 250 ఎకరాల్లో ఇది ప్రారంభం కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఈఎఫ్ హోల్డింగ్స్ వ్యవస్థాపక చైర్మన్ ఫైజల్ కే కొట్టికోల్లోన్ తదితరులు పాల్గొన్నారు.

రాజస్థాన్‌లో బంగారు గని

న్యూఢిల్లీ: రాజస్థాన్ లో భారీ బంగారు నిక్షేపాలున్నాయని భూ భౌతిక శాస్త్రవేత్తలు గుర్తించారు. ఉపరితలానికి కేవలం 300 అడుగుల లోతులోనే ఇవి ఉన్నాయని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) అధికారులు స్పష్టం చేశారు. బన్ స్వారా, ఉదయ్ పూర్ నగరాల మధ్య ఇవి ఉన్నాయని, ఇతర ప్రాంతాల్లోనూ బంగారం నిక్షిప్తమై ఉందని జీఎస్ఐ డైరెక్టర్ జనరల్ ఎన్.కుటుంబరావు వెల్లడించారు. మొత్తం 11.84 కోట్ల టన్నుల మేరకు బంగారం నిల్వలు ఈ గనుల్లో ఉండి ఉండవచ్చని ఆయన అంచనా వేశారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న గనులను పరిశీలిస్తున్నామని, సికర్, నీమ్ కా థాన్ ప్రాంతాల్లో బంగారం గనులను అంచనా వేసే పనిలో ఉన్నామని అన్నారు. రాజ్ పురా - దరీబా పట్టణాల మధ్య 35 కోట్ల టన్నుల జింక్, సీసం ఉన్నట్టు కనుగొన్నామని, 8 కోట్ల టన్నుల రాగి నిల్వలను సైతం గుర్తించామని తెలిపారు.

మొండి బకాయిల కింద వేల కోట్ల రుణాలను రద్దు చేసిన ఎస్బీఐ

● ఎగవేతదారుల్లో పారిశ్రామికవేత్తలు, పలువురు ప్రముఖులు ● మొండిబకాయిలుగా సుమారు రూ.20,339 కోట్లు ● ఎస్బీఐ తో పాటు పలు బ్యాంకుల నుంచి తీసుకున్న 81,683 కోట్ల మొండి బకాయిలు రద్దు

న్యూఢిల్లీ: మొండి బకాయిల కింద వేల కోట్ల రూపాయల రుణాలను భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. కొంతమంది పారిశ్రామికవేత్తలతో పాటు పలువురు ప్రముఖులు ఎస్బీఐ నుంచి వేల కోట్ల రూపాయలను రుణాలుగా తీసుకున్నారు కానీ, తిరిగి చెల్లించలేదు. ఈ రుణాలను మొండి బకాయిలుగా పరిగణించిన ఎస్బీఐ వాటిని రద్దు చేసింది. సుమారు రూ.20,339 కోట్ల రుణాలను ఎగవేతదారులు చెల్లించలేదని బ్యాంకు రద్దు చేసింది కాగా, ఎస్బీఐ తో పాటు 2016-17 ఆర్థిక సంవత్సరంలో 81,683 కోట్ల మొండి బకాయిలను బ్యాంకులు రద్దు చేశాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.9,205 కోట్లు, బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.7346 కోట్లు, కెనరా బ్యాంక్ రూ.5,545 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.4348 కోట్ల బకాయిలను రద్దు చేశాయి.

గగనతలంలో త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

● తప్పిన ఎయిరిండియా-విస్తారా విమానాల ఢీ ● ఊపిరిపీల్చుకున్న ప్రయాణికులు ● పైలట్లు నిర్దేశిత ఎత్తును పాటించడంలో అయోమయం ● ఘటనపై దర్యాప్తు చేపట్టామన్న డీజీసీఏ అధికారి ● ఆ మూడు ఏ 320 విమానాలూ ఇక ఎగరవు: ఇండిగో ● ఇంజన్లలో లోపం ● ఎగిరేందుకు సురక్షితం కాదన్న ఈసా ● ఇంజన్లను మారుస్తామన్న ఇండిగో





న్యూఢిల్లీ: అధికారుల సమయస్ఫూర్తి, అప్రమత్తతతో ఈ నెల 7న గగనతలంలో ఎదురెదురుగా వస్తున్న రెండు విమానాల మధ్య పెను ప్రమాదం తృటిలో తప్పింది. గత బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ముంబై గగనతలంపై సంభవించిన ఈ ఘటన వివరాల్లోకెళితే, ఎయిరిండియాకి చెందిన ఎయిర్‌బస్ 'ఏ-319' విమానం ఏఐ 631 పేరుతో 27 వేల అడుగుల ఎత్తులో ముంబై నుంచి భోపాల్ వెళుతోంది. అదే సమయంలో విస్తారాకి చెందిన 'ఏ-320' నియో విమానం 152 మంది ప్రయాణికులతో యూకే 997 పేరుతో ఢిల్లీ నుంచి పూణే వెళుతోంది. 29 వేల అడుగుల ఎత్తులో ప్రయాణించాలని ఈ విమానానికి ఆదేశాలిచ్చారు. కానీ, యూకే 997 విమానం 27,100 అడుగుల ఎత్తుకు దిగింది. దాంతో ఈ రెండు విమానాల మధ్య తేడా ప్రమాదకరమైన రీతిలో 100 అడుగులకు తగ్గిపోయింది. ఆ సమయంలో ట్రాఫిక్ కొలిజన్ అవాయిడెన్స్ సిస్టమ్ (టీసీఏఎస్) రెండు విమానాలకు హెచ్చరికలు పంపింది. దాంతో పైలట్లు అప్రమత్తమై పెను ప్రమాదాన్ని తప్పించారు.

ఒకానొక సందర్భంలో, ఏఐ 631, యూకే 997 విమానాలు కేవలం వంద అడుగుల తేడాతో అభిముఖంగా, 2.8 కిలోమీటర్ల దూరంలో ప్రయాణిస్తున్నాయి. సెకన్ల తేడాలో అవి రెండూ ఢీకొనే ప్రమాదం తృటిలో తప్పింది. ఇటీవలి కాలంలో ఇది ఒకానొక అత్యంత ప్రమాదకరమైన సందర్భం అనే చెప్పాలి అని ఓ అధికారి అన్నారు. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ, నిజంగానే ఇదొక అత్యంత ప్రమాదకరమైన ఘటనే. మా సిబ్బంది నిబంధనలు, ఆదేశాలను కచ్చితంగా పాటించారు. కానీ, ఈ ఘటనకు కారణం.. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, విస్తారా పైలట్ల మధ్య నెలకొన్న అయోమయమే అని ఆయన సమర్థించుకున్నారు. కాగా, ఇదొక తృటిలో తప్పిన అత్యంత ప్రమాదకరమైన ఘటన అని, దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దర్యాప్తు చేపడుతోందని డీజీసీఏ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

కాగా, యూరోపియన్ ఏవియేషన్ సేఫ్టీ రెగ్యులేటర్ (ఈసా) నుంచి వచ్చిన సూచనలతో మూడు ఏ 320 విమానాల సేవలను నిలిపివేస్తున్నట్టు ఇండిగో వెల్లడించింది. ఈ విమానాల్లో ప్రాట్ అండ్ విట్నీ ఇంజన్లు పీడబ్ల్యూ 1100 ఇంజన్లను వినియోగించగా, వీటిల్లో లోపాలు ఉన్నాయని, ఎగిరేందుకు ఇవి సేఫ్ కాదని ఈసా పేర్కొంది. ఈ మేరకు వెంటనే విమానాలను నిలిపివేయాలని అత్యవసర సూచనలు చేయడంతో ఇండిగో వాటిని నిలిపింది. ఈ ఇంజన్లను తొలగించి, వాటిని సరికొత్త ఇంజన్ లతో మారుస్తామని తెలిపింది. ప్రాట్ అండ్ విట్నీ తయారు చేసిన కొన్ని ఇంజన్లలోనే లోపాలు తలెత్తాయని, వాటిల్లో మూడు ఇండియాలో, ఇండిగో తరఫున తిరుగుతున్నాయని, వాటిని రద్దు చేశామని డీజీసీఏ అధికారులు కూడా స్పష్టం చేశారు.

సీట్లు పెంచి ఉంటే టీడీపీ నోరు మెదిపి ఉండేదే కాదు



కర్నూలు,సూర్యప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-బీజేపీ మధ్య ఉన్న బంధం కేంద్ర బడ్జెట్ తర్వాత దాదాపు బీటలు వారే స్థితికి చేరుకుంది. బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం జరిగిందని, దానిని సరిదిద్దాల్సిందేనని టీడీపీ ఎంపీలు లోక్‌సభలో నిరసన తెలిపారు. రాష్ట్రానికి న్యాయం చేసే వరకు వెనక్కి తగ్గొద్దని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే వారిని ఆదేశించారు. దీంతో టీడీపీ-బీజేపీ నేతల మధ్య మాటల తూటాలు పేలాయి. తాము ఎంతో చేశామని రాష్ట్ర బీజేపీ నేతలు.. ఏమిచ్చారని టీడీపీ నేతల విమర్శలు, ప్రతివిమర్శలతో ఏపీ రాజకీయం వేడెక్కింది. ఇక టీడీపీ నేతలపైనా, ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపైనా విమర్శలు చేయడంలో బీజేపీలోని ఇతర నేతలతో పోలిస్తే ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముందున్నారు. చంద్రబాబు సహా ఏ ఒక్కరినీ ఆయన వదల్లేదు. ఆదివారం సూర్యబ్యూరోతో మాట్లాడుతూ టీడీపీ-బీజేపీ మధ్య మనస్పర్థలు రావ డానికి గల కారణాన్ని వివరించారు. అసెంబ్లీ సీట్ల పెంపు ప్రస్తుతం అయ్యే పని కాదని తెలియడమే టీడీపీ కోపానికి అసలుకారణమని వీర్రాజు వివరించారు. ప్రస్తుతం ఏపీలో 175 శాసనసభ సీట్లు ఉండగా, వాటిని 225కు పెంచాలని టీడీపీ డిమా ండ్ చేస్తోందని అన్నారు. అయితే ఈ విషయంలో కేంద్రం నుంచి ఎటువంటి హామీ రాలేదని, అవి పెంచనందుకే టీడీపీ నానాయాగీ చేస్తోందని ఆరోపించారు. మనసులో ఇది పెట్టుకుని బయటకు మాత్రం రాష్ట్రానికి అన్యాయం జరిగిందని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పవన్‌తో ఉండవల్లి భేటీ

- ఏపీ జేఏసీ ఏర్పాటు దిశగా చర్చలు
- కేంద్రం ఇచ్చిన నిధుల లెక్కలు తేల్చేందుకు జేఎఫ్‌సీ ఏర్పాటు
- పవన్‌తో కలసి పని చేసేందుకు సై అన్న ఉండవల్లి
- ఏపీకి ఇచ్చిన నిధుల్లో కేంద్ర, రాష్ట్రాల వాదాల్లో ఎవరిది సత్యం?
- అది తేల్చే పనిలో జేఎఫ్‌సీ ఏర్పాటుకు పవన్ నిర్ణయం




హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో మాజీ కాంగ్రెస్ నేత ఉండవల్లి అరుణ్ కుమార్ భేటీ అయ్యారు. పవన్ ఏర్పాటుచేయనున్న జేఎఫ్‌సీపై చర్చించారు. వీరి భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. విభజన హామీల సాధనకు జేఏసీని ఏర్పాటుచేస్తానన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చివరకు జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ(జేఎఫ్‌సీ)ని తెరమీదకు తీసుకువచ్చారు. దీనికి సంబంధించి ఇప్పటికే లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాశ్ నారాయణతో చర్చలు జరిపిన పవన్ తాజాగా ఉండవల్లి అరుణ్ కుమార్‌తో భేటీ అయ్యారు. ఇదిలావుంటే ఏపీకి నిధుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న లెక్కల్లో నిజానిజాలు తేల్చేందుకు జేఎఫ్‌సి కమిటీ పనిచేయనుంది. విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు చాలా నిధులు ఇచ్చామని మోదీ సర్కార్ చెబుతోంది. విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సినవేవీ ఇవ్వలేదని, చాలా నిధులు ఎక్కడినుంచి ఇచ్చారని రాష్ట్ర ప్రభుత్వం అంటోంది. దీంతో కేంద్రం నెరవేరుస్తున్న హామీలేంటి, అందుకోసం ఇచ్చిన నిధులు ఎన్ని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చు ఎంత, రాష్ట్ర ప్రభుత్వ వాదనలో నిజమెంత, అన్నదానిపై కూలంకశంగా అధ్యయనం చేయడానికి పవన్ శ్రీకారం చుట్టారు.

దేశంలో ఏ రాష్ట్రానికి ఇవ్వని నిధులను ఏపీకి ఇచ్చామని బీజేపీ నేతలు చెబుతున్నారు. అన్ని రాష్ట్రాలకు సాయం చేసినట్లే చేస్తున్నారు తప్ప.. కొత్తగా కానీ చట్టంలో పొందుపరిచిన సాయం కూడా చేయడం లేదని టీడీపీ నేతలు చెబుతున్నారు. పోలవరం ప్రాజెక్టు, వెనుకబడ్డ జిల్లాలకు ఇచ్చే నిధుల ఖర్చు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పెడుతున్నామని, కేంద్రం రహస్యంగా ఇచ్చిన నిధులేవీ లేవని రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ ఇస్తోంది. అయితే కేంద్రం ఇచ్చిన నిధులు ఎన్ని, ఖర్చు ఎంత, అనేదానిపై రాష్ట్ర ప్రభుత్వం వివరాలు ఇవ్వడం లేదని అటు బీజేపీ నేతలు, ఇటు విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు నిజానిజాల్ని బహిర్గతం చేయాలని పవన్ సంకల్పించారు. అందులో భాగంగానే జేఎఫ్‌సీ ఏర్పాటుచేయనున్నారు. ఈ జేఎఫ్‌సీలో ఆర్థికవేత్తలు, నిపుణులు, మాజీ పబ్లిక్ సర్వెంట్స్, విద్యావేత్తలు, స్కాలర్స్, సామాజికవేత్తలను భాగస్వాములుగా చేయాలని పవన్ భావిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా మేధావులంతా ఏకతాటిపైకి వచ్చి ఒక్కటై గొంతు వినిపిస్తే కేంద్రం దిగొస్తుందని భావిస్తున్నారు. ఇందులో భాగంగానే జేఏసీ ప్రతిపాదనను చేస్తూ, జేపీ, ఉండవల్లి సహకారం కోరారు. వాస్తవానికి ఉండవల్లిని కలవడం కోసం రాజమహేంద్రవరం వెళ్లడానికి పవన్ సిద్ధపడ్డారు.

అందుకే పవన్‌తో కలిసి పనిచేయాలనుకుంటున్నా-ఉండవల్లి

ఏపీ ప్రభుత్వం చేసిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత ఉండవల్లి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఉండవల్లి భేటీ అయ్యారు. సుమారు గంటపాటు జరిగిన ఈ భేటీలో పలు విషయాలపై నిశితంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉండవల్లి ఏ ప్రభుత్వం అబద్ధాలు చెప్పదు, నిజాలు దాస్తుందన్నారు. పవన్ కల్యాణ్ తనతో ఎలాంటి రాజకీయాలు మాట్లాడలేదనీ, సాధారణ వ్యక్తిలా తనతో పవన్ మాట్లాడారన్నారు. అందుకే ఆయనతో కలిసి పనిచేయాలనుకుంటున్నానని ఉండవల్లి స్పష్టం చేశారు. పవన్ తీసుకున్న టాస్క్ ప్రశంసనీయమని ఉండవల్లి ప్రశంసలు కురిపించారు. పవన్ చాలా మంది మేధావులతో మాట్లాడుతున్నారనీ, జేఏసీలో తనను చేర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. పవన్ ఇప్పుడే రాజకీయాలు ప్రారంభించారనిపిస్తోందని ఆయన అన్నారు. ఇప్పుడు ఏపీ ఎప్పుడూ లేనంత గడ్డు పరిస్థితుల్లో ఉందని, ప్రజలకు నిజాలు తెలియాల్సిన అవసరముందని ఉండవల్లి చెప్పుకొచ్చారు.

చర్చకు వచ్చిన అంశాలు ఇవే!



హైదరాబాద్: విభజన హామీల సాధనకు జేఏసీ ఏర్పాటు చేస్తానన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్.. జాయింట్ ఫ్యాక్ట్స్ ఫైండింగ్ కమిటీని తెరమీదకు తేనున్నారు. ఇప్పటికే లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాష్ నారాయణతో చర్చలు జరిపన పవన్ ఇవాళ ఉండవల్లి అరుణ్ కుమార్‌తో భేటీ కానున్నారు. హైదరాబాద్‌లో జరగనున్న ఈ భేటీకి విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లో నిజానిజాలు తేల్చేందుకు ఈ కమిటీ పనిచేయనుంది. విభజనతో నష్టపోయిన ఏపీకు చాలా నిధులు ఇచ్చామని మోదీ ప్రభుత్వం చెబుతోంది. విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సినవి ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీంతో కేంద్రం నెరవేరుస్తున్న హామీలు ఏంటి? ఇచ్చిన నిధులు ఎంత? రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చు ఎంత? రాష్ట్ర ప్రభుత్వ వాదనలో నిజమెంత? అన్నదానిపై కూలంకషంగా అధ్యయనం చేయడానికి పవన్ శ్రీకారం చుట్టారు.

ఏపీలో హైకోర్టు ఏర్పాటు చేయాలి
సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ



విజయవాడ,సూర్యబ్యూరో: ఏపీలో ట్రిబ్యునల్స్, హైకోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ఆదివారం బెజవాడ బార్ అసోసియేషన్ 111వ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు జడ్జీలు జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ ఎన్వీ రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ రమణ మాట్లాడుతూ న్యాయవాదులకు సామాజిక స్పృహ అవసరమని అన్నారు. కేసుల విషయంలో గ్రామీణులకు న్యాయవాదులు అండగా ఉండాలని, తెలుగులో న్యాయపరిపాలన జరగాలని అన్నారు. మరో న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గోగోయ్ మాట్లాడుతూ కోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరగాలని అన్నారు. సామాజిక వివాదాలు తలెత్తినప్పుడు బార్ అసోసియేషన్ పాత్ర కీలకమని, జడ్జిలు సమాజ నిర్మాతలుగా ఉండాలని జస్టిస్ రంజన్ అన్నారు.

శ్రీవారి దర్శనానికి రేషన్ విధానం అమలు
రద్దీ నియంత్రణ కోసం టీటీడీ చర్యలు




తిరుమల, సూర్యబ్యూరో: కోరుకున్నన్నిసార్లు తిరుమల శ్రీవారిని దర్శించుకునే అవకాశం రాబోయే రోజుల్లో సాధ్యం కాకపోవచ్చు. శ్రీనివాసుడి దర్శనానికి రేషన్ విధానాన్ని అమలులోకి తీసుకురా బోతున్నారు. దేవదాయ మంత్రి మాణిక్యాలరావు నోటి వెంట ఇటీవల ఈ ప్రస్తావన వచ్చింది. ప్రభుత్వం నుంచి కూడా సానుకూల స్పందన ఉండడంతో తొలుత ప్రయోగాత్మకంగా దీనిని అమలు చేయబోతున్నారు. దర్శనాలను క్రమబద్ధీకరిస్తే తప్ప భక్తులకు సంతృప్తికర దర్శనం చేయించలేమనే ఆలోచనతో టీటీడీ అధికారులు రేషన్ విధానానికి రూపకల్పన చేస్తున్నారు. కొత్తవిధానం ప్రకారం విచక్షణ కోటాలో దర్శనం టికెట్లను పొందేవారు నెలకు ఒక్కసారికి మించి దర్శనానికి వచ్చే వీలు ఉండదు. జేఈవో కార్యాలయంలో జారీ చేసే బ్రేక్‌దర్శనం టికెట్లు సహా అన్ని దర్శనాలకూ ఇది వర్తిస్తుంది.

భూగర్భం అడుగంటుతోంది

- రాష్ట్రంలో నీటిమట్టం లోతుకు
- నిరంతర విద్యుత్‌తో తోడేస్తున్న నీరు
- ఇప్పటికే ఆగి..ఆగి పోస్తున్న బోర్లు
- వేసవిలో అత్తెసరు నీరు
- భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః సుబ్బి పెళ్లి..లచ్చి చావుకొచ్చిందన చందగా పరిస్థితి మారింది. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తుండడంతో తెలంగాణ వ్యాప్తంగా భూగర్భజలాలు ప్రమాదకర గంటికలు మోగిస్తున్నాయి. వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు పథకంతో రాష్ట్ర వ్యాప్తంగా పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. దీంతో బోరుబావుల్లోంచి నీటిని అదేపనిగా తోడేస్తుండడం.. రాష్ట్రవ్యాప్తంగా తక్కువ వర్షపాతం నమోదు కావడంతో ఈ సమస్య ఏర్పడిందని అధికారులు విశ్లేషిస్తున్నారు. మున్ముందు నీటి మట్టం మరింతగా పడిపోతుందని హెచ్చరిస్తున్నారు. గత డిసెంబరులో సరాసరి భూగర్భ నీటిమట్టం 9.18 మీటర్లు ఉండగా, ఈ ఏడాది జనవరి నాటికి అది 10.04 మీటర్ల మేరకు పడిపోయింది. వచ్చే రోజుల్లో ఈ నీటిమట్టం మరింత పడిపోయే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. 2017లో సాధారణ వర్షపాతం 852 మిల్లీమీటర్లు కాగా 776 మి.మీ వర్షపాతమే నమోదైంది. అంటే.. సాధారణం కంటే 9 శాతం వర్షాలు తక్కువగా కురిశాయి. దీంతో భూగర్భ నీటిమట్టం పెరగడానికి అవకాశం లేకుండా పోయిందని అధికారులు వివరిస్తున్నారు. గత ఏడాది జనవరిలో రాష్ట్రంలో సరాసరి భూగర్భ నీటి మట్టం 9.36 మీటర్లు ఉండగా, ఈ ఏడాది జనవరిలో అది 10.04 మీటర్లకు పడిపో యింది. అంటే.. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం 0.68 మీటర్ల మేర భూగర్భ నీటి మట్టం తగ్గింది. గత ఏడాది రంగారెడ్డి జిల్లాలో గత ఏడాది జనవరిలో భూగర్భ జలమట్టం 7.92 మీటర్లుగా నమోదవ్వగా.. ఈ జనవరిలో 10.97 మీటర్ల లోతుకు పడిపోయింది.

కాంగ్రెస్‌పై మోడీ అసత్యాలు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్‌: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆస్కార్‌కి మించిన నటుడని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మోదీ లోక్ సభలో స్పృహ లేకుండా కాంగ్రెస్‌ని ఉద్దేశించి అసత్యంగా మాట్లాడారని అన్నారు. ఏపీకి చెందిన మాజీ ముఖ్యమంత్రులను కాంగ్రెస్ పార్టీ అవమానించిందనే విషయం శుద్ధ అబద్ధమన్నారు. మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య మీద మోదీ అపారమైన జాలి, కరుణ చూపించిందనందుకు ధన్యవాదాలు అని అన్నారు. అంజయ్యని కాంగ్రెస్ చాలా అవమానించిందని మోదీ చెబుతున్నారని, లక్ష రూపాయల సూట్, కళ్ల అద్దాలు పెట్టుకుని అంజయ్య ఎప్పుడూ లేరని అన్నారు. అంజయ్య మామూలు కూలీగా, సామాన్యుడిగా బ్రతికేవారని అన్నారు. అంజయ్య 1957 నుంచి చనిపోయేంత వరకు కాంగ్రెస్‌లోనే ఉన్నారని చెప్పారు. ఆయనకి కుల బలం లేదని, కానీ ప్రజాబలం ఉందని వ్యాఖ్యానించారు. అంజయ్య చనిపోయాక కూడా ఆయనను కాంగ్రెస్ పార్టీ గౌరవించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంజయ్యకి ఇన్ని చేసినా ఎస్సీ అయిన అంజయ్యని అవమానించారని మోదీ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

మొదటి పేజీ తరువాయి

యూరి అంతటి భీకర పోరు



చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. తొమ్మిది మంది గాయపడ్డారని, స్థావరం లోపలి నుండే కనీసం ఇద్దరు ముగ్గురు ఉగ్రవాదులు కాల్పులు కొనసాగిస్తున్నారని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాదులు క్యాంపు వెనుక వైపు నుండి ప్రవేశించినట్లు, దీనిని జైషే మహ్మద్ ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడిగా భావిస్తున్నట్లు తెలిపాయి. క్షతగాత్రుల్లో మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. వారిలో జూనియర్ ఆర్మీ అధికారి కుమార్తె కూడా ఉంది. జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ శనివారం సాయంత్రం జమ్మూలోని మిలిటరీ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలను సమీక్షించడం కోసం ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ ఆదివారం ఉదయం జమ్మూ చేరుకున్నారు. ప్రస్తుతం జమ్మూలో హై అలెర్ట్ కొనసాగుతోంది. మరో వైపు సంజువాన్ ఆర్మీ క్యాంపునకు సమీపంలోని స్కూళ్లను మూసివేశారు. ప్రస్తుతం గాలింపు ఆపరేషన్లు కొనసాగిస్తున్న భారత జవాన్లు విజయవంతంగా పని పూర్తి చేస్తారని కేంద్ర హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో సైనికాధికారుల కుటుంబాలపై దాడి జరిపిన ఉగ్రవాదుల వెనుక హిజ్బుల్ ముజాహిదీన్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్, జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ఉన్నారని నిఘా వర్గాలు తేల్చాయి. శనివారం తెల్లవారు జాము నుంచి జరుగుతున్న ఎన్‌కౌంటర్ ఆదివారం ఉదయం వరకూ కొనసాగింది. మొత్తం ముగ్గురు ఉగ్రవాదులు పాకిస్థాన్‌లో శిక్షణ పొంది ఇక్కడికి వచ్చారని, వారు రావడానికి ముందు సలాఉద్దీన్, మసూద్ అజర్ మాట్లాడుకున్నారని కూడా నిఘా వర్గాలు పసిగట్టారు. ముజఫరాబాద్‌లో రెండు గ్రూపులూ కలసి ఓ టెర్రరిస్టు క్యాంపును నిర్వహించి, ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి పంపారని వెల్లడించాయి. వారు ఏకే-47 తుపాకులు, ఇతర ఆయుధాలు తీసుకుని వచ్చారని, ఎన్‌కౌంటర్ అనంతరం ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. వారి వద్ద లభించిన వస్తువులను పరిశీలించిన తరువాత వారు జైషే మొహమ్మద్‌కు చెందిన వారని ఖరారైందని తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు మరణించగా, మరి 9 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని రక్షణ శాఖ ప్రజా సంబంధాల అధికారి ఒకరు వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

కూలిన విమానం

అర్గునోవ్ గ్రామం సమీపంలో కూలిపోయినట్లు అధికారులు భావిస్తున్నారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం సిగ్నల్స్ రాడార్‌కు చిక్కలేదని తెలుస్తోంది. మాస్కోకు వాయవ్యంగా ఉన్న అర్గునోవ్ సమీపంలో విమానం కూలి ఉంటుందని సహాయక బృందాలు అక్కడికి చేరుకుని గాలింపు ప్రారంభించాయి. 65 మంది ప్రయాణికులు ఉండగా, ఆరుగురు సరటోవ్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది విమానంలో ఉన్నారు. ఈ విమానం ఓరస్క్ నగరానికి వెళ్లాల్సి ఉంది. అధికారులు కూడా ప్రమాదం జరిగిన విషయాన్ని ధ్రువీకరించారు. రష్యా ప్రభుత్వం ఈ ఘటనపై క్రిమినల్ దర్యాప్తు ప్రారంభించింది. ప్రమాదానికి గురైన ఏఎన్148 రకం విమానం కొత్తదే. దీనిని సర్వీసులోకి తీసుకొని కేవలం ఎనిమిదేళ్లే అవుతోందని ఎయిర్‌లైన్స్ సంస్థ తెలిపింది. దీనిని అంతర్జాతీయ సర్వీసులకు కూడా నడిపారు. దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఘటనలో మృతులకు సంతాపం తెలిపారు. రష్యా ట్రాన్స్‌పోర్టు మంత్రి మాక్సిమ్ సొకలోవ్ ఘటన స్థలానికి బయలుదేరారు. మొత్తం 71 మంది మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు.

ఇసుక తిన్నెల్లో నారాయణుడు



చెప్పారు. మోడీ మాట్లాడుతున్నంత సేపు ఒపెరా హౌస్ అంతా మోడీ.. మోడీ.. మోడీ నినాదాలతో హోరెత్తిపోయింది.

భారతదేశం నిరాశావాద దశను అధిగమించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నాలుగు రోజుల పశ్చిమాసియా దేశాల పర్యటనలో భాగంగా ఆయన ఆదివారం దుబాయి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి భారత సంతతి ప్రజలను ఆయన కలిశారు. 2015 ఆగస్టు తరువాత దుబాయికి వెళ్లడం మోడీకి ఇది రెండోసారి. తొలుత అబూ ధాబీలోని వాహత్ అల్ కరామాలోని యూఏఈ అమరవీరులకు ఆయన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ మొట్టమొదటి హిందూ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అటు తరువాత భారత్‌లో తమ ప్రభుత్వం తీసుకున్న పలు కీలక అంశాలపై ఆయన మాట్లాడారు. ప్రజల కలలన్నింటినీ సాకారం చేసే దిశగా మాట ఇస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. 70 ఏళ్లుగా దేశంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కొన్ని సంస్కరణలను తీసుకొచ్చినప్పుడు సహజంగానే కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతాయని ఆయన అన్నారు. దీర్ఘకాల ప్రయోజనాలే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. 70 ఏళ్లుగా నెరవేరని వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) చట్టం కల ఇన్నాళ్లకు సాకారమయిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం తీసుకున్న పెద్ద నోట్ల చలామణీ రద్దు నిర్ణయం వెనుక తన ఉద్దేశాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని ఆయన చెప్పారు. మరింత కష్టపడి 21వ శతాబ్దాన్ని ఆసియా శతాబ్దంగా మార్చాలని ఆయన పిలుపు ఇచ్చారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, మరింత సరళమైన వ్యాపార నిర్వహణ పరంగా భారత్ మాదిరిగా మరే దేశమూ గణనీయమైన పురోగతి సాధించలేదని ప్రధాని మోదీ చెప్పారు. అబూ ధాబీలో నిర్మించనున్న భారత దేవాలయం బంధాలకు వారధి వంటిదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. దశాబ్దాల తరువాత భారత్ మళ్లీ గల్ఫ్ దేశాలతో పటిష్ఠ బంధాన్ని ఏర్పరచుకుందని ఆయన చెప్పారు. కాగా, శనివారం అబూ ధాబీ యువరాజు మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరూ ఐదు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



టీడీపీతో అన్యాయమే



పాదయాత్ర కొనసాగుతుండగా వృద్ధులు, మహిళలు అప్యాయంగా పలకరిస్తూ జననేత ముందుకు సాగారు. కొత్తపాలెం, తుర్పుగడ్డ దొన క్రాస్ మీదుగా వైఎస్ జగన్ పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి భరోసానిస్తూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 85వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. వైఎస్ జగన్ పాదయాత్ర నెల్లూరు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ మేరకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం పాదయాత్ర షెడ్యూల్‌ను విడుదల చేశారు. సోమవారం ఉదయం 8 గంటలకు ఉదయగిరి నియోజకవర్గం కలిగిరి మండలం అనంతాపురం శివారు నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు. అక్కడి నుంచి సిద్దన కొండూరు, సిద్దన కొండూరు హరిజనవాడ మీదుగా పారికోటకు పాదయాత్ర చేరుకుంటుంది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భోజన విరామం తీసుకుంటారు. మధ్యాహ్నం 2.45 గంటలకు పాదయాత్ర తిరిగి ప్రారంభమౌతుంది. అయ్యపు రెడ్డి పాలెం మీదుగా పెద్ద కొండూరుకు పాదయాత్ర చేరుకుంటుంది. వైఎస్ జగన్ రాత్రి అక్కడే బసచేస్తారు. దారిపొడవునా జననేతకు ప్రజలు పెద్ద ఎత్తునా స్వాగతం పలుకుతున్నారు.

వినూత్నంగా బడ్జెట్



అంచనాలకు మధ్య పది పదిహేను శాతం మేర తేడా ఉందని ఆర్థిక శాఖ ప్రాథమికంగా గుర్తించింది. వాస్తవానికి అన్ని శాఖలు సమర్పించిన ప్రతిపాదనల ఆధారంగా నిర్వహణ పద్దును తయారు చేస్తారు. ఆయా శాఖల పరిధిలో ఉన్న ఉద్యోగుల జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులపై కచ్చితమైన అంచనాలు వేయకపోతుండడంతో ప్రతిపాదనల తయారీ తూతూమంత్రంగా సాగుతోంది. ప్రధానంగా యూనివర్సిటీలు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల వివరాలేవీ ప్రభుత్వం వద్ద అందుబాటులో లేవు. ఆయా సంస్థలు ఇచ్చే అంచనాల ఆధారంగానే నిధులు ఇస్తున్నారు. నిక్కచ్చిగా ఖర్చు లెక్కతీసిన సందర్భాలు లేవు. తాజాగా ఈ ఆనవాయితీకి అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర సీఎం నిర్ణయించారు. సీఎం ఆదేశంతో రాష్ట్రంలోని ప్రతి శాఖ, విభాగం పరిధిలోని ప్రతి ఉద్యోగి జీతభత్యాలు, బ్యాంకు ఖాతాల వివరాలను సేకరిస్తోంది. వీరితో పాటు రిటైర్డ్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, తాత్కాలిక ఉద్యోగుల జాబితాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని అన్ని శాఖలు, విభాగాలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో పనిచేస్తున్న మొత్తం ప్రభుత్వోద్యోగులకు చెల్లించే జీతభత్యాలు, పెన్షనర్లకు చేసే చెల్లింపులు కచ్చితంగా తేలనున్నాయి. ఉదాహరణకు పంచాయితీరాజ్ రహదారుల మెయింటెనెన్స్‌కు అంచనాలతో కూడిన నివేదిక ఆధారంగా కేటాయింపులు నెరిపేవారు. అయితే ఈ ఏడాది బడ్జెట్‌లో రహదారుల నిర్వహణకు సైతం ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయిస్తున్నారు.

ఆస్తులు, బకాయిలపైనా ఆరా....

ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిని ప్రభుత్వం విశ్లేషిస్తోంది. వాస్తవంగా ఎంతమేర పని జరిగింది, ఎంత మేర బిల్లులు చెల్లించాల్సి ఉందన్న వివరాలు ఆరా తీస్తోంది. దీనివల్ల ఏయే విభాగానికి, ఏయే పనులకు ఎంత మేర బకాయి ఉన్నదీ పూర్తిగా వెల్లడికానుంది. ఇక ఆదాయం, ఖర్చుల వివరాలే కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల ఆస్తుల వివరాలనూ బడ్జెట్‌లో పొందుపరచాలని ప్రభుత్వం యోచిస్తోంది. గత బడ్జెట్లో కేటాయించిన నిధులతో చేపట్టిన పనులు ఏయే స్థాయిలో ఉన్నాయో కూడా వివరించాలని భావిస్తోంది.

భద్రతకు కేంద్ర అగ్రతాంబూలం

ప్రయోగాత్మకంగా వంద రైళ్లలో సీసీ కెమెరాలు

(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. ఇటీవల బడ్జెట్‌లో ప్రయాణికుల భద్రత, మహిళా సంరక్షణకు అగ్రతాంబూలం వేయడానికి సంకల్పించిన ప్రధాన మంత్రి మోదీ ప్రభుత్వం తాజాగా దేశ వ్యాప్తంగా 11 వేల రైళ్లలో 12 లక్షల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికోసం అవసరమైన నిధులు గత బడ్జెట్‌లో విడుదల చేయగా ఈ బడ్జెట్‌లో దాదావు రూ. 100 కోట్లు విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర?యించినట్లు అధికారులు చెవు తున్నారు. దీంతో నవ్యాంధ్ర రాజధాని అమరావతికి తలమానికంగా వున్న విజయవాడ రైల్వే డివిజన్‌లో సుమారు 100 రైళ్లలో ప్రయోగాత్మకంగా వెయ్యి నుంచి 15 వేలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సన్నద్ధ మైనట్లు అధికార వర్గాల సమాచారం. ప్రధా నంగా విజయవాడ డివిజన్ పరిధిలో 161 రైల్వే స్టేషన్లు వున్నాయి. త్వరలో మరో కొత్త స్టేషన్ అవతరించనుంది. దీనిపై నెలరోజుల్లో అధికారికంగా ప్రకటన విడుదల చేయను న్నారు. ఇలా రోజుకు డివిజన్ నుంచి 281 రైళ్లు వివిధ ప్రాంతాలకు నడువు తున్నారు. వీటి ద్వారా రోజుకు దాదావు 1.30 లక్షల నుంచి రద్దీ, వారాంతవు రోజుల్లో అయితే మరో 30 వేల మంది ఎక్కువగా ప్రయాణిస్తారు. ప్రయాణీకుల భద్రతే ముఖ్యం ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేయదా నికి కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. తొలి దశలో ఇప్పటికే 395 రైళ్లు 50 రైల్వే స్టేషన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన విషయం విదితమే. రెండవ దశలో 11 వేల రైళ్లలో 12 లక్షల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి నిర్ణయించిన దరిమిలా విజయవాడ డివిజన్ పరిధిలో 100 రైళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు కానున్నాయి. తద్వారా మహిళలు, వద్దులు వున్న బోగీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా, చైన్ స్నాచింగ్, ఈవ్‌టీజింగ్, వంటి ఘటన లకు పాల్పడినా వెంటనే సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైపోతుంది. పోకిరీలు, అల్లర్లకు పాల్పడే వారికి రైళ్లలో ముకుతాడు పడనుంది. దీనివల్ల మహిళలు రైళ్లలో ఒంటరిగా వెళ్లినా భద్రతకు ఎలాంటి ఢోకా లేకుండా వుంటుంది.

పర్యాటక రంగంలో ఖమ్మం జిల్లా పరుగులు

- మంత్రులు హరీష్‌రావు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఖమ్మంలో ట్యాంక్ బండ్ ప్రారంభానికి 5కె రన్
- సర్దార్‌పటేల్‌స్టేడియం నుంచి ట్యాంకు బండ్ వరకు రన్
- సినీ తళుకులు- హాజరైన శ్రీకాంత్, శివాజిరాజా,హేమా
- ఉదయం రన్ సాయంత్రం ట్యాంకు బండ్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రులు






(సూర్యబ్యూరో-ఖమ్మం) : పర్యాటక రంగంలో ఖమ్మంజిల్లాను పరుగులు పెట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర భారీ నీటిపారదల శాఖమంత్రి తన్నీర్‌హరీష్‌రావు రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావులు అన్నారు. ఉదయం పూట రన్‌ను మంత్రి తుమ్మల ప్రారంభించగా సాయంత్రం హరీష్‌రావు ట్యాంక్‌బండ్‌ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా మీషన్ కాకతీయ వల్ల రాష్ట్రంలో జరుగు తున్న అభివద్ధి గ్రౌండ్ వాటర్‌పెరుగుదల గురించి మంత్రి హరీష్‌రావు వివరించారు. మూడు విడతలుగా రాష్ట్రంలో నాలుగువేల చెఱువులను అభివృద్ధిచేసినట్లు ఆయన తెలిపారు. ఖమ్మంలో 23 కోట్ల రూపాయాల నిధులతో సుందరంగా నిర్మించిన లకారం చెరువు ప్రారంభ సందర్బంగా ఆధివారం ఖమ్మంలో నిర్వహించిన 5కె రన్‌ను ప్రారంభించి అనంతరం ముగింపు సందర్బంగా లకారం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఖమ్మంజిల్లాలో లకారంతో పాటు నేలకొండపల్లిలోని విరాట్‌రాజ్ గద్దె ఇతర చారిత్రిక కట్టడాలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పర్యాటక రంగంలో జిల్లాను ముందు వరసలో నిలబెడతామన్నారు. పాలేరు రిజర్వాయర్, వైరా రిజర్వాయర్‌లను కూడా పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. లకారంను అభివృద్ధి చేసేందుకు తాను ఎప్పటి నుంచే కలలు కని మొదలు పెట్టిన దాన్ని శాసనసభ్యుడు అజయ్‌కుమార్ ఆధ్యర్యంలో పూర్తికావటం సంతోషకర మన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ లకారం చెరును అందంగా తీర్చి దిద్దటం ఎంతో గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకంలో భాగంగా అనేక చెరువులను నింపటంతో పాటు గ్రౌండ్ వాటర్ పెరిగేందుకు ఉపయోగపడిందన్నారు. జిల్లా కలెక్టర్ లోకేశ్‌కమార్ మాట్లాడుతూ లకారం చెరువును అనతి కాలంలోనే ఇంత అందంగా అభివృద్ధి చేసి ఇవ్వటం అభినందనీయమన్నారు. కార్యక్రమానికి స్దానిక శాసన సభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం జడ్పీచైర్‌పర్సన్ గడిపల్లి కవిత, మేయర్ పాపాలాల్, కమీషనర్ సంధిఫ్‌కుమార్ ఝా తానా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సినీ కళాకారులు పాల్గొనటం ఆదనపు ఆకర్షణ నిలిచింది. వారి పాటలు ఆటలు అహుతులను అలరింప జేశాయి. ఖమ్మంకు ఇంత అంద తీసుకుని వచ్చిన నిర్వహకులను పలువురు కళాకారులు అభినందించారు. హిరో శ్రీకాంత్, మా అధ్యక్షులు శివాజిరాజా, శ్రీనివాసరెడ్డి , హేమా ఇతర కళాకారులు పాల్గొన్నారు. తొలుత సర్దార్ పటేల్ స్టేడియం నుంచి ప్రారంభమైన 5కె రన్ ఇల్లెంద్ క్రాస్ రోడ్, జిల్లా కోర్టు, మమతా రోడుల మీదగా ట్యాంక్ బండ్‌కు చేరుకుంది. రన్‌లో పాల్గొన్న వారందరు తెల్లటి టీషర్టులను ధరించి పాల్గొన్నారు. దారి పోడువున వారికి వివిధ పాఠశాలల విద్యార్దులు స్వాగతం పలికారు. రన్ ముందు భాగంలో ఎలక్ట్రిక్ వాహనంపై మంత్రి తమ్మల, ఎంపి శ్రీనివాసరెడ్డి, జిల్లాకలెక్టర్ లోకోశ్‌కుమార్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , జడ్పీచైర్‌పర్సన్ గడిపల్లి కవిత, ఖమ్మం కార్పొరేషన్ మేయర్ డాక్టర్ పాపాలాల్ తదితరులు పాల్గొని వారిని అనుసరించారు. పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

దూర విద్యా పితామహుడు గడ్డం రాంరెడ్డి

- ప్రభుత్వం దూర విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తుంది
- సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్
- సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ పోస్టర్ ఆవిష్కరణ
- రాష్ట్ర హోం శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి



కరీంనగర్-సూర్యప్రప్రతినిధి : దూర విద్యా పితామహుడు, గొప్ప విద్యావేత్త మేధావి గడ్డం రాంరెడ్డి అని రాష్ట్ర హోంశాఖ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం ఎస్ఆర్ ఆర్ కాలేజి ఏర్పాటు చేసిన కీ,శే ఆచార్య గడ్డం రాంరెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర ఆర్థిక పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటెల రాజేందర్‌తో కలిసి మంత్రి నాయిని నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతు దూర విద్యా ద్వారా సామాన్యునికి సౌయితం చదువుకునే అవకాశం కల్పించిన గొప్ప మహానీయుడని మంత్రి రాంరెడ్డిని కొనియాడారు. ఎందరో దూర విద్యా ద్వారా డిగ్రీ పట్టాలు పొంది ఉన్నత పదవులు అధిరోహించారని అన్నారు. ఒపెన్ యూనివర్సిటి వల్ల అందరికి లాభం అని, విద్య ద్వారా విజ్ఞానం వస్తుందని అన్నారు. ఆచార్య గడ్డం రాంరెడ్డి వంటి ఎందరో మహానీయులు పుట్టిన కరీంనగర్ జిల్లా మట్టికి మొక్కాలని మంత్రి అన్నారు. ఆచార్య రాంరెడ్డి ఆశయాలకు అనుకూలంగా రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల సమగ్ర అభివృద్దికి, కెజిటు పిజి ఉచిత విద్యను అందిస్తామని అన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రభుత్వంవిద్యార్థులకు సన్నభియ్యం భోజనం అందిస్తున్నామనితెలిపారు. అన్ని కులాలు, అన్ని మతాలకు సమానంగా సంక్షేమ పథకాలు మంజురు చేస్తు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్ 1 రాష్ట్రంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్దిలో దూసుకుపోతుందని అన్నారు. రాష్ట్రంలో నిధులకు కొరత లేదని, ఒకప్పుడు అడిగిన నిధులు ఇచ్చేవారు కాదని అన్నారు. అనంతరం మంత్రి అందరిని సన్మానించారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేంధర్ మాట్లాడుతు విద్యను కడు సామాన్యులకు అందిన వ్యక్తి ఆచార్య గడ్డం రాంరెడ్డి అని అన్నారు. చదువు మనిషిని ప్రపంచంలో ఎక్కడైన బతుకలిగే సత్తానిస్తుందని చదువు మనిషిలో సంస్కారం పెంపొందిస్తుందని అన్నారు. మనిషికి చదువు గొప్ప సందప అని అన్నారు. ఒపెన్ యూనివర్సిటి ప్రథమ వైస్ చాన్సలర్ అయిన గడ్డం రాంరెడ్డి దూర విద్యా పితామహుడని, పెద్దపెద్ద యూనివర్సిటిలకు విసిగా చేసి గొప్ప వ్యక్తి అని మంత్రి కొనియాడారు. వారి విగ్రహాన్ని సరస్వతి నిలయమైన ఎస్ఆర్ఆర్ డిగ్రి కాలేజి వద్ద ఏర్పాటు చేయుట అభినందనీయమని అన్నారు. విగ్రహ కమిటి కొరిక మేరకు గడ్డం రాంరెడ్డికి పద్మా అవార్డుకు కృషిచేస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం విద్య వ్యాపారం కాకూడదని తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం 500లకు పైగా గురుకుల పాఠశాలలు ప్రారంభించి నాణ్యమైన కార్పోరేటు స్థాయి విద్యనందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు క్యాప్టెన్ లక్ష్మికాంతరావు, జిల్లా పరిషత్ చైర్మేన్ తుల ఉమ, ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఐడిసి చైర్మేన్ ఈద శంక్‌రెడ్డి, అంబేద్కర్ ఒపెన్ యూనివర్సిటి వీసి సీతారాంరావు, మాజి ఎంపిలు పొన్నం ప్రభాకర్, చాడ వెంకట్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

సద్గురు సంత్ శ్రీశ్రీక్ష సేవాలాల్ మహారాజ్ పోస్టర్ ఆవిష్కరణ : బంజార జాతి అరాధ్యదైవం సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్‌మహారజ్ 279వ జన్మదిన వేడుక ఈ నెల 15న రాష్ట్ర వ్యాప్తంగా జరుగబోయే కార్యక్రమ వాల్ పోస్టర్‌ను రాష్ట్రం హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు తె లంగాణ రాష్ట్రంఏర్పాటు నుంచి బంజారుల అరాధ్యదైవం అయిన సేవాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా చేపడుతున్నామని అన్నారు. గిరిజన జాతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మికాంతారావు, ఎంఎస్‌సి నారదాసు లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , రాష్ట్ర భారినీటిశాఖ చైర్మేన్ ఈద శంకర్‌రెడ్డి, చాడ వెంకటరెడ్డి, టీజివిఎస్ రాష్ట్ర మార్కేట్ అధ్యక్షులు గుగులోతు తిరుపతినాయక్, మహేంధర్‌నాయక్, రాజునాయక్, తిరుపతినాయక్ తదితరులు పాల్గోన్నారు.



మిద్దెలెక్కిన 'ఈపోస్'!

- అందని సిగ్నల్స్, పడని వేలిముద్రలు
- నెట్ కనెక్షన్ కోసం డీలర్ల ముప్పతిప్పలు
- వేలిముద్ర కోసం పడిగాపులు
- ఈపోస్ విధానంతో అందని సరకులు
- ఇబ్బందుల్లో లబ్ధిదారులు, డీలర్లు
- పట్టించుకోని అధికారులు
- కానరాని ఈ పోస్ మెకానిక్‌లు


హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ సరుకులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు పౌరసరఫరాలశాఖ ప్రవేశపెట్టిన 'ఈ ఫోస్' విధానం ఇటు డీలర్లకు, అటు లబ్ధిదారులకు నరకాన్ని చూపిస్తున్నది. అక్రమాలకు చెక్‌పెట్టేందుకు ఏర్పాటు చేసిన ఈ విధానాన్ని ప్రవేశపెట్టిన పౌరసరఫరాలశాఖ ఆ తర్వాత వాటి అమలు, ఇబ్బందులను పట్టించుకోక పోవ డంతో లబ్ధిదారులకు సరుకులు అందడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే నెట్ వర్క్‌ను 'డీలర్ల'కు అంటగట్టడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టిన సివిల్‌సప్లైశాఖ అధికారులు వినియోగంలో వస్తున్న ఇబ్బందులను తెలుసుకోవడంలేదు. రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో నెట్‌వర్క్ సరిగ్గా రాకపోవడంతో కొన్ని గ్రామాల్లో 'మిద్దెల'పై కూర్చొని వేలిముద్రలు సేకరించడంతో పాటు బియ్యం తూకాన్ని కొనసాగిస్తున్నారు. 'ఈ పోస్' యంత్రం పాడైతే వెంటనే మరమ్మత్తులు చేసేందుకు మండలానికికో మెకానిక్‌ను ఏర్పాటు చేశారు. ఈ మెకానిక్‌కు ఫోన్ చేస్తే ఎంతకూ ఫోన్ ఎత్తడం లేదని రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండలంలోని పౌరసరఫరాల డీలర్లు తెలిపారు. ఈ విషయాన్ని మండల సివిల్‌సప్లై డిప్యూటీ తహశీల్దార్‌కు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈపోస్ విధానంతో లబ్ధిదారులకు సరుకులు అందక ఇబ్బందులు పడుతు న్నారు. రేషన్ షాపుల్లో అక్రమాలకు చెక్‌పెట్టేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. అయితే సిగ్నల్స్ అందక, లబ్ధిదారులు వేలిముద్రలు పడకపోవడంతో సరుకులు తీసుకెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఎవరికీ చెప్పుకోవాలో అయోమయంలో ఇటు డీలర్లు, అటు లబ్ధిదారు లున్నారు. ముఖ్యంగా బియ్యం రాకపోవడంతో పస్తులుండాల్సిన పరిస్థితి దాపురించింది. గతంలో నెలలో వారం రోజుల పాటు బియ్యాన్ని సరఫరా చేసే డీలర్లు ఇప్పుడు నెలలో ఇరవై రోజులు సరఫరా చేస్తున్నా ఇంకా పూర్తిగా సరఫరా చేయడం లేదు. దీనిలో కొంతమందికి వేలిముద్రలు పడకపోవడం, నెట్ సిగ్నల్ సరిగ్గా రాకపోవడంతో డీలర్ల చుట్టూర తిరిగినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతు న్నది. ఇదిలా ఉండగా గతంలో నెలాఖరు వరకు డీలర్లు బియ్యాన్ని ఇచ్చేవారు. ప్రస్తుతం నెలలో 20 వరకే డెడ్‌లైన్ పెట్టడంతో నిరుపేదలు లబోదిబోమంటున్నారు.

చాలీ చాలని కమీషన్‌తో కష్టాలు : చాలీ చాలని కమీషన్‌తో డీలర్లు కష్టాలు పడుతున్నారు. గతంలో చేతివాటకానికి పాల్పడుతూ ఆదాయాన్ని సమకూర్చుకునే డీలర్లకు ఈ పోస్ విధానంతో అక్రమాలకు చెక్‌పడింది. దీంతో నెల రోజులు బియ్యాం సరఫరా చేస్తున్నా వచ్చేది మాత్రం తక్కువే. ఉదాహరణకు 60క్వింటాళ్ల బియ్యం కోటా ఉన్న గ్రామానికి క్వింటాలుకు రూ.20 చొప్పున రూ.1200కమీషన్ అందచేస్తున్నారు. అయితే గతంలో ఒకరిద్దరు సరఫరా చేస్తుండగా ఈపోస్ విధానంతో తప్పనిసరిగా ముగ్గురు ఉండాల్సింది. ముగ్గురి రోజువారి కూలీ డీలర్లకు అదనపు భారంగా మారింది.

ఒకరు వేలిముద్రలు తీసుకోవడం, మరోకరు తూకం, మరొకరు బియ్యం పోయడానికి వినియో గిస్తున్నారు. దీనికి తోడుగా అద్దె, నెట్ బిల్లు సైతం డీలర్లు చెల్లిస్తుండడంతో డీలర్లు కమీషన్ పోగా చేతినుంచి డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయాలన్నింటిపై సివిల్‌సప్లైశాఖ కమీషనర్ ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ సరుకులను లబ్ధిదారులకు అందజేస్తున్న డీలర్లతో పాటు లబ్ధిదారుల కష్టాలను తీర్చాలని ఓ పక్క డీలర్లు, మరోపక్క నిరుపేద లబ్ధిదారులు కోరుతున్నారు.

సామాజిక న్యాయమే లక్ష్యంగా బీఎల్‌ఎఫ్ కార్యాచరణ

- రానున్న ఎన్నికలనాటికి విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయం
- రాష్ట్ర విభజన అనంతరం ప్రాభవం కోల్పోయిన సీపీఎం
- బీఎల్‌ఎఫ్ ఏర్పాటు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పునర్‌వైభవానికి చర్యలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సామాజిక న్యాయమే ప్రధాన ఎజెండాగా బీఎల్‌ఎఫ్ కార్యాచరణ సిద్ధం చేసింది. సామాజిక, ఆర్థిక, వర్గపరంగా అణచివేతకు గురవుతున్న కులాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి బీఎల్‌ఎఫ్ వేదికగా ఉద్యమించాలని సీపీఎం నాయకత్వం భావిస్తోంది. వచ్చే సాధారణ ఎన్నికల నాటికి బీఎల్‌ఎఫ్‌తో ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లడం ద్వారా సత్ఫలితాలను సాధించవచ్చునని అంచనా వేస్తోంది. దేశంలోనే తొలిసారిగా 28 పార్టీల కలయికతో ఆవిష్కృతిమైన బీఎల్‌ఎఫ్‌ను, రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని సీపీఎం భావిస్తోంది. ఉమ్మడి ఏపీ విడిపోయిన తర్వాత తెలంగాణలో సీపీఎం ప్రాభవం కోల్పోతూ వస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు మిశ్రమ ఫలితాలు కనిపించాయి. అధికారపార్టీ అపరేషన్ ఆకర్ష్ ధాటికి స్థానిక ఎన్నికల్లో విజయం పాధించిన పార్టీ నేతలు పలువురు పార్టీని వీడారు. కొన్ని చోట్ల కేడర్ బలంగానే ఉన్నప్పటికీ వారిని నడిపించే నాయకత్వం బలహీనంగా ఉండటంతో పునరుత్తేజం నింపేందుకు బీఎల్‌ఎఫ్‌ను ప్రత్యామ్నాయ వేదికగా ఎంచుకోవాలని సీపీఎం నిర్ణయించింది. పాతికేళ్లలో వివిధ పార్టీలతో పొత్తులు పెట్టుకోవడం ద్వారా సాధించిన జయాపజయాలను బేరీజు వేసుకున్న సీపీఎం నాయకత్వం, ఈ సారి ఏ పార్టీతో జత కట్టకుండా ప్రజా సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా తమ ఉనికిని చాటుకోవాలని భావిస్తోంది. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లా ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీలకు కంచుకోటగా ఉండేది. అయితే తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటుతో ఈ రెండు ఉమ్మడి జిల్లాల్లోనూ ఆ పార్టీకి ఉన్న నాయకగణం, కేడర్ చేజారి, అధికారపార్టీలోకి వలసవెళ్లింది. బీఎల్‌ఎఫ్ ఏర్పాటు అనంతరం రెండు జిల్లాల్లో పార్టీకి పూర్వ వైభవం తేవడంతోపాటు సార్వత్రిక ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని రాష్ట్ర నాయకత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. బీఎల్‌ఎఫ్‌లో ప్రధాన భూమిక పోషిస్తున్న సంఘాల్లో చాలా వరకు ఈ రెండు జిల్లాలు వేదికగా పురుడు పోసుకున్నవి కావడం, తమకు కలిసి వస్తుందన్న నమ్మకంతో సీపీఎం పార్టీ నాయకత్వం ఉంది. పార్టీకి ఉన్న ఓటు బ్యాంకుతో పాటు ప్రజా సంఘాలకు మద్దతుగా ఉన్న ప్రజా ఆకర్షణ, మేధావులు, కవులు, కళాకారులు, రచయితలంతా ఒకే గూటికి వస్తే బీఎల్‌ఎఫ్ ఈ రెండు జిల్లాల్లో కీలక శక్తి కానుందని ఆ పార్టీ నేతలంటున్నారు. సార్వత్రిక ఎన్నికల సమరంలో ఈ రెండు జిల్లాల్లో అనుకున్న స్థాయిలో బీఎల్‌ఎఫ్‌తో విజయం సాధిస్తే, భవిష్యత్తులో మిగతా జిల్లాల్లో కూడా కీలక పాత్ర పోషించేదిశగా ఎదగడం పెద్ద కష్టమేమీ కాదంటున్నారు. బీఎల్‌ఎఫ్‌లో చేరికకు సీపీఐ సుముఖంగా లేకపోవడంతో, ఆపార్టీ నాయకత్వంతో మరిన్నిసార్లు చర్చించాలని సీపీఎం నాయకత్వం భావిస్తోంది. వామపక్ష శక్తుల్లో కీలకమైన సీపీఐ ఒక్కటి బీఎల్‌ఎఫ్‌లో కలిస్తే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని ఎక్కువ స్థానాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ ఇస్తామని, కొన్నింటిలో విజయం సాధిస్తామని ప్రజా సంఘాల నేతలు అభిప్రాయపడుతున్నారు.

భద్రాద్రి ఆలయానికి పోటెత్తిన భక్తులు




యాదగిరిగుట్ట: తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీనరసిం హస్వామి సన్నిధికి భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు రోజు కావడంతో కుటుంబ సమేతంగా భారీగా తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. స్వామివారి నిత్యకల్యాణం, సత్యనారా యణ స్వామి వ్రతాల్లో అధిక సంఖ్యలో పాల్గొ న్నారు, కల్యాణ కట్ట, వుష్కరిణి ప్రాంతాలు భక్తులతో కిటకిలాడుతున్నాయి. మరోవైపు నేడు ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి అమ్మవారికి వివిధ రకాల వుష్పాలతో లక్షపుష్పార్చన పూజలు నిర్వహించారు. స్వామివారి ధర్మదర్శనానికి 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి 1-2గంటల సమయం పడుతోంది. మరోవైపు అభివృద్ధి పనుల దృష్ట్యా కొండపైకి వాహనాలను అనుమతించడం లేదు.

ఏపీలో పరుగులు తీయనున్న రైల్ బస్సు



కాకినాడ,సూర్యబ్యూరో: కోస్తా తీరవాసులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న కాకినాడ - కోటిపల్లి కాకినాడ రైల్ బస్సు ఈ నెల 13న పట్టాలెక్కనుంది. ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తి చేసుకున్న రైల్ బస్, మహా శివరాత్రి నుంచి రెగ్యులర్ గా తిరుగుతుందని అధికారులు వెల్లడించారు. సాధారణ రైల్ మాదిరిగా కాకుండా, ఒక్క బోగీతోనే ఇది నడుస్తుంది. బోగీలో బస్సులో మాదిరిగా సీట్లుంటాయి. కాకినాడలో ఉదయం 9.30 గంటలకు బయలుదేరే రైల్ బస్సు ఉదయం 11.30కి కోటిపల్లి చేరుకుంటుంది. ఆపై కోటిపల్లిలో 12 గంటలకు బయలుదేరి కాకినాడకు 2 గంటలకు చేరుతుంది. మార్గమధ్యంలో కొవ్వాడ ఆర్తలకట్ట, కరప, వాకాద, వేళంగి, నరసావురపుపేట, రామచంద్రపురం, ద్రాక్షారామం, కుందూరు, గంగవరం స్టేషన్లలో ఆగుతుంది.

చంద్రబాబును కలిసిన ఎంపీ గల్లా జయదేవ్



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : పార్లమెంటులో తీవ్ర స్వరాన్ని వినిపించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విజయం సాధించిన ఎంపీలు గల్లాజయదేవ్, రామ్మోహన్ నాయుడు ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఎంపీలతో పాటు పార్టీ అధ్యక్షులు కళా వెంకట్రావు, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎం.రవిచంద్ర, సీఎంఓ అధికారులు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ తదితరులు ఈ భేటికి హాజరయ్యారు. ఢిల్లీలో మారిన తాజా రాజకీయాల నేపథ్యంలో ఈ భేటి ప్రాధాన్యం సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ విభజనకు సంబంధించిన నిరసన గళాన్ని పార్లమెంటులో సమర్ధవంతంగా వినిపించిన తీరుపై ఎంపీలు జయదేవ్, రామ్మోహన్ నాయుడును ముఖ్య మంత్రి చంద్రబాబు అభినందించారు. విభజన హామీలకు సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రకటనలను చూసి ఆ తర్వాతే తదుపరి కార్యాచరణ చేపట్టా లని చంద్రబాబు నిర్ణయించారు.

ఏపీకి చిన్నపాటి శుభవార్త చెప్పిన కేంద్రం

(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం చిన్నపాటి శుభవార్త అందించింది. కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ సిటీస్ మిషన్‌లో భాగంగా రూ.9,940కోట్లు విడుదల చేసింది. అందులో ఆంధ్రప్రదే శ్‌లోని నాలుగు నగరాల అభివ ద్ధికి రూ. 588కోట్లు కేటాయించారు. రాష్ట్రాల వారిగా చూస్తే మహారాష్ట్రకు రూ.1,378 కోట్లు మధ్యప్రదేశ్‌కు రూ.984కోట్లు (99 నగరాలు), తమిళనాడుకు రూ.848 కోట్లు, కర్ణాటకకు రూ.836కోట్లు (7 నగరాలు), రాజస్థాన్‌కు 784కోట్లు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ.588కోట్లు (7 నగరాలు), ఉత్తర్‌ప్రదేశ్‌లోని రూ.547 కోట్లు (10 నగరాలు) గుజరాత్‌కు రూ.509కోట్లు విడుదల చేసింది. కేంద్రం విడుదల చేసిన ఈ నిధులతో ఆయా రాష్ట్రాల్లో స్మార్ట్ రోడ్లు, తాగునీటి సరఫరాను మెరుగు పరచడం, సైకిల్ ట్రాక్స్, పాదచారుల కోసం ట్రాక్, స్మార్ట్ క్లాస్ రూమ్స్, నైపుణ్యాభివద్ధి కేంద్రాలు, ఆరోగ్య సౌకర్యాల మెరుగు, పాన్ సిటీ ప్రాజెక్టులను నిర్మించాల్సి ఉంది. మొత్తం వంద నగరాలను 'స్మార్ట్'గా మారుస్తారు. ఒక్కో స్మార్ట్ సిటీకి ఏడాదికి కేంద్రం రూ.వంద కోట్లు సమకూర్చు తుంది. ఇలా ఐదేళ్లపాటు నిధులు ఇస్తారు.

గుణదల మేరీమాత ఉత్సవాలు ముగింపు



విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడ గుణదల మేరీమాత ఉత్సవాలు చివరిరోజైన ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ సందరేంగా విజయవాడ కేథలిక్ పీఠాధిపతి డాక్టర్ తెలగతోటి రాజారావు భక్తుల నుద్దేశించి శాంతి సందేశం అందించారు. తెల్లవారుజామునే విశేషపూజలు, దివ్వ సమిష్టి దివ్వపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది సంఖ్యలో భక్తులు, విదేశీయులు పాల్గొన్నారు. చివరిరోజు ప్రత్యేక ప్రార్ధనల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు పాల్గొని క్రైస్తవ మతాధిపతుల వద్ద దీవెనలు తీసుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుణదల మేరిమాత ఉత్సవాల్లో తాను చిన్నప్పట్నుంచీ పాల్గొంటున్నానని, మేరీమాత క్షేత్రం తూర్పు నియోజక వర్గం పరిధిలోనే ఉండటం అద ష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ చివరి రోజు కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన రోమన్ కేథలిక్ పీఠాధిపతులు పాల్గొని మేరీమాతకు ప్రత్యేక వూజలు నిర్వహించారు.

ఆయేషా మీరా తల్లిదండ్రులను కలిసిన సిట్

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆయేషా మీరా హత్యా కేసును మళ్లీ విచారణ చేస్తున్న సిట్ అధికారులు ఆదివారం తెనాలిలో ఆమె తల్లిదండ్రులను కలిశారు. ఆయేషా తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించారు. కోర్టు ఆదేశాల మేరకు సిట్ అధికారులు ఆయేషా మీరా హత్యకేసును వునర్విచారణ చేస్తున్న విషయం తెలిసిందే. రాష్టవ్యాప్తంగా సంచలనం కలిగించిన నిమ్రా ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసు వునర్విచారణ ప్రారంభమైంది. హత్యకేసులో పోలీసులు పేర్కొన్న ప్రధాన నిందితుడు సత్యంబాబు నిర్దోషి అంటూ హైకోర్టు పేర్కొనటంతో గతేడాది ఏప్రిల్ 30న జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్‌కు స్మార్ట్ సిటీస్ మిషన్‌లో రూ.588 కోట్లు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ సిటీస్ మిషన్‌లో భాగంగా రూ.9,940కోట్లు విడుదల చేసింది. అత్యధికంగా మహారాష్ట్రకు రూ.1,378కోట్లు కేటాయించగా, ఆ తర్వాత మధ్యప్రదేశ్‌కు రూ.984కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వ గణాంకాల ద్వారా వెల్లడైంది. స్మార్ట్ సిటీస్ కార్యక్రమం కింది కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ 99 నగరాలను గుర్తించింది. ఈ నగరాల అభివద్ధికి రూ.2.03లక్షల కోట్ల నిధులను కేటాయించడం ద్వారా మౌలిక సదుపాయాలను మెరుగుపరచనున్నారు. మహారాష్ట్రలో పుణె, నాసిక్ సహా ఎనిమిది నగరాలను ఇందుకు ఎంపిక చేయగా, వాటి అభివద్ధికి రూ.1,378కోట్లు, మధ్యప్రదేశ్‌లో ఏడు నగరాల అభివద్ధికి గానూ రూ.984 కోట్లు కేటాయించినట్లు మంత్రిత్వశాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఇక తమిళనాడులో అత్యధికంగా 11 నగరాలను ఈ మిషన్ కింద అభివద్ధి చేయనుండగా, ఇందు కోసం రూ.848 కోట్లు, కర్ణాటకలోని ఏడు నగరాలకు రూ.836కోట్లు, రాజస్థాన్‌లోని నాలుగు నగరాలకు రూ.784కోట్ల నిధులు విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు నగరాల అభివద్ధికి రూ.588కోట్లు కేటాయించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని 10 నగరాలకు రూ.547కోట్లు, గుజరాత్‌కు రూ.509కోట్లు కేటాయించారు. కేంద్రం విడుదల చేసిన ఈ నిధులతో ఆయా నగరాల్లో స్మార్ట్ రోడ్లు, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం, సైకిల్ ట్రాక్స్, పాదచారుల కోసం ట్రాక్, స్మార్ట్ క్లాస్ రూమ్స్, నైపుణ్యాభివద్ధి కేంద్రాలు, ఆరోగ్య సౌకర్యాల మెరుగు, పాన్ సిటీ ప్రాజెక్టులను నిర్మించనున్నారు. తాజా పథకం కింద ప్రతీ నగరానికి రూ.500 కోట్లు కేటాయించనున్నారు. ఎంపిక చేసుకున్న దాని ప్రకారం మొదట రూ.200 కోట్లు ఇవ్వనుండగా, తర్వాతి మూడేళ్లు రూ.100 కోట్లు చొప్పున కేటాయించనున్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- చంద్రన్న పరిపాలనలో ఆనందంగా అన్నదాతలు
- ఆర్థిక లోటులోనూ రైతుల రుణాల మాఫీ
- గిట్టబాటు ధరలు కల్పించి రైతన్నలను ఆదుకుంటాం
- దళారులను నమ్మవద్దు, మోసపోవద్దు
- కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శిద్ధా



దర్శి, మేజర్‌న్యూస్ : మార్కెట్ ద్వారా కందుల కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకుని రైతులు లబ్ధిపొందాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖా మంత్రి శిద్ధా రాఘవరావు కోరారు. ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో శిద్ధా రాఘవరావు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని రైతు సంక్షే మమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రైతు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించే క్రమంలో కంది పంటను రూ.5450లు మద్దతు ధరగా నిర్ణయించామని , రైతులు ప్రభుత్వ కేంద్రంలో మాత్రమే గింజలను అమ్ముకుని లబ్ధిపొందాలని కోరారు. రైతు సంక్షేమం కొరకు పెనుమార్పులు తీసుకొచ్చామని , ఈ క్రమంలో సబ్సిడీపై విత్తనాలు , ట్రాక్టర్లు, గొర్రులు, పొలం పిలుస్తుంది , రైతు రుణ మాఫీ వంటి సంక్షేమ ఫలాలు అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1650కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి రైతు రుణ మాఫీ 24వేల కోట్లు చేశామని , అది చంద్రబాబు ఘనతేనన్నారు. రైతు సాధికారిత కార్పొరేషన్ ఏర్పాటు చేసి టిడిపి ప్రభుత్వం రైతు బాంధవుడిగా నిలిచిందన్నారు. వర్షాభావం పరిస్థితుల వల్ల దిగుబడి తగ్గడం వలన కంది రైతు నష్టపోకుండా గత సంవత్సరం కన్నా రూ.400లు అదనంగా మద్దతు ధర కల్పిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. దళారుల జోలికి పోకుండా కంది పంటను రైతులు నేరుగా సొసైటీల ద్వారా అమ్ముకోవచ్చని ,తద్వారా లబ్ధిపొందాలని ఆకాంక్షించారు. దర్శి మార్కెట్ ఆవరణలో 5 కోట్ల రూపాయలతో కోల్డ్ స్టోరేజ్ నిర్మిస్తున్నామని, 10 నెలల్లో కార్యరూపం దాలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కోల్డ్‌స్టోరేజ్ ద్వారా పండించిన పంటను నిల్వ చేసుకోవడం వలన అధిక ధర వచ్చినప్పుడు ఆ పంటను అమ్ముకోవడం జరుగుతుందని, తద్వారా రైతు అనుకున్న ధర పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమం నీటి సంఘ అధ్యక్షులు కలవకొలను చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తూ అహర్నిశలు కృషి చేస్తుందని, మార్క్‌ఫెడ్‌ను ఉపయోగించుకుని ప్రతి ఒక్కరూ లబ్ధిపొందాలని కోరారు. గతంలో దర్శి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని, శిద్ధా ప్రాతినిధ్యం అనంతరం రాష్ట్రంలోనే దళిత నియోజకవర్గం ఒక ప్రత్యేకతను సంతరించుకుందని ఈ ఘనత శిద్ధాదేనన్నారు. ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని ప్రజలు సంక్షేమ బాట పట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సూరె చిన సుబ్బారావు, ఎంపిపి పూసల సంజీవయ్య, కనీస వేతనాల సంఘం డైరెక్టర్ శోభారాణి, జడ్పిటిసి స్టీవెన్, ముండ్లమూరు జడ్పిటిసి నాగరాజు, మండల టిడిపి అధ్యక్షులు నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణాధ్యక్షులు దారం సుబ్బారావు, గొర్రె సుబ్బారెడ్డి, ఎయంసి డైరెక్టర్ వల్లెపు నారాయణ, నాయకులు బాశం పిచ్చయ్య, మారం శ్రీనివాసరెడ్డి, పూసల పవన్ బాబు, చిన్న, యనమల నాగేశ్వరరావు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్వప్రయోజనాల నుంచే వైసీపీ పుట్టింది



అమరావతి, సూర్య బ్యూరో : జగన్ స్వప్రయోజనాల నుంచే వైసీపీ పుట్టిందని టీడీపీ నేత కళా వెంకట్రావు విమర్శించారు. రాష్ట్రం కోసం ఏనాడైనా కేంద్రాన్ని వైసీపీ ప్రశ్నించిందా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీపై తీవ్రంగా విరుచుకుపడ్డ కళా వెంకట్రావ్, కేంద్ర ప్రభుత్వ వైఖరిని కూడా ఖండించారు. ఆంధ్రప్రదేశ్‌కి కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిందేనని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి న్యాయం చేసేవరకు పోరాటం చేస్తామని కళా వెంకట్రావు అన్నారు.

అసత్య ఆరోపణలు తగదు : మంత్రి దేవినేని ఉమా



విజయవాడ, సూర్య బ్యూరో : ఏ అర్హత ఉందని వైసీపీ నేతలు గ్రామాల్లోకి వచ్చి నన్ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తిడుతున్నారని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం నాడు మండలంలో మంత్రి ఉమా పర్యటించారు. మొదటగా బురుగుగూడెంలో చంద్రన్న ముందడుగు దళితతేజం తెలుగు దేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు 3వేల వరకు ఇళ్ల పట్టాలు ఇచ్చానని సుమారు 10వేల పట్టాలు పంపిణీకి సిద్ధం చేసినట్లు చెప్పారు. ఒక్కో పట్టా ఖరీదు సుమారు 3 నుండి 4 లక్షల వరకు ఉందని మహిళలకు పట్టాలిస్తుంటే వారు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఒక్క రూపాయి ఎవ్వరికీ ఇచ్చే పని లేకుండా పారదర్శకంగా ఇస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు రూ.7 నుండి 10 లక్షలు ఇస్తున్నామని, చంద్రన్న పెళ్లి కానుక కింద ఆడపిల్లను ఇస్తున్నామని, చంద్రన్న కానుకలు అందజేస్తున్నామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ పని చేసినా పేద ప్రజల సంక్షేమం కోసమేనని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దొంగలు ఊళ్ళోకొచ్చి మాట్లాడుతున్నారని వాళ్ల నోళ్ళు మూయించాలంటే మనం నిజం మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు వివరించారు. మంత్రి రెడ్డికుంటలో మాజీ డిసి చైర్మన్ చేబ్రోలు నాగేశ్వరరావు విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం గ్రామంలో మహిళా పాలఉత్పతిదారుల సహాయక సంఘం నూతన భవనంను ప్రారంభోత్సవం చేశారు. ఇటీవల మతి చెందిన ఉయ్యూరు జమలారెడ్డి కుటుంబ సభ్యులకు మంత్రి ఉమా పరామర్శించారు.

కొలిక్కిరానున్న 'విశాఖ'జోన్ అంశం


- జిల్లాకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తాం
- వెనుకబడిన జిల్లాకు న్యాయం చెయ్యాలి
- శ్రీకాకుళం జిల్లా అంతా నూతన జోన్‌లో చేర్చుతారా?
- రైల్వేజోన్‌లోకి ఇచ్ఛాపురం నుంచి పరిగణనలోకి తీసుకోవాలి
- ఏపి 13 జిల్లాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీల డిమాండ్



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : 'విశాఖ రైల్వే జోన్' ఎన్నాళ్ల నుంచో ఎదురు చూస్తున్న అంశం కొలిక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ మేరకు ఢిల్లీ పరిణామాలు ఆసక్తి కలిగిస్తున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాలకు ఎంతో మేలు చేసే ఈ అంశంపై స్పష్టత కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. శనివారం నాటి సమాచారం ప్రకారం వాల్తేరు డివిజన్, రాష్ట్రంలోని మరో మూడు డివిజన్లు కలిపి విశాఖ జోన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన నలుగుతోంది. అయితే ఇదే సమయంలో అటు వాల్తేరు, ఇటు కుర్దా డివిజన్ల పరిధిలో ఉన్న శ్రీకాకుళం జిల్లా పరిస్థితి ఎలా ఉండనుంది? అనే చర్చ సాగుతోంది. ఒడిశా సరిహద్దున ఉన్న ఇచాపురం వరకూ నూతన జోన్‌లో చేర్చుతారా? లేక వాల్తేరు డివిజన్ పరిధి వరకే కలిపి పలాస, ఆపై ప్రాంతాలను 'గతంలోలా తూర్పుకోస్తా' జోన్‌లోనే ఉంచుతారా? అనే సందేహాలు రేగుతున్నాయి. అయితే ప్రాథమికంగా ఇంకా సరిహద్దులు నిర్ణయించాల్సి ఉన్నందున త్వరలో ఈ అంశంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. విశాఖ–కోల్‌కతా మార్గంలో ఉన్న శ్రీకాకుళం జిల్లా రైలు నిలయాలు తూర్పుకోస్తా జోన్ పరిధిలో ఉన్న వాల్తేరు, కుర్దా డివిజన్లలో ఉన్నాయి. రవాణా పరంగా కీలకమైన ఈ మార్గంలో ప్రధానమైన శ్రీకాకుళం రోడ్డ(అమదాలవలస) వాల్తేరు డివిజన్‌లో ఉంది. పలాస పట్టణానికి ఈవలి వరకూ ఇదే డివిజను. జిల్లాలో వ్యాపార కేంద్రంగా పేరున్న పలాస రైలు నిలయం, అలాగే కంచిలి, నిత్యం రద్దీగా ఉండే ఇచ్ఛాపురం వంటి రైలు నిలయాలది కుర్ధా డివిజన్ పరిధి. ఈ నేపథ్యంలో నూతన జోన్ ఎక్కడి వరకూ ఉంటుంది? ఆయా డివిజన్ల పరిధిగా తేల్చుతారా? లేక శ్రీకాకుళం జిల్లా అంతా నూతన జోన్‌లో చేర్చుతారా? అనే అంశం కీలకంగా ఉండనుంది. ఎందుకంటే 'తూర్పుకోస్తా' పరిధిలో ఉన్న జిల్లాలోని పలు రైలు నిలయాలు అభివద్ధికి నోచుకోకపోవటానికి అక్కడి అధికారులు సరైన దష్టి కేంద్రీకరించకపోవటమే అన్న ఆవేదనా ప్రయాణికుల్లో ఉంది. తొలుత జిల్లా నుంచి ఆరంభమైన పలు రైళ్లు ఆ తరువాత క్రమంగా ఒడిశా నుంచి ప్రారంభమవటానికి రిజర్వేషన్లలో సింహభాగం అక్కడికే దక్కేలా చేయటానికి 'జోన్' అంశమే కారణమనే విమర్శలూ ఉన్నాయి. పొరుగు రాష్ట్రం పరిధిలో నిర్వహణ ఉండటంతో రాష్ట్ర ఎంపీలు సైతం పూర్తిస్థాయిలో మాట్లాడలేకపోతున్నారనే భావన వ్యక్తం అవుతోంది. అందుకే సొంత రాష్ట్ర జోన్‌లోనే జిల్లా అంతా ఉండాలనే భావన పలువురిలో కనిపిస్తోంది. త్వరలో తేలే సరిహద్దుల నిర్ణయం తరువాత ఈ విషయంపై పూర్తిస్థాయిలో ఓ స్పష్టత రానుందని ముఖ్య అధికారులు చెబుతున్నారు. జిల్లాకు అన్యాయం జరిగేందుకు కృషి చేస్తాం : 'విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల సరిహద్దులతో కూడిన ప్రాంతాలు అందులో భాగం చేయాలని శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడు డిమాండ్ చేశామన్నారు. మార్చి 5లోగా రైల్వేజోన్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో శ్రీకాకుళం జిల్లాను విశాఖ జోన్‌లో కలిపే విధంగా చూడాలని కోరాం. ఎంపీలతో చర్చలు జరిగే సమయంలో మరోమారు ఇచ్ఛాపురం వరకూ ఈ జోన్‌లో కలపాలనే డిమాండ్గ ప్రస్తావిస్తాం. విశాఖపట్నం జోన్‌లో ఉన్న కె.కె.లైను ఒడిశా భాగంలో కలపాలనే ఒత్తిడి ఉంది. ఏదిఏమైనా శ్రీకాకుళం జిల్లాకు అన్యాయం జరగకుండా జోన్‌లో ప్రాధాన్యం ఉండేలా గట్టిగా కోరతాం'అన్నారు.


వెనుకబడిన జిల్లాకు న్యాయం చెయ్యాలి : వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాకు ఈసారైనా న్యాయం జరగాలని పలాస, డీఆర్‌యూసీ సభ్యుడు మల్లాశ్రీనివాసరావు, కోరారు. రాష్ట్ర విభజన తర్వాత అభివద్ధి పథంలో నడవాలంటే విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేయాలనుకునే రైల్వేజోన్‌లోకి ఇచ్ఛావురం నుంచి పరిగణనలోకి తీసుకోవాలి. ఒడిశా కేంద్రం ఉన్న తూర్పుకోస్తా జోన్‌లో ఉన్న జిల్లాలోని ఇచ్ఛావురం, పలాస, కంచిలి రైలు నిలయాల అబివద్ధిలో వెనుకబాటు తనం కనిపిస్తోంది. విశాఖ రైల్వేజోన్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఎంపీల డిమాండ్ మేరకు రైల్వేశాఖ శ్రీకాకుళం జిల్లాపై తగిన దష్టి కేంద్రీకరించాలి. విశాఖ జోన్‌లో కలిపితే అభివద్ధి పథంలో నడిచేందుకు అవకాశం ఉంటుందన్నారు.

ఎంపి హరిబాబుకు సీపీఐ రామకృష్ణ లేఖ



విజయవాడ, సూర్య బ్యూరో : మీరు ఈ నెల 10వ తేదీన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర సాయంపై 27 పేజీల నివేదిక సమర్పించారు. పరస్పర విరుద్ధ ప్రకటనలతో గత 44 మాసాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేయడంలో మీ ప్రకటనలు కూడా స్థానం పొందాయి. ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ, బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్‌షా, నాటి కేంద్రమంత్రిగా ఉన్న యం.వెంకయ్యానాయుడు తదితరులంతా పూటకోమాట చెప్పి, అమలుకు నోచుకోని ప్రకటనలతో ప్రజలను మోసం చేసారు. అదంతా వినీవినీ విసిగిపోయిన ఏపీ ప్రజలకు మళ్ళీ పాతపాటే మీరు వినిపిస్తున్నారు. 2019 ఎన్నికల ఎత్తుగడలలో భాగంగా, ఏపీ ప్రజలను మరోసారి ఫూల్స్ చేసేందుకు బిజెపి పావులు కదువుతున్నదని మీ ప్రకటనలతో అర్థమవుతున్నది. రాష్ట్ర ప్రజల ఆశలను, ఆకాంక్షలను తుంగలోతొక్కిన బిజెపి విధానాలపై రాష్ట్ర ప్రజల తరవున మేం అడిగే ప్రశ్నలకు మీ నుండి సమాధానాలను ఆశిస్తున్నామని, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్రానికి 10 ఏళ్ళు ప్రత్యేక దా కల్పిస్తామని బిజెపి 2014 ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాట వాస్తవమా కాదా? ఆ హామీని అడ్డుపెట్టి ఏపీలో బిజెపి 2 యంపి సీట్లు, 4 ఎమ్మెల్యే సీట్లు గెలిచిందా లేదా? 44 మాసాలైనప్పటికీ రాష్ట్రానికి ప్రత్యేక దాసాధన విషయంలో మీ చిత్తశుద్ధి ఏమైంది? అని బిజెపి, రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి, కె.హరిబాబుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ బహిరంగ లేఖను రాశారు.

రాష్ట్ర విభజన బీజేపీ మద్దతుతోనే జరిగింది



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్ర విభజన ఏ విధంగా జరిగిందో అందరికీ తెలిసిందేనని, బీజేపీ మద్దతుతోనే ఏపీ విభజన జరిగిందని టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ అన్నారు. ఆదివారం సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఎంపీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జయదేవ్ మాట్లాడుతూ కేంద్రం దక్షిణాది రాష్ట్రాలతో ఏపీని పోల్చి చూడాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలిగిస్తే సహించబోమని, రాష్ట్ర విభజనతో చాలా ఆస్తులు కోల్పోయామని అన్నారు. ఏపీ తలసరి ఆదాయం చాలా తక్కువని, రాష్ట్రాన్ని అసంబద్ధంగా విడగొట్టారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. విభజన సమయంలో ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని అన్నారని, ఇచ్చిన హామీని విస్మరించారని జయదేవ్ ఆరోపించారు. ఏపీ పరిస్థితి చక్కబడే వరకు కేంద్రం సాయం చేయాలని జయదేవ్ డిమాండ్గ చేశారు. అలాగే పన్నుల్లో మినహాయింపు, ఇన్సెంటివ్స్ ఇవ్వాలన్నారు. దేశంలోని అన్ని పార్టీలు ఏపీకి మద్దతిస్తున్నాయని జయదేవ్ పేర్కొన్నారు. విభజన హామీలను నెరవేర్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

ప్రధానికి ఎపిసిసి లేఖ : రఘువీరారెడ్డి



విజయవాడ, సూర్య బ్యూరో : భారత పార్లమెంటులో రాష్ట్రపతి ఉపన్యాసానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో మీరు చేసిన అసందర్భ ఉపన్యాసంపట్ల, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు సంబంధించి మీరు చేసిన వ్యాఖ్య లపట్ల మా తీవ్రఅభ్యంతరాన్ని, నిరసనను తెలియజేస్తున్నామని ఏపిసిసి అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి, భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన వినతిప్రంలో కోరినట్లు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షుడిగా మిమ్మల్ని మీరు భావించుని పార్లమెంటులో ఒక రాజకీయ ప్రత్యారోపణల ప్రసంగం చేసారు తప్ప మీరు ఈ దేశ ప్రధాని అని మర్చిపోయారన్నారు. దేశ భవిష్యత్తుకు సంబంధించికానీ, ప్రజల ఆకాంక్షలకు సంబంధించికానీ దేశప్రధాని హోదాతో మీరు మాట్లా డకపోవడం దేశప్రధాని పదవి హోదాను కళంకపర్చడమేనని భావిస్తున్నామ న్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన 4 సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్రానికి తగిన న్యాయం జరగలేదని, పునర్వవస్తీకరణచట్టంలోని అంశాలు అమలు కావడంలేదని, 5 వ బడ్జెట్‌లో కేటాయింపులు లేకుండా మోసం చేసారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆందోళనను వ్యక్తంచేస్తున్నారన్నారు. ఇలా అనేక ప్రశ్నలను పీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎపి విభజన అంశంలో కాంగ్రెస్‌పార్టీ తనకుతాను నష్టపోయింది. కానీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అన్యాయం చేయలేదన్నారు. ప్రత్యేక హోదా, పోలవరంకు జాతీయ హోదా, లాంటి అనేక అంశాలను ఎపికి ఇస్తూ చట్టం చేసింది. హామీలను, క్యాబినెట్ నిర్ణయాలను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలు తరవున అభ్యర్థిస్తూ, పార్లమెంట్ గౌరవాన్ని ఇనుమడింప చేయాలని కోరుతున్నామన్నారు.

వారంలోగా జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణాలపై ప్రకటన

గృహ నిర్మాణ శాఖమంత్రి కాల్వ శ్రీనివాసులు




అమరావతి, సూర్య బ్యూరో : ఏపీలో జర్నలిస్టులకు గహనిర్మాణాలుపై వారం రోజులలో విధాన నిర్ణయ ప్రకటన ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడిస్తామని రాష్ట్ర సమాచార, గహనిర్మాణ శాఖా మంత్రి కాల్వ శ్రీనివాసులు వెల్లడించారు. అలాగే జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణాలకు ప్రత్యేకంగా నిధిని బడ్జెట్‌లో ప్రవేశపెట్టాలనే అంశంపై కూడా కసరత్తు చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. రాజమండ్రిలో శనివారం మంత్రి కాల్వ శ్రీనివాసులు పర్యటించారు. ఈ సందర్భంగాఆర్ అండ్గ బి అతిథిగహంలో మంత్రి శ్రీనివాసులతో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణాలు, అక్రిడియేషన్ల సమస్యలుపై చర్చించారు. ప్రభుత్వం ప్రకటించిన త్రిబుల బెడ్డరూం ఇళ్లు నిర్మించాలని, అక్రిడియేషన్లు మంజూరుకు త్వరగా నిర్ణయం తీసుకోవాలని, అక్రిడియేషన్ల నియమ నిబంధనలలో వర్కింగ్ జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి శ్రీనివాసులను శ్రీరామమూర్తి కోరారు. దీనిపై మంత్రి శ్రీనివాసులు స్పందిస్తూ, ఒక వారం రోజులులోగా జర్నలిస్టుల హౌసింగ్ పై విధివిధానాలు ప్రకటిస్తామని, అయితే అమరావతిని, జిల్లాలను కలిపి ఒకే విధానం అమలు చేయాలా, జిల్లాలకు ప్రత్యేకంగా చేయాలా అన్న అంశం కసరత్తు తుది దశకు చేరుకుందని తెలిపారు. తొలుత జిల్లాలు, నియోజకవర్గాల కేంద్రాలు, మండలాలకు సంబధించి జర్నలిస్టుల హౌసింగ్ స్కీమ్ ప్రకటించాలని భావిస్తున్నట్టు మంత్రి శ్రీనివాస్ తెలిపారు. అయితే ఇళ్ల నిర్మాణాలు అపార్ట్‌మెంట తరహాలో చేపట్టాలని (ఒక సముదాయంగా), దీనికి లబ్ధిదారుడైన జర్నలిస్ట్ కు తన వాటా మొత్తాన్ని బ్యాంకు రుణం ఇప్పించడం, వ్యయంలో కొంత సబ్సిడీగా ఇవ్వాలని భావిస్తున్నామని చెప్పారు. అయితే ఇందుకు బడ్జెట్‌లో 200 కోట్ల వరకూ నిధులు జర్నలిస్టుల హౌసింగ్ కోసం ప్రత్యేకంగా కేటాయించాలనే ఆలోచన వుందని మంత్రి శ్రీనివాసులు తెలిపారు. అలాగే గతంలో జర్నలిస్టుల కోటాలో ఇళ్లస్థలాలు పొందిన వారికి ప్రభుత్వం తరవున సబ్సిడీ రుణం అందించి ఇళ్ళు నిర్మించుకునే అవకాశం కల్పిస్తామని వీటన్నింటికీ విధివిధానాలు రూపకల్పన తుదిదశకు చేరుకున్నాయన్నారు. అక్రిడియేషన్ల నియమ నిబంధనల విషయంలో కసరత్తు పూర్తి అవుతుందని, త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు.

ప్రత్యేక హోదా హక్కుకై తమిళనాడు తెలుగు యువశక్తి మద్దతు

విజయవాడ, సూర్య బ్యూరో : తెలుగు ప్రజల హక్కు అయిన ప్రత్యేక హోదాపై కేంద్ర నిర్లక్ష్యం నాకు జరుగుతున్న పోరాటానికి మద్దతునిస్తూ, విభజన చట్టం లోని హామీ లను కేంద్రం నేర్చుకపోవడం పై తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు. కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఒక ప్రకటనలో కేంద్ర నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా తన సంఘీభావంను ఒక ప్రకటనలో నేడు తెలిపారు. కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తన ప్రకటనలో "తెలుగు వారి ప్రత్యేక హోదా హక్కు ఉద్యమానికి మద్దతుగా గతంలో తమ నిరసన ప్రదర్శను తమిళనాడులోని హోసూర్‌నందు బారి ఎత్తున ప్రదర్శించటం జరిగిందని, ప్రపంచంలోని తెలుగు వారికి ఎక్కడ ఏ సమస్య వచ్చిన తెలుగు జాతి అంత ఒకటే అనే నినాదం కట్టుబడి వుంటుందని తమిళనాడు తెలుగు యువశక్తి తెలిపింది. దక్షిణాది ప్రజలందరూ తరతరాలుగా తమకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా భాషలకుపార్టీలకు, మతాలకు అతీతంగా కేంద్రం చూవుతున్నా వివక్ష పై పోరాటనికి సిద్ధంగా ఉన్నారన్నారు దక్షిణాదికి చెందిన రజనీకాంత్, కమలహాసన్, మమ్ముట్టి, మోహన్‌లాల్, చిరంజీవి, విశాల్, శివరాజ్ కుమార్, ఉపేంద్ర తదితరులు దక్షిణాది పై కేంద్ర వివక్షకు వేతిరేకంగా ప్రజా ఉద్యమాలలో పాల్గొని తమ సంఘీభావంను తెలిపి మేము అంత ఒక్కటే అనే సంకేతంను ఉత్తరాది వారికి ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో బి.జె.పి.కి తగిన విధంగా బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రధాని వెంటనే యుద్ధ ప్రాతిపదికన విభజన చట్టంలో తెలియచేసిన అన్ని అంశాలను నీరవేర్చి దక్షిణాది ప్రజల గుండెల్లో స్థానంను పొందాలని కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్గ చేశారు.

ఏపి విభజనతో ఇబ్బందులు పడుతోంది

బెజవాడ బార్ అసోషియేషన్ 111 ఏళ్ల ఉత్సవాల్లో పాల్గొన్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ




విజయవాడ, సూర్య బ్యూరో : నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన ద్వారా అనేక ఇబ్బందులు పడుతోందని సుప్రింకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. రాష్ట్రానికి అండగా నిలబడాల్సిన బాధ్యత సంబంధిత వ్యక్తులు, సంస్థలపై ఉందని వ్యాఖ్యానించారు. బెజవాడ బార్ అసోషియేషన్ 111 ఏళ్ల ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో హైకోర్టు త్వరగా ఏర్పాటైతే ఇక్కడి న్యాయవాదులకు ఉపయోగకరంగా ఉంటుందని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. మాతభాషలో న్యాయపాలన జరిగాల్సిన అవసరం ఉందన్నారు. అవుడే కక్షిదారులకు కోర్టులో జరిగే వాదప్రతివాదాలు అర్థమవుతాయని అభిప్రాయపడ్డారు. బెజవాడ బార్ అసోషియేషన్లో ఒకనాడు సభ్యునిగా ఉన్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. డబ్బు లేని కారణంగా ఎవరికీ అన్యాయం జరగరాదని, ఆ దిశగా బార్ అసోషియేషన్లు కీలకపాత్ర పోషించాలని సూచించారు. జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కోర్టు బెంచిని విజయవాడలో ఏర్పాటు చేయాలని సూచించినట్లు రమణ తెలిపారు. కోర్టుల్లో న్యాయం ఆలశ్యమైతే అది వ్యవస్థలోని లోపంగా గుర్తించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి రంజన్ గొగోయ్ అభిప్రాయపడ్డారు. బెజవాడ బార్ అసోషియేషన్ 111వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన సహచర న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ తో కలిసి బెజవాడ బార్ అసోషియేషన్ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో రంజన్ గొగోయ్ న్యాయవాదుల్ని ఉద్దేశించి మాట్లాడారు. సమాజ నిర్మాణంలో న్యాయవాదుల పాత్ర కీలకమని అన్నారు. సామాజికపరమైన వివాదాలు తలెత్తినవుడు బార్ అసోషియేషన్లు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఏ కేసులోనైనా అన్ని కోణాల్లో విచారణ జరిపినవుడే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ ఎన్.వి.రమణ మాట్లాడుతూ విజయవాడలో కోర్టుల భవనాల నిర్మాణానికి 86కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తున్నట్లు కార్యక్రమానికి హాజరైన న్యాయశాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో హైకోర్టు ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామన్నారు.

ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు : కొరగంజి ట్రస్ట్

విజయవాడ, సూర్య బ్యూరో : ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదాని ఇవ్వాలని కొరగంజి శేఖర్‌బాబు మెమోరియల్‌ట్రస్ట్ ఛైర్మన్ కొరగంజి జగన్ (కె.ఎస్.జగన్) డిమాండ్ చేసారు. నగరంలోని తమ్మట్రస్ట్ కార్యాలయం నుంచి రాష్ట్రానికి ప్రత్యేకహోదా కోరుతూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం నాన్చుడు ధోరణి విడనాడి వెంటనే రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయాలని అన్నారు. ప్రత్యేక హోదా ఇస్తేనే గానీ రాష్ట్రం అభివృద్ధి చెందదని అన్నారు. గత నాలుగేళ్ల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా వస్తుందన్న ఆశతో వున్నామని, అయితే ఈ కేంద్రబడ్జెట్‌లో కూడా రాష్ట్రానికి సంబంధించి ఎలాంటి కీలక ప్రకటన వెలువడక పోవడం దారుణమని అన్నారు. సంఘీభావం తెలియచేసేందుకు ప్రదర్శనగా వెళ్లామన్నారు.

కాపుల బాధను పెడచెవిన పెట్టిన సీఎం : ముద్రగడ



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : కావుల బాధలను ముఖ్యమంత్రి చంద్రబాబు పెడచెవిన పెట్టారని కావునేత ముద్రగడ పద్మనాభం ఆరోపించారు. ఈ కారణంగానే కావులు రోడ్డెక్కవలసి వచ్చిందన్నారు. కావు ఉద్యమం చేస్తున్నందుకు తాను, తన కుటుంబం ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నామన్నారు. తననే కాదు ఉభయ గోదావరి జిల్లాల్లోని కావులను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పారు. ఎన్నికలవేళ కావులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరించడం న్యాయమా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్ ఐదు శాతం కాకుండా హామీ ఇచ్చినట్లు పది నుంచి పన్నెండు శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మంచు ఖండంలో వైభవంగా శీతల ఒలింపిక్స్







మంచు క్రీడల ఆరంభం నింగినంటింది. దక్షిణ కొరియాలోని ప్యాంగ్ చాంగ్‌లో ఫిబ్రవరి-9న శీతా కాల ఒలింపిక్స్ క్రీడలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఎముకలు కొరికే చలి రాత్రిలో బాణాసంచా పేలుళ్లు మిన్నంటాయి. ఆకాశం హరివిల్లులా మారింది. మైనస్ 10 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో మంచు కాంతులను దశ దిశలా చాటేందుకు స్నేహాన్ని పెంపొందించేందుకా అన్న ట్లు తారా జువ్వలు నింగి ఎగిశాయి. క్రీడలకు అతిథ్యం ఇస్తున్న ప్యాంగ్ చాంగ్ సందర్శకులతో నిండి పోయింది. నిర్వాహకులు క్రీడాకారులకు హీట్ ప్యాక్స్, దుప్పట్లు, టోపీలు పంపిణీ చేశారు. క్రీడల మస్కట్లుగా సూహర్యాంగ్ (తెల్ల పులి) బండబి (నల్ల ఎలుగుబంటి)లు ప్యాంగ్‌చాంగ్‌లో క్రీడాకారులను, సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రీడల ప్రారంభానికి హాజరైన దేశాధినే తల హృదయాల్లో ఆనందం ఉప్పొంగింది. 17 రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలు అన్ని దేశాల క్రీడా అభిమానులను అలరించనున్నాయి.

దక్షిణ కొరియాలోని పైయాంగ్చంగ్ వేదికగా శుక్రవార శీతాకాల ఒలంపిక్స్ అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 102 స్వర్ణ పతకాల కోసం అథ్లెట్లు పోటీ పడుతున్నారు. మంచులో క్రీడలంటే చూడటానికి సరదాగా ఉంటాయని అంతా అను కుంటారు. కానీ ఆ సరదా మాటున ఎంతో సాహసం..అంతకుమించిన ప్రాణహాని ఉందని తెలిసింది అథ్లెట్లకు మాత్రమే అనటంలో సందేహం లేదు. గతంలో చాలా మంది క్రీడా కారులు ఈ క్రీడాంశాలలో ప్రాణాలు కోల్పోయిన సందర్భం కూడా ఉంది. కెనడాలో జరిగిన రేసుల్లో రెండుసార్లు ఒలింపిక్ ఛాంపియన్ డేవిడ్ పియోసన్ (ఫ్రాన్స్), జర్మనీ టీనేజర్ మాక్స్ బుర్కర్ట్ ప్రాణాలు కోల్పోయారు. ఇక గాయాలపాలై కెరీర్ పోగొట్టుకున్న వాళ్లకైతే లెక్కే లేదు. ఒక ఫార్ములావన్ డ్రైవర్‌కు ఎంత ప్రమాదం పొంచి ఉంటుందో స్కై రేసర్లకు కూడా అంతే స్థాయి ప్రమాదం ఉంటుంది.

ఈ క్రీడలు చాలా ప్రమాదకరం అని తెలుసు. అన్నింటికి సిద్ధపడే ఈ ఆటలు ఆడతాం. గాయాలు ఈ క్రీడల్లో భాగం. ప్రమాదాలు ప్రతిసారీ జరగవు.ఈ ఆటలు ప్రమాదకరం అనే విషయాన్ని మరిచి పోటీపడాలి. సాహసం చేయాలా లేదా అనేది మన ఇష్టం" అని పియోసన్ సహచరుడు బ్లెయిజ్ అన్నాడు.


బయోథ్లాన్ మహిళల 7.5 కి.మి. స్ప్రింట్ విభాగం విజేత **దల్హమీర్ లారా** (స్వీడన్)

నాలుగేళ్లకి ఓ సారి

వేసవి ఒలింపిక్స్ మాదిరిగానే శీతాకాల ఒలంపిక్స్ కూడా నాలుగేళ్లకోసారి జరుగుతాయి, తొలిసారిగా ఫ్రాన్స్‌లో ఈ క్రీడలు అంతర్జాతీయ శీతాకాల క్రీడలు పేరుతో 1924లో ప్రారంభం అయ్యాయి. తొలి ఒలంపిక్స్ పోటీలలో కేవలం 16 దేశాల నుంచి 258 మంది అథ్లెట్లు పాల్గొనగా 16 క్రీడాంశాలు మాత్రమే నిర్వహించారు. 1940లో జరిగినరెండో ప్రపంచ యుద్ధం కారణంగా ఈ క్రీడలు వాయిదా పడగా. 1948లో మళ్లీ ప్రారంభమై అప్పటి నుంచి జరుగుతున్న ప్రతి ఒలింపిక్స్‌లోనూ పోటీపడే దేశాల సంఖ్య క్రమంగా పెరిగింది. ప్రస్తుతం దక్షిణ కొరి యా ఆతిథ్యమిస్తున్న శీతాకాల ఒలింపిక్స్‌లో మునుపు ఎన్నడూ లేని విధంగా 92 దేశాలు పోటీపడుతుండటం విశేషం.

హవా కోసం అగ్రరాజ్యాల తపన.

ఈ శీతాకాల ఒలంపిక్ క్రీడలలో అగ్రరాజ్యాలయిన అమెరికా, రష్యాల హవా చూపించేందుకు సిద్ధమవుతున్నాయి అయితే ఎక్కువ పతకాలు సాధించి అగ్ర స్థానంలో నిలచి వాటిఆధిపత్యానికి గండీ కొట్టేందుకు చైనా ధీటుగా ప్రయత్నిస్తోంది. గత రెండు ఒలింపిక్స్ నుంచి ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ పోటీలకు పంపుతోంది. వింటర్ ఒలింపిక్స్‌లో 22 క్రీడా విభాగాలలో పోటీలు జరుగుతుండగా ఇప్పటి వరకు నార్వే దేశానిదే అగ్రస్థానంగా కొనసాగుతుండటం విశేషం. ఆ దేశం ఏకంగా 329 పతకాలు సాధించగా. అందులో 118 స్వర్ణాలు ఉన్నాయి. నార్వే తర్వాత స్థానంలో అమెరికా (282), జర్మనీ (209) ఉన్నాయి. ఈ పోటీల్లో ఆసియా దేశాలు పాల్గొనడమే గొప్పగా భావిస్తాయి. అలాంటిది ఇప్పుడు దక్షిణ కొరియా ఆతిథ్యాన్నే చేజిక్కించుకుంది.


క్రాస్ కంట్రీ స్కిన్నింగ మహిళల 7.5 కి.మి.విభాగం విజేత **ఛార్లొట్టా కల్లా** (స్వీడన్)

వేధిస్తున్న వైరస్


శీతాకాల ఒలింపిక్స్‌లో క్రీడాకారుల రక్షణ కోసం పెద్ద ఎత్తున రక్షణ సిబ్బందిని వినియో గిస్తున్నారు. పూర్తి శీతలం కారణంగా నొరోవైరస్ సోకి అనారోగ్యం పాలవుతుండ టం సైనిక వర్గాలలో బెంబేలెత్తిస్తోంది. వైరస్ ప్రభావానికి లోనైన భద్రతా సిబ్బందిలో 41 మందికి అకస్మాత్తుగా వాంతులు, వీరేచనాలు మొదలయ్యాయి. ఈ లక్షణాలు మరికొందరి లో కనిపించడంతో ఈ పోటీలకోసం వినియోగిస్తున్న నుంచి 1200 మంది భద్రతా సిబ్బందిని ఉపసంహరించారు. వారి స్థానంలో 900 మంది సైనికులను నియమించారు. నొరోవైరస్ ఒకరి నుంచి ఒకరికి వేగంగా సంక్రమిస్తుండటంతో సైనిక వర్గాలలో ఆందోళన పెరుగుతోంది. అయితే కలుషిత ఆహారం, కలుషిత నీటి ద్వారా కూడా ఇది వ్యాప్తి చెందు తుందని, అసలు ఈ వైరస్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు విచారణ జరుపుతున్నారని క్రీడా నిర్వహకులు ప్రకటించారు.

రాజకీయాల కోసం కిమ్


పశ్చిమ దేశాలు కొరియా దేశాలపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎండగడుతూ ఈ పోటీల్లో ఒకేపతాకం నీడలో ఒకే గీతం పాడుతూ కదం తొక్కుదామని, వుమ్మడిగా సాంస్కృతిక ప్రదర్శనలు ఇద్దామని, వీలైతే కొన్ని పోటీలలో వుమ్మడి జట్లను బరిలోకి దింపుదామని ఉత్తర కొరియా చేసిన ప్రతిపాదనలకు దక్షిణ కొరియా కూడా ముందుకు వచ్చింది. ఈ క్రమంలోనే ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ అన్ సోదరి కిమ్ యో జోంగ్ నేతృత్వంలో ఐదువందల మందితో కూడిన ఉత్తర కొరియా ప్రతినిధి బృదం చేరుకుంది. 1950 దశకంలో కొరియా యుద్ధం తరువాత దక్షిణ ప్రాంతాన్ని సందర్శించిన తొలి ఉన్నత స్థాయి ప్రతినిధి వర్గం ఇదే కావటం విశేషం.


పురుషుల షార్ట్ ట్రాక్ 1500 మీటర్ల విజేత **హయోజిన్ లిమ్** (కొరియా)




మహిళల 3వేల మీటర్ల స్పీడ్ స్కేటింగ్ విజేత **ఎ కార్లిజాన్** (నెదర్లాండ్)






. ఉత్తి కాళ్లతో కాదు అథ్లెట్లు. ఎవరు వేగంగా గమ్యాన్ని చేరితే వారే విజేత. ఇప్పుడు జగ్దీష్ పోటీపడబోయేది ఈ ఈవెంట్లోనే.

భారత్ నుంచి వాళ్లిద్దరే

భారత్‌తో క్రీడల సంస్కృతికి దూరంగా పూర్తి మంచు ప్రాంతంలో జరిగే ఈ వింటర్ ఒలింపిక్స్ లో పాల్గొంటున్న భారత అథ్లెట్లు ఇద్దరే ఇద్దరు వారిలో హిమాచల్ నుంచి శివ కేశవన్, జగదీష్ సింగ్.

కులూ మనాలి, గుల్మార్గ్ లాంటి చోట్ల మాత్రమే ఐస్ స్కేటింగ్ లాంటి క్రీడలకు ఆదరణ ఆతన్ని అటువైపుగా నడిపించింది. మంచు క్రీడలలో ప్రావిణ్యం సంపాదిం చిన శివ కేశవన్ కూడా మనాలికి చెందిన క్రీడాకారుడు. కేరళకు చెందిన ఈతని తండ్రి, ఇటలీకి చెందిన వ్యక్తిని ప్రేమించి హిమాచల్‌ప్రదేలో స్థిరపడ్డారు. అక్కడే వుట్టిన శివ హిమ క్రీడల్లో రాణించాడు. అందరిలా స్కేటింగ్ కాకుండా ఐరోపా దేశాల్లో ప్రాముఖ్యత ఉన్న లూజ్ క్రీడాంశంలో పట్టు సంపాదించాడు. అదే క్రీడలో 1998 వింటర్ ఒలింపిక్స్‌కు భారత్ తరపున తొలిసారిగా ప్రాతినిధ్యం వహించాడు. అప్పటి నుంచి ఇప్పటిదాకా శివ ప్రతి ఒలింపిక్స్‌లోనూ పాల్గొంటునే ఉన్నాడు. ఒలింపిక్స్ ఇప్పటిదాకా ఒక్క పతకాన్ని కూడా సాధించలేకపోయినప్పటికీ. ఆసియా లూజ్ క్రీడల్లో నాలుగు స్వర్ణ, నాలుగు రజత, రెండు కాంస్య పతకాలు అందుకోవటం విశేషం. రికార్డు స్థాయిలో ఆరోసారిగా ఈ పోటీల్లో పాల్గొంటున్న ఆయన ఇదే తన చివరి వింటర్ ఒలింపిక్స్ అని ప్రకటించాడు. ఈ చివరి మజిలీలోనైనా పతకం దక్కించుకుని భారత్ పేరును వింటర్ ఒలంపిక్స్‌లో నిలపాలన్నది తన ఆకాంక్షగా చెప్పాడు.

ఇక జగదీష్ సింగ్ ఫిబ్రవరి 16న జరగనున్న క్రాస్‌కంట్రీ స్కీయింగ్ క్రీడాంశంలో పాల్గొననున్నాడు. 15 కి.మీ ఫ్రీస్టయిల్ ఈవెంట్ ఈ పోటీల్లో పాల్గొనబోతుండడం అతనికిదే తొలిసారి కావటంతో పోటీలో పతకం సాధించుకు వచ్చేందుకు స్కేటింగ్ చక్రాలతో పరుగెత్తాల్సి ఉంటుంది. స్కై లిఫ్ట్ పట్టుకుని స్కేట్‌స సాయంతో మంచు కొండల్లో దూసుకు వెళ్లే ఈ ఆటలోతగిన శిక్షణ పొందానని, దేశం ఆశలు నెరవేరుస్తానని చెప్పాడు.



cinema@suryaa.com

సూర్య సినిమా

మళ్లీ ఫిదా చేసేందుకు..!?




ఫిదా చిత్రంతో తన కెరీర్‌లో పెద్ద హిట్ కొట్టిన వరుణ్ తేజ్ తాజాగా 'తొలిప్రేమ'తో మరో హిట్ కొట్టాడు. అలాగే 'ఫిదా'తో ఫిదా చేసి.. రెండో సినిమా 'మిడిల్ క్లాస్ అబ్బాయి'తోనూ మ్యాజిక్ చేసింది సాయి పల్లవి. వీరిద్దరి కలయికలో ఓ చిత్రం రూపొందనుందని తెలుస్తోంది. హిట్ పెయిర్ రిపీట్ కావడంలో పెద్ద విశేషం ఏమీ లేకపోయినప్పటికీ.. ఇద్దరూ వరుసగా రెండు హిట్లు కొట్టి ఉన్న నేపథ్యంలో వరుణ్ తేజ్-సాయి పల్లవి కాంబినేషన్ సినిమాకి సూపర్ క్రేజ్ ఏర్పడడం ఖాయం!!

అను.. అనిరుధ్ ఇద్దరూ ఉన్నారా?




ఎన్టీఆర్-త్రివిక్రమ్ కలయికలో త్వరలో సెట్స్ పైకి వెళ్లనున్న చిత్రంలో మెయిన్ హీరోయిన్ ఎవరనే విషయంలో ఇంకా సందిగ్ధత నెలకుంది ఉంది. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ విషయంలో కూడా. ముందు ఈ చిత్రంలో హీరోయిన్‌గా అను ఇమ్మాన్యుయేల్, మ్యూజిక్ డైరెక్టర్‌గా అనిరుద్ అనుకున్నారు. అయితే.. తదనంతర పరిణామాల నేపథ్యంలో వీళ్లిద్దరి స్థానంలో వేరేవాళ్లను తీసుకుంటున్నారని వార్తలొచ్చాయి. అయితే అవి నిజం కాదని.. ముందు అనుకున్నట్లుగా ఈ చిత్రంలో అను, అనిరుధ్ ఇద్దరూ ఉంటారని తెలుస్తోంది!!

రాశీ ఖన్నా టైమ్ స్టార్ట్ అయ్యింది!



ఊహలు గుసగుసలాడే చిత్రంతో తెలుగు తెరంగేట్రం చేసిన రాశీ ఖన్నా అప్పటినుంచి వరసబెట్టి సినిమాలు చేస్తూనే ఉన్నా. మొన్న శనివారం విడుదలైన 'తొలిప్రేమ' చిత్రం ఈ భామకు చాలా ప్రత్యేకం కానుంది. ఈ చిత్రంలో ఈ అమ్మడు ఎంతో అందంగా కనిపించి కుర్ర హృదయాలు కొల్లగొట్టడమే కాదు.. యాక్టింగ్ పరంగానూ మంచి మార్కులు కొట్టేసింది. ఒక్కో హీరోయిన్‌కి ఒక్కో టైం ఉంటుంది. 'తొలిప్రేమ' చూసిన వారంతా రాశీఖన్నా టైమ్ స్టార్టయిందంటున్నారు.

ఈ వేసవి వీరిదే!





తెలుగు సినిమాలకే కాదు.. మన దేశంలోని అన్ని భాషా చిత్రాలకు కూడా సమ్మర్ సీజన్ చాలా పెద్దది. అందుకే పెద్ద హీరోలంతా ఈ సమ్మర్‌ను టార్గెట్ చేయాలని చూస్తారు. అయితే అందరికీ అన్నిసార్లు కుదరదనుకోండి అది వేరే విషయం. మన టాలీవుడ్‌లో ఈ ఏడాది వేసవి వినోదం అందించేందుకు ముగ్గురు హీరోలు ముందుకొస్తున్నారు. ఈ ముగ్గురికీ ఈ వేసవి చాలా కీలకం కావడం గమనార్హం.

'బ్రహ్మోత్సవం, స్పైడర్' సినిమాలతో నిరాశకు లోనై ఉన్న తన ఫ్యాన్స్‌లో ఉత్సాహం నింపేందుకు 'భరత్ అనే నేను' చిత్రంతో మహేష్ ఈ వేసవి బరిలో దిగుతున్నారు. మహేష్‌తో 'శ్రీమంతుడు' వంటి సూపర్ డూపర్ హిట్ ఇచ్చిన కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం కావడంతో 'భరత్ అనే నేను'కి మంచి క్రేజ్ ఉంది. ఈ చిత్రం ఏప్రిల్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏప్రిల్‌లో వచ్చిన మహేష్ చిత్రాలన్నీ సూపర్ హిట్ అయ్యుండడం ఈ చిత్రంపై మరిన్ని అంచనాలు పెంచుతున్నాయి.

రామ్ చరణ్ ప్రీవియస్ మూవీ 'ధ్రువ' సూపర్ హిట్ కాకపోయినా.. బాగానే ఆడింది. ముఖ్యంగా రామ్ చరణ్‌ని చాలా స్టైలిష్‌గా ప్రెసెంట్ చేసింది. అయితే పలు కారణాల వల్ల 2017లో రామ్ చరణ్‌కి సినిమా లేకుండా పోయింది. దాంతో సుకుమార్ దర్శకత్వంలో రామ్ చరణ్ నటిస్తున్న 'రంగస్థలం' కోసం మెగా ఫ్యాన్స్ ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం మార్చ్ 29 రిలీజ్‌కి సిద్ధమవుతోంది. రామ్ చరణ్ సరసన సమంత నటిస్తున్న ఈ చిత్రానికి.. 'భరత్ అనే నేను' చిత్రానికి సంగీతం సమకూర్చుతున్నది దేవిశ్రీ ప్రసాద్ కావడం గమనార్హం.

ఇక ఈ వేసవికి భారీ అంచనాల నడుమ వస్తున్న మరో చిత్రం 'నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా'. అల్లు అర్జున్ ప్రీవియస్ మూవీ 'దువ్వాడ జగన్నాథం' యు ట్యూబ్‌లో, బుల్లి తీరుపై సూపర్ హిట్టయినా వెండి తెరపై ఆశించిన స్థాయిలో హిట్టవ్వలేకపోయింది. దాంతో 'నా పేరు సూర్య'పై అల్లు అర్జున్ ఫుల్ ఫోకస్ పెట్టారు. అల్లు అర్జున్ కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన 'రేసు గుర్రం' చిత్ర కథా రచయిత వక్కంతం వంశీ దర్శకుడిగా మారి రూపొందిస్తున్న చిత్రం కావడంతో 'నా పేరు సూర్య'పై అంచనాలు పెరిగిపోతున్నాయి. నాగబాబు సమర్పణలో లగడపాటి శ్రీధర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బన్నీ వాసు సహ నిర్మాత. నాలుగొందల కోట్ల పై చిలుకు బిజినెస్ జరుపుకున్న ఈ మూడు చిత్రాలు సునాయాసంగా 500 కోట్లు వసూలు చేస్తాయని ట్రేడ్ పండిట్స్ అంచనాలు వేస్తున్నారు!

అందరూ సంతసించేలా

మట్టి మనుషుల ప్రేమకథ



సూర్య భరత్ చంద్ర, శ్రావ్యా రావు జంటగా శ్రీ సుబ్రమణ్య పిక్చర్స్ పతాకంపై శ్రీ జై వర్ధన్ బోయెనేపల్లి నిర్మిస్తొన్న చిత్రం "సంత". మట్టి మనుషుల ప్రేమకథ అనేది ట్యాగ్ లైన్. నెల్లుట్ల ప్రవీణ్ చందర్ దర్శకుడు. ఓ సంత నేపథ్యంలో ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణను ఈ నెల 13న ప్రారంభించనున్నట్లు నిర్మాత శ్రీ జై వర్ధన్ తెలిపారు. ఈ చిత్రానికి మాటలు: ఎస్.కె.అనీఫ్, పసునూరి రవీందర్, పాటలు: గోరెటీ వెంకన్న, కాసర్ల శ్యామ్,మౌనశ్రీ మల్లిక్, డిఓపి: ఫణీంద్ర వర్మ అల్లూరి, నిర్మాత: శ్రీ జై వర్ధన్ బోయెనేపల్లి, కథ- కథనం- సంగీతం- దర్శకత్వం: నెల్లుట్ల ప్రవీణ్ చందర్.

వరలక్ష్మి విశాలాక్షి కానున్నదా?




నడిగర్ సంఘం కార్యదర్శి, తమిళ నిర్మా తల మండలి అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విశాల్ పెళ్లిపీటలెక్కనున్నాడు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా వెల్లడించాడు.. చెన్నైలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "నడిగర్ సంఘం నూతన భవన నిర్మాణం వేగంగా జరుగుతోంది, డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణం పూర్తవుతుందని, వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభోత్సవం ఉంటుందని. పనిలో పనిగా ఆ భవనంలోని కళ్యాణ మండపంలో జరిగే తొలి పెళ్లి తనదేనని ఈ క్రేజీ కథానాయకుడు చెప్పుకొచ్చాడు. ఆల్రెడీ అడ్వాన్స్ ఇచ్చి మండపాన్ని బుక్ చేసుకున్నానని కూడా తెలిపాడు.

అయితే వధువు ఎవరు? అన్నది మాత్రం సీక్రెట్‌గా ఉంచాడు. కాగా, శరత్ కుమార్ కుమార్తె వరలక్ష్మితో విశాల్ గత కొంతకాలంగా ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. విశాల్ ఆమెనే పెళ్లి చేసుకోనున్నట్లు టాక్. కానీ.. నడిగర్ సంఘం ఎలెక్షన్స్ టైమ్‌లో శరత్ కుమార్‌తో విశాల్ గొడవపడ్డ విషయం తెలిసిందే. మరి విశాల్ ఈ రేంజ్‌లో ఓపెన్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చాడంటే.. శరత్ కుమార్‌తో గొడవలు సద్దుమణిగాయా? లేక పెద్దవాళ్ళ అభీష్టంతో సంబంధం లేకుండా వరలక్ష్మిని పెళ్లి చేసుకుంటాడా అన్నది వేచి చూడాలి!!



ట్రంప్ రాసలీలల సమాచారం ఇస్తానంటూ అమెరికా గూఢచారులకు టోకరా

- రూ. 6.5 కోట్లకు బేరం: అడ్వాన్స్‌తో పరారీ
- తీసుకునేందుకు ముందుకు వచ్చిన ఎన్ఐఏ ఏజెంట్లు

న్యూయార్క్ : అమెరికా గూఢచారులను రష్యా వ్యక్తి బోల్తా కొట్టించాడు. రూ. 65 లక్షలకు ముంచేసి పరారయ్యాడు. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం, అమెరికా జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఎస్ఏ) రూపొందించిన హ్యాకింగ్ టూల్స్‌తో పాటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రాసలీలలకు సంబంధించిన సమాచారం తన వద్ద విక్రయానికి ఉందని రష్యాకు చెందిన ఓ వ్యక్తి షాడో బ్రోకర్ల ద్వారా ఆన్‌లైన్‌లో ప్రకటన ఇచ్చాడు. ఈ ప్రకటన చూసిన అమెరికా నిఘా సంస్థ (సీఐఏ) ఏజెంట్లు అతడిని సంప్రదించారు. వాటిని తాము తీసుకుంటామని అతడితో బేరం కుదుర్చుకున్నారు. అయితే, రూ. 6.5 కోట్లు ఇస్తేనే వాటిని విక్రయిస్తానని సదరు రష్యా వ్యక్తి డిమాండ్ చేశాడు. దీంతో అడ్వాన్స్ కింద సీఐఏ ఏజెంట్లు రూ. 65 లక్షలు అందజేశారు. ఆ సొమ్మును తీసుకున్న రష్యా వ్యక్తి ఆ తరువాత నుంచి కనిపించకుండా పోయాడు. ఎన్ఎస్ఏ టూల్స్ కానీ, ట్రంప్ రాసలీలలకు సంబంధించిన సమాచారం కానీ అతడు అందజేయలేదు. దీంతో ఇప్పుడు అతని కోసం అమెరికా గూఢచారులు గాలిస్తున్నారు.

'పకోడా' తయారీ ఓ నైపుణ్యమే : ఆనందీ బెన్

- రుచికరమైన పకోడా చేయకుంటే కస్టమర్లు రారు
- పకోడా తయారీ పెద్ద బిజినెస్‌లకు తొలి మెట్టు
- హొటల్, రెస్టారెంట్లనూ ప్రారంభించగలరని ఆశాభావం



భోపాల్ : ప్రధాని నరేంద్ర మోడీ 'పకోడా' వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్న నేపథ్యంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, మధ్య ప్రదేశ్ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్ ఆయన వ్యాఖ్యలను సమర్థించే పనిలో పడ్డారు. పకోడా తయారీ ఓ నైపుణ్యం అని, భవిష్యత్తులో పెద్ద పెద్ద వ్యాపారాల ప్రారంభానికి అది తొలి మెట్టు అని ఆమె చెప్పుకొచ్చారు. 'ఈ రోజు పకోడా తయారు చేసి అమ్మేవారు రెండేళ్లకు హోటల్, ఆ తరువాత నాలుగైదారేళ్లలో సొంతంగా ఓ రెస్టారెంట్‌ను కూడా ప్రారంభించే స్థాయికి ఎదుగుతారు. పకోడా తయారీ ఓ మంచి పనికాదని భావించవద్దు. మంచి పకోడా లేదా రుచికరమైన పకోడా చేయలేకపోతే కస్టమర్లు రారు' అని మోడీ పకోడా వ్యాఖ్యలకు ఆమె వివరణ ఇచ్చారు. భోపాలకు దాదాపు 300 కిలో మీటర్ల దూరంలోని ఛింద్వారా జిల్లాలో జరిగిన గోండ్ మహాసభ జాతీయ సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. కాగా, ఇటీవల ఓ టీవీ ఇంటర్వ్యూలో మోడీ మాట్లాడుతూ, తమ పాలనలో యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామన్న సంఖ్యపై చర్చించడం కాదని, అసలు ఉపాధి కల్పన జరుగుతున్న తీరును గుర్తించాలని, పకోడా అమ్ముతున్న వ్యక్తి రోజుకు రూ. 200 సంపాదిస్తుండడాన్ని కూడా ఓ ఉద్యోగం కిందే చూడాలని ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఆయన వ్యాఖ్యలను కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పు పట్టాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి. చిదంబరం సోషల్ మీడియా వేదికగా పకోడా వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పకోడా విక్రేతల తరువాత ప్రభుత్వం బిచ్చగాళ్లను కూడా ఉద్యోగులుగానే పరిగణించినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఆయన విమర్శలను బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా రాజ్యసభలో తప్పు పట్టారు. చిదంబరం పకోడా విక్రేతలను బిచ్చగాళ్లతో పోల్చడం సమంజసం కాదని అన్నారు. వారిని బిచ్చగాళ్లతో ఎలా పోల్చుతారని నిలదీశారు. ఈ రకంగా మోడీని వెనకేసుకొస్తున్న వారి జాబితాలో తాజాగా ఆనందీ బెన్ చేరడం గమనార్హం.

నేతలపై ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం



న్యూఢిల్లీ : రాజకీయాల నుంచి నేర చరితులను సమూలంగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని, కనీసం ఐదేళ్ల జైలు శిక్ష పడే కేసుల్లో ఆరోపణలను ఎదుర్కొంటున్న నేతలు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని ఎన్నికల కమిషన్ సుప్రీం కోర్టును కోరింది. తీవ్రమైన నేరాలు చేసి, ఎన్నికలకు కనీసం ఆరు నెలల ముందు రిజిస్టర్ అయిన కేసుల్లో నిందితులుగా ఉన్న వారిని పోటీ పడకుండా చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఈసీ కోరింది. ఈ మేరకు చట్ట సవరణ చేయాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ ఓ అఫిడవిట్‌ను దాఖలు చేసింది. ప్రత్యర్థి రాజకీయ నేతలను కొన్ని మార్లు కావాలనే ఇరికిస్తున్నందున ఆరు నెలల నిబంధన పెట్టినట్టు పేర్కొంది. కాగా, ఈసీ అఫిడవిట్ రాజ్యాంగ పరిధులను దాటి ఉన్నందున, పార్లమెంటులో చట్టాన్ని చేయాలని కేంద్రానికి సుప్రీం కోర్టు సూచించడం అంత సులభమేమీ కాదని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈసీ సూచనలతో కేంద్రంపై మరింత ఒత్తిడి వస్తుందని భావిస్తున్నారు. రాజకీయ పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యం కరవైందని, ఎన్నికల్లో అంగ, అర్థ బలాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని కూడా ఈసీ తన అఫిడవిట్‌లో పేర్కొంది.

మోడీ మళ్లీ ప్రధానైతే దేశంలో రాష్ట్రపతి పాలనే

- విద్య, ఉపాధిపై మాట్లాడే ప్రధాని కావాలని ఆకాంక్ష
- దేశాన్ని విడదీసే శక్తిపై ఐక్య పోరాటానికి పిలుపు
- మమత బెనర్జీ 'లేడీ మహాత్మ' అని కితాబు



న్యూఢిల్లీ : వచ్చే లోక్‌సభ ఎన్నికల తరువాత కేంద్రంలో మోడీ ప్రభుత్వమే అధికారంలోకి వచ్చినట్లయితే దేశంలో రాష్ట్రపతి పాలనే గతి అని పటీదార్ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న హార్దిక్ పటేల్ వ్యాఖ్యానించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల అనంతరం మోడీ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వస్తే ఎన్డీయేతర ప్రభుత్వాలు విచ్ఛిన్నమవుతాయనే ఉద్దేశంతో పటేల్ ఇలా 'రాష్ట్రపతి పాలన' అనే మాటను వాడినట్లు తెలుస్తోంది. దేశాన్ని విడదీయాలని ప్రయత్నిస్తున్న శక్తి (పరోక్షంగా బీజేపీ పాలనను ఉద్దేశించి)ని ఎదుర్కొనేలా అన్ని పార్టీలు ఐక్యంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన నొక్కిచెప్పారు. '2019 లోక్‌సభ ఎన్నికల తరువాత కేంద్రంలో తిరిగి మోడీ ప్రభుత్వమే అధికారంలోకి గనుక వస్తే, దేశంలో రాష్ట్రపతి పాలనను స్వాగతించినట్టేనని నేను స్పష్టంగా చెప్పాను' అని ఆయన మీడియాతో అన్నారు. మరో వైపు మోడీ పార్లమెంటులో ఇటీవల చేసిన ప్రసంగాన్ని కూడా హార్దిక్ తీవ్రంగా విమర్శించారు. 'విద్య, ఉపాధి, వ్యవసాయం, ఆరోగ్యం, దేశ భద్రత లేదా రక్షణ గురించి మాట్లాడే ప్రధానిని నేను చూడాలనుకుంటున్నాను. కానీ, మన ప్రధాని పార్లమెంటులో చేసిన 90 నిమిషాల ప్రసంగంలో ప్రతిపక్ష కాంగ్రెస్‌ను దూషించడానికే ప్రాధాన్యం ఇచ్చారు' అని పటేల్ విమర్శించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని మాత్రం పొగడ్తలతో ముంచెత్తారు. ఒక రాజకీయ నాయకురాలిగా ఎంతో పేరు ఉన్నా సరే ఆమె చాలా 'సింపుల్'గా ఉండడం మెచ్చుకోదగ్గ విషయమని ఆయన అన్నారు. ఆమెను 'లేడీ మహాత్మ'గా ఆయన అభివర్ణించారు. ఆమెతో ఇటీవల రాష్ట్ర సచివాలయంలో భేటీ అయిన సందర్భంగా ఆమె నుంచి ఎంతో నేర్చుకున్నానని ఆయన చెప్పారు. గుజరాత్ రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను దగ్గర ఉండి చూసుకునే విధంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో చేరాలని తనను మమత ఆహ్వానించారని కూడా ఆయన చెప్పుకొచ్చారు.


విద్యార్థులకు పరీక్షలు తేలిగ్గా ఉండాలి యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్

- యూపీ బోర్డు పరీక్షలకు పది లక్షల మంది విద్యార్థుల డుమ్మా
- ఇలాగైతే భవిష్యత్తులో ఏమి జరుగుతుందోనని సీఎం ఆందోళన
- 'ఎగ్జామ్ వారియర్స్' పుస్తకంతో స్టూడెంట్లకు ప్రయోజనమని వెల్లడి



లక్నో : విద్యార్థులకు పరీక్షలు సులువుగా ఉండటం వల్ల వారు భయపడకుండా రాస్తారని, ఈ దిశగా దృష్టి సారించనున్నామని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. రాష్ట్ర విద్యా శాఖ బోర్డు నిర్వహిస్తున్న పరీక్షలకు గత నాలుగు రోజుల్లో దాదాపు పది లక్షల మంది విద్యార్థులు గైర్హాజరయిన నేపథ్యంలో ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. మోసాలకు తావు లేకుండా పరీక్షల పర్యవేక్షణను అత్యంత కట్టుదిట్టంగా చేపట్టడం కూడా విద్యార్థుల గైర్హాజరుకు కారణంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. 'చీటింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించగానే పది లక్షల మంది విద్యార్థులు భయంతో పరీక్షలకు గైర్హాజరయ్యారు. ఇది ఇప్పటి వరకు తేలిక లెక్క. ఇలాగైతే భవిష్యత్తులో ఏమి జరుగుతుందో నాకు తెలియడం లేదు' అని ఆయన ఆందోళనతో కూడిన ఆవేదనను వ్యక్తం చేశారు. విద్యార్థులకు దోహదపడేలా ప్రధాని రూపొందించిన 'ఎగ్జామ్ వారియర్స్' అనే పుస్తకం హిందీ ఎడిషన్‌ను ఆవిష్కరించిన అనంతరం యోగి మాట్లాడారు. పరీక్షలంటే విద్యార్థులకు భయమేస్తోందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. అందువల్ల ఈ పుస్తకం విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయాన్ని పోగొట్టేలా వారిలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడానికి దోహదపడగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్షలను మరింత సులువుగా మార్చడంపై దృష్టి సారించాల్సిన అవసరముందని ఆయన చెప్పారు.

పెళ్లిలో రజనీకాంత్ కుటుంబం సందడి



చెన్నై : సూపర్‌స్టార్ రజనీకాంత్ కుటుంబం ప్రముఖ దర్శకుడు వైజీ మహేంద్ర కుమారుడు హర్షవర్ధన పెళ్లి వేడుకలో సందడి చేసింది. ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఈ శుభకార్యంలో రజనీతో పాటు ఆయన సతీమణి లత, కుమార్తెలు ఐశ్వర్య, సౌందర్య, అల్లుడు ధనుష్ పాల్గొన్నారు. లతకు మహేంద్ర బంధువు అవుతారు. ఈ పెళ్లిలో తీసిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తలైవా కుటుంబ సభ్యులు అందరూ ఉన్న ఈ ఫోటోలు అభిమానుల్ని ఆకట్టుకుంటున్నాయి. మహేంద్ర తన నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో దాదాపు 200 సినిమాల్లో నటించారు. పలు టెలివిజన్ సీరీస్‌లోనూ నటించారు. వేదికలపై ప్రదర్శన కూడా ఇచ్చారు. మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ ఆయనకు వరుసకు సోదరుడు అవుతారు. రజనీకి లతను ఇచ్చి పెళ్లి చేయడానికి ఆమె తల్లిదండ్రులను మహేంద్రే ఒప్పించినట్లు చెబుతుంటారు. రజనీ 'కాలా', '2.ఓ' సినిమా షూటింగ్‌లు పూర్తి చేసుకున్నారు. 'కాలా'ను ఏప్రిల్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రజనీ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నారు. శంకర్ దర్శకత్వం వహిస్తున్న '2.ఓ' పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకొంటోంది. విఎఫ్ఎక్స్ పనులు పూర్తి కాని కారణంగా ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడుతూనే ఉంది. దీని తరువాత రజనీ కొత్త సినిమాపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రాజకీయ నేపథ్యంలో తీస్తున్న సినిమాలో ఆయన నటించనున్నారని, దీని తరువాత ఆయన నటనకు స్వస్తి పలకనున్నారని కోలీవుడ్ వర్గాల సమాచారం.

రజనీ రంగు 'కాషాయం' కాకుంటే చూద్దాం : కమల్

- రాజకీయ పొత్తుపై విశ్వ నటుడు కమలహాసన్
- భావ సారుప్యత ఉంటే చేతులు కలిపేందుకు రెడీ
- మెజారిటీ రాకుంటే వచ్చే ఎన్నికల దాకా వెయిట్ చేస్తాం



న్యూయార్క్ : అభిమానుల బలం మెండుగా ఉన్న ఇద్దరు తమిళ సూపర్ స్టార్లు రజనీకాంత్, కమలహాసన్ రాజకీయాల్లోకి వస్తుండడంతో వారిద్దరూ కలసి పని చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఇదే విషయాన్ని వారిద్దరి వద్ద ప్రస్తావించినపుడల్లా 'కాలమే నిర్ణయిస్తుంది' అంటూ వారు సమాధానాన్ని దాటవేస్తున్నారు. కానీ, హార్వర్డ్ యూనివర్శిటీలో శనివారం ఓ కార్యక్రమంలో కమల్ మాట్లాడుతూ, రజనీ కాంత్ రంగు కాషాయం కాకుంటే ఆయనతో పొత్తు సాధ్యమవుతుందని చెప్పుకొచ్చారు. ఇందుకు కారణం, రజనీ ఆధ్యాత్మిక భావాలు ఉన్న వ్యక్తి కావడంతో పాటు ఆయన బీజేపీతో చేతులు కలపవచ్చనే ఊహాగానాలు చాలా కాలంగా జోరుగా వినిపిస్తుండడమే! మతతత్వాన్ని పూర్తిగా వ్యతిరేకించే వ్యక్తిగా కమల్ తన మిత్రుడి రంగు కాషాయమైతే (అంటే బీజేపీ) ఆయనతో కలసి పని చేసే అవకాశమే లేదని ఒక రకంగా తేల్చి చెప్పేశారు. తమ ఇద్దరి ఆలోచనలు, అభిప్రాయాల మధ్య అదే విధంగా రెండు పార్టీల మేనిఫెస్టోల్లోనూ సారూప్యత గనుక ఉంటే పొత్తు కుదరవచ్చని విశ్వ నటుడు సూచించారు. పొత్తు విషయంలో ప్రస్తుతానికైతే తనకు స్పష్టమైన అవగాహన లేదని ఆయన అన్నారు. ఒకవేళ ఎన్నికల్లో తన పార్టీకి తగిన మెజారిటీ రాకపోతే అది ప్రజల తీర్పుగా భావిస్తానని, వచ్చే ఎన్నికల దాకా ఓర్పుగా వేచి ఉంటానని ఆయన చెప్పుకొచ్చారు. ఒక రకంగా, ప్రతిపక్షంలో కూర్చోవడానికైనా తాను సిద్ధమేనన్న సంకేతాలను ఈ యూనివర్సల్ హీరో పంపారు.

ఎయిర్‌పోర్టు బాత్రూమ్‌లో జననం నాథగా పసిగుడ్డు

- టక్సన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘటన
- బొడ్డుతాడుతో జన్మించిన శిశువు
- రక్తస్రావం కాకుండా క్లాంప్ బిగింపు
- బిడ్డకు తాను సరైన తల్లి కాదని రాసిన నోటు లభ్యం

న్యూయార్క్ : టక్సన్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని నిఘా కెమేరాలో గర్భవతిగా కనిపించిన ఓ మహిళ కొద్ది సేపటికే తన శిశువు లేకుండా మామూలుగా వెళ్లిపోవడం రికార్డయింది. జనవరి 14న జరిగిన ఈ ఘటనకు సంబంధించిన ఓ వీడియోతో పాటు కొంత సమాచారాన్ని ఎయిర్‌పోర్టు అధికారులు విడుదల చేశారు. ఆ రోజు రాత్రి 9 గంటలకు ఎయిర్‌పోర్టు బాత్ రూమ్‌లో అప్పుడే పుట్టిన నవ శిశువును ఆమె వదిలి వెళ్లిపోయింది. ఆ మగ శిశువుతో పాటు మరో నోటును ఓ అద్దె వాహనాల సంస్థ ఉద్యోగి గుర్తించారు. ఆ నోటులో 'నా బిడ్డ ఉత్తమమైన చోటుకు చేరుకోవాలని నేను కోరుకుంటున్నా. అది నేనైతే కాదు. దయచేసి నన్ను క్షమించగలరు' అని రాసి ఉంది. 'దయచేసి నాకు సాయం చేయండి. గర్భవతి అన్న స్పృహ కూడా నా తల్లికి లేదు. ఆమె నా సంరక్షణ బాధ్యతను చూడలేని అయోగ్యురాలు. నాకొక చక్కటి ఆధారం చూపించగల సంస్థల వద్దకు నన్ను చేర్చగలరు' అని శిశువు వద్ద లభించిన నోటులో రాసి ఉంది. బొడ్డుపేగుతో పుట్టడంతో ఆ శిశువుకు రక్తస్రావం జరగకుండా దానికి ఒక కొక్కెం కూడా బిగించి ఉందని ఎయిర్‌పోర్టు పోలీసులు విడుదల చేసిన నివేదిక పేర్కొంది. నిర్దాక్షిణ్యంగా ఆమె తన శిశువును ఇలా వదిలి వెళ్లడానికి గల అధికారులు కారణాలను వెల్లడించారు. బాలింతల కోసం అరిజోనా ప్రభుత్వం తీసుకొచ్చిన 'బేబీ మోజెస్'



చట్టం నవజాత శిశువులను ఆసుపత్రులు, అగ్నిమాపకదళ కేంద్రాలు వంటి నిర్దేశిత ప్రదేశాల్లో వదలివెళ్లడానికి అవకాశం కల్పిస్తుంది. ఇందుకు సదరు మహిళలకు ఎలాంటి జరిమానా ఉండదని చట్టంలోని నిబంధనలు పేర్కొంటున్నాయి. ఇలాంటి నిబంధనల వల్లే ఆమె ఈ పని చేసి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. మగ శిశువు ప్రస్తుతం అరిజోనా పిల్లల సంరక్షణ శాఖ సంరక్షణలో ఉన్నాడు.

నాతో వ్యాపారం చేయాలనుకున్నాడు

అమలాపాల్



చెన్నై : నృత్య పాఠశాల యజమాని అళగేశన్ తనతో వ్యాపారం చేయాలని అనుకున్నాడని కథానాయిక అమలాపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఆమె పోలీ సులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. మలేషియాలో మహిళా భివృద్ధికి సంబంధించి డ్యాన్సింగ్ తమిళచ్చి కార్యక్రమంలో పాల్గొనే క్రమంలో టీ నగర్‌లోని నృత్య పాఠశాలలో శిక్షణ తీసు కుంటున్నానని, అక్కడ పాఠశాల నిర్వాహకుడైన అళగేశన్ వేధింపు లకు పాల్పడ్డాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కొన్ని గంటల వ్యవధిలోనే నిందితుడ్ని అదుపులోకి తీసు కున్నారు. ఈ నేపథ్యంలో కథానాయకుడు విశాల్ అమలాపాల్‌ను ప్రశంసించారు. ఎటువంటి బెరుకు లేకుండా ధైర్యంగా ఫిర్యాదు చేసినందుకు హ్యాట్సాఫ్ చెప్పారు. లైంగిక వేధింపులను బయటపెట్టడానికి నిజంగా చాలా తెగింపు ఉండాలన్నారు. దీనిపై అమలాపాల్ తాజాగా స్పందించారు. మీటూ అనే హ్యాష్ ట్యాగ్‌ను జత చేస్తూ తనకు మద్దతు తెలిపిన విశాల్‌కు ధన్యవాదాలు తెలిపారు. 'నా తరపున మాట్లాడినందుకు ధన్యవాదాలు విశాల్. ఇది ప్రతి మహిళ బాధ్యతగా భావిస్తున్నా. వేధింపులపై మౌనం వహించి, వదిలివేయడం సరి కాదని నాకు తెలిసేలా చేశావు. ఆయన (నిందితుడు) నాతో వ్యాపారం చేయాలి అనుకున్నాడు. ఆయనకు ఉన్న గుర్తింపు, ఆయన చేసే పనులు చూసి చాలా భయపడిపోయా' అని అమలాపాల్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

బస్సును నెట్టినట్లు విమానాన్ని నెట్టారు!



జకార్తా : బస్సు ఆగిపోతే ప్రయాణికులు దిగి నెట్టడం చూశాం. మరి విమానం ఆగిపోతే? 35 వేల కిలోల బరువు ఉన్న విమానాన్ని బస్సులా నెట్టడం అంత సులువేమీ కాదు. కానీ ఇండోనేసియా ఎయిర్‌పోర్ట్‌లో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఇండోనేసియాలోని తాంబోలకా విమానాశ్రయంలో గరుడ ఇండోనేసియాకు చెందిన ఓ విమానం రన్‌వేపై ఓ పక్కకు జరిగిపోయింది. దాంతో 20 మంది టెక్నీషియన్లు విమానాన్ని పక్కకు జరిపేందుకు ప్రయత్నించారు. 35 వేల కిలోల బరువు ఉన్న ఈ విమానాన్ని నెట్టేందుకు ప్రయత్నిస్తుండగా అక్కడే ఉన్న కొందరు ప్రయాణికులు వీడియో తీశారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు పోస్ట్ చేయడంతో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. విమానంలో సాంకేతిక సమస్యలు రావడంతో ఇలా నెట్టారేమో అంటూ నెటిజన్లు కామెంట్లు పెట్టారు. అనంతరం ఎయిర్‌లైన్స్ ప్రతినిధి ఇక్సాన్ రోసన్ ఈ ఘటనపై వివరణ ఇచ్చారు. విమానం ల్యాండయ్యే సమయంలో పైలట్ రాంగ్ టర్న్ తీసుకున్నాడని, దాంతో విమానం రన్‌వేపై ఓ పక్కకు వెళ్లిందని పేర్కొన్నారు. రన్‌వేపై ల్యాండయిన తరువాత పార్కింగ్ ఏరియా వద్ద ఎడమ వైపు టర్న్ కావలసిఉందని, కానీ పైలట్ తడబాటు కారణంగా ఇలా జరిగిందని తెలిపారు. విమానాన్ని తరలించే పుష్‌బ్యాక్స్ లేకపోవడంతో టెక్నీషియన్లే దాన్ని పక్కకు మళ్లించడానికి ప్రయత్నించినట్లు వివరించారు.

చెత్తకుండీలో ముద్దులొలికే బోసినవ్వుల పసిపాప

- దత్తత కోసం ప్రజల పోటాపోటీ
- మొరాదాబాద్ అనాథాశ్రమానికి పాప అప్పగింత
- అసలు తల్లిదండ్రులను గుర్తించే పనిలో అధికారులు
- డీఎన్ఏ పరీక్షల్లో రుజువైతేనే అప్పగింత
- లేకుంటే రెండేళ్ల తరువాతే బయటవారికి దత్తత ఛాన్స్



లక్నో : ఉత్తర ప్రదేశ్‌లో మొరాదాబాద్– ఆగ్రా జాతీయ రహదారిపైన ఓ చెత్త కుండీలో శుక్రవారం ఉదయం గుర్తించిన ఆరు నెలల ఆడ శిశువు కోసం సంతానం లేని జంటలు దత్తత తీసుకోవడానికి పోటీ పడుతున్నారు. అందు కోసం పోలీసులు, పిల్లల సంరక్షణ కమిటీ (సీడబ్ల్యూసీ)ని వారు ఆశ్రయిస్తున్నారు. మరో వైపు స్థానిక ప్రభుత్వ సంస్థలు ఆ పాపను ఓ అనాథ శరణాలయానికి అప్పగించారు. తొలుత ఆమె తల్లిదండ్రులెవరో తెలుసుకుంటామని వారు చెప్పారు. పాప ఫోటోలు అటు పలు వార్తాపత్రికల్లోనే కాక సోషల్ మీడియాలోనూ పోస్టు కావడంతో శనివారం ఉదయం నుంచి డజన్ల కొలదీ పిల్లలు లేని జంటలు మొరాదాబాద్‌లోని సీడబ్ల్యూసీ కార్యాలయం ఎదుట క్యూ కడుతున్నారు. వారిలో ఆ పాపను గుర్తించి కాపాడిన భికన్‌పూర్–కుల్వాడా గ్రామస్థులు కూడా ఉన్నారు. మరో వైపు పసిపాప ఎలాగైనా సరే ఆమె తల్లిదండ్రుల వద్దకు క్షేమంగా చేరుకోవాలని చాలా మంది కోరుకుంటున్నారు. పాపను ప్రస్తుతానికి పశ్చిమ యూపీలోని రాంపూర్‌లో ఉన్న ఏకైక అనాథ శరణాలయానికి తరలించామని అధికారులు తెలిపారు. ఈ విషయమై మొరాదాబాద్ సీడబ్ల్యూసీ ప్రెసిడెంట్ గుల్జార్ అహ్మద్ మాట్లాడుతూ, 'పాపను దత్తత ఇవ్వవలసిందిగా ఫోన్లు వస్తూనే ఉన్నాయి. ఆఫీసుకు కూడా పిల్లలు లేని జంటలు వస్తూనే ఉన్నారు. అయితే ఆమె తల్లిదండ్రులెవరో ముందు తెలుసుకునే పనిలో ఉన్నాం. ఆమెను ఎవరికీ అప్పగించబోమని వారికి మేము చెబుతున్నాం' అని తెలియజేశారు. ఆ పాప మా పాపే అంటూ ఎవరైనా వచ్చినా సరే వారికి ముందుగా డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తామని, అక్కడ రుజువుతైనే వారికి అప్పగిస్తామని ఆయన స్పష్టం చేశారు. సీడబ్ల్యూసీలోని మరో సభ్యుడు విన్సెంట్ రామ్ మాట్లాడుతూ, పాప అసలు తల్లిదండ్రులెవరో తెలియకుంటే రెండేళ్ల తరువాతే ఆమెను ఎవరికైనా దత్తత ఇస్తామని చెప్పారు.

మార్‌క్రమ్ కళ్లు చెదిరే క్యాచ్

జొహానెస్‌బర్గ్ : న్యూ వాండరర్స్ మైదానంలో శనివారం భారత్‌తో జరిగిన నాలుగో వన్డేలో దక్షిణాఫ్రికా తాత్కాలిక కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ కళ్లు చెదిరే క్యాచ్ పట్టేశాడు. గాల్లోకి ఎగిరి ఒంటి చేత్తో క్యాచ్ పట్టి ఔరా! అనిపించాడు. ఈ క్యాచ్‌తో భారత్ భారీ స్కోరు చేసే అవకాశాన్ని కోల్పోయింది. సఫారీ స్పీడ్‌స్టర్ రబాడ వేసిన 47వ ఓవర్ ఆఖరి బంతిని భారత ఆల్‌రౌండర్ పాండ్య భారీ షాట్‌కు ప్రయత్నించాడు. ఐతే తన మీదుగా వెళ్తు న్న బంతిని అంచనా వేసిన మార్‌క్రమ్ అంతే వేగంగా ఎగిరి బంతిని ఒడిసిపట్టి పాండ్యను పెవిలియన్ పంపాడు. యువ సారథి చేసిన సాహసానికి అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 289 పరుగులు చేసింది. అనంతరం వర్షం అంతరాయం కారణంగా 28 ఓవర్లలో 202 ప రుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సఫారీలు 25.3 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించి విజయం సాధించారు. 6 వన్డేల సిరీస్‌లో భారత్ వరుసగా 3 మ్యాచ్‌లు గెల వగా.. దక్షిణాఫ్రికా ఒక మ్యాచ్‌లో నెగ్గి సిరీస్ కోల్పోయే ప్రమాదం నుంచి తప్పించుకుంది.



జడేజా శతకం

- సౌరాష్ట్ర సూపర్ విక్టరీ
- 4 వికెట్ల తేడాతో ఓడిన జార్ఖండ్



సికింద్రాబాద్ : సౌతాఫ్రికా టూర్ మిస్ అయిన టీమిండియా స్టార్ స్పిన్నర్ దేశవాళీ క్రికెట్‌లో బ్యాట్‌తో సత్తా చాటుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా ఆదివారం ఇక్కడి జింఖానా మైదానంలో జార్ఖండ్‌తో జరిగిన మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో అద్భుత శతకం బాదేసిన సౌరాష్ట్ర స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా (113) అజేయ శతకం నమోదు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. టాస్ గెలిచి ప్రత్యర్థి బ్యాటింగ్‌కు అప్పగించిన సౌరాష్ట్ర జట్టు వారిని కట్టడి చేయడంలో విఫలమయింది. దీంతో సమస్టిగా రాణించిన జార్ఖండ్ జట్టు సభ్యులు తమ జట్టును 329 పరుగులకు చేర్చారు. ఓపెనర్ ఇషాంత్ కిషన్ (93), సుమిత్‌కుమార్ (64), విరాట్ సింగ్ (44) ఈ స్కోరులో కీలక పాత్ర పోషించారు.

అనంతరం భారీ విజయ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సౌరాష్ట్ర నిలకడగా ఆడింది. ఆరంభంలో ఓపెనర్లు రాబిన్ ఉతప్ప (32), సుమంత్ వ్యాస్ (20) శుభారంభాన్నందిగా మరో టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ ఛతేశ్వర్ పుజారా (44) నికలడగా ఆడి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపాడు. నాల్గో వికెట్‌గా బరిలోకి దిగిన రవీంద్రజడేజా ధాటిగా బ్యాటింగ్ చేస్తూ... 116 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సల సాయంతో 113 పరుగులు (సూపర్ శతకం) సాధించి స్కోరుబోర్డును పరుగులు పెట్టించారు. కొంతసేపు పుజా రాతో కలిసి ఆడిన జడేజా ఆఖరు వరకు క్రీజ్‌లో నిలిచి ప్రేకర్ మాంకడ్ (14), ఛిరాగ్ జాని (59), అర్పిత్ వాస వద (36)లతో కలిసి సౌరాష్ట్రను విజయతీరాలకు చేర్చాడు.

రాణించిన భరత్

- భుయ్, సుమంత్ అర్ధ శతకాలు
- విజయ్ హజారేలో ఆంధ్రా విక్టరీ
- 29 పరుగుల తేడాతో తమిళ నాడు పరాజయం



చెన్నై : విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా ఆదివారం గ్రూప్–సీ విభాగంలో జరిగిన మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. తమిళనాడుతో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆంధ్రా బ్యాట్స్‌మెన్ సమ స్టిగా రాణించారు. ప్రధానంగా ఓపెనర్ శ్రీకర్ భరత్ (82) ఆకట్టుకునే ప్రదర్శన కనబర్చగా... అతనికి తోడు మరో ఓపెనర్ అశ్విన్ హెబ్బర్ (38) చక్కని సహకారం అందించాడు. వీరిద్దరు తొలి వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేసి గట్టి పునాది వేశా రు. అయితే టాప్‌ఆర్డర్‌లో హనుమాన్ విహారీ (5) తక్కువ పరుగులకే పెవీలియన్‌కు చేరగా... ఆ తరువాత క్రీజ్‌లోకి వచ్చిన భుయ్ (52), సు మంత్ (62) కళ్లు చెదిరే అర్ధ శతకాలతో ఆకట్టు కున్నారు. దీంతో అలవోకగా రెండు వందల పరుగులకు చేరువైన క్రమంలో భుయ్ వికెట్‌ను కోల్పోయిన ఆంధ్రా జట్టును ఆఖరు వరకు క్రీజ్ లో నిలిచిన సుమంత్ గిరినాథ్‌రెడ్డితో కలిసి 276 పరుగులకు చేర్చాడు. దీంతో ఆంధ్రా జట్టు తాను ఆడిన 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 276 పరు గులు చేసింది. తమిళ బౌలర్లు షాహకు రెండు వికెట్లు దక్కగా... అశ్విన్‌క్రిస్ట్, విగ్నేష్, వాషింగ్‌ట న్ సుందర్, అపరాజిత్‌లకు తలా ఒక వికెట్ లభించాయి.

అనంతరం 277 పరుగుల విజయ లక్ష్యంతో బరి లోకి దిగిన తమిళనాడు జట్టు సైతం ధీటుగా బ్యా టింగ్ చేసింది. టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ గంగా శ్రీధర్‌రాజు (18) తక్కువ పరుగులకే వికెట్ కో ల్పోయినా... ఆ తరువాత గంధీ (44), నాగదీ సన్ (40), అపరాజిత్ (30), అనిరుధ్ (38) చక్కని ఆటతీరును ప్రదర్శించగా... కౌశిక్ (56) అర్ధ శతకంతో రాణించారు. ఈ పరిణామంతో ఆంధ్రా పరాజయం పరిపూర్ణమవుతుందని పించే క్రమంలో తమిళ టెయిలేండర్లు చేతులెత్తేశారు. ఆఖరు నాలుగు వికెట్లు 23 పరుగుల తేడాతో కుప్పకూలడంతో తమిళ జట్టుకు పరాజయం తప్పలేదు. సమస్టిగా రాణించిన ఆంధ్రా బౌలర్లు శివకుమార్, అయ్యప్ప, భట్, హనుమ విహారీలు తాల రెండు వికెట్లు తీసుకోగా... గిరినాథ్‌రెడ్డి ఒక వికెట్ తీసుకున్నాడు. ఈ క్రమంలో 48.5 ఓవర్లలో ఆలౌటైన తమిళ జట్టు 247 పరుగులకు పరిమితం కాగా... 29 పరుగుల తేడాతో భారత్‌కు విజయం సొంతమైంది.

ప్రపంచకప్‌లో భారత్‌ను ఓడించడం కష్టతరమే : కెప్లర్



జొహానెస్‌బర్గ్ : విరాట్ కోహ్లి సారథ్యంలోని ప్రస్తుత భారత వన్డే జట్టును 2019 వన్డే ప్రపంచకప్‌లో ఓడించడం ఏ జట్టుకైనా కష్టతరమేనని దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ కెప్లర్ వెసెల్స్ అభిప్రాయపడ్డారు. ఆరు వన్డేల సిరీస్‌లో తొలి మూడు మ్యాచ్‌ల్లో సునాయాసంగా గెలుపొంది.. నాలుగో వన్డేలో భారత్ పరాజయం పాలైన సందర్భంగా ఆయన స్పందించారు. ప్రపంచకప్‌లో తలపడే జట్లలో టీమిండియా ఫేవరెట్ అని చెప్పలేను. కానీ వాళ్లు గట్టి పోటీనిస్తారు. ప్రధాన ఆటగాళ్లు గాయాల బారిన పడకుండా ఉంటే అది ఆ జట్టుకు లాభం చేకూర్చే అంశం. వాళ్లను ఓడించడం అంత సులువైన విషయం కాదు. అని కెప్లర్ అన్నారు.

రోహిత్ ఫుట్‌వర్క్ సమస్య

దక్షిణాఫ్రికా పర్యటనలో రోహిత్ శర్మ పరుగులు చేయకుండా వరుసగా విఫలమవడానికి అతని ఫుట్‌వర్కే పెద్ద సమస్యని మాజీ సారథి వివరించారు. సీమ్, బౌన్స్‌లకు సహకరించే పిచ్‌లపై అతని టెక్నిక్‌లో మార్పులు చేసుకోవాల్సిన అవసరముంది. భారత్‌తో పాటు ఆస్ట్రేలియాలో తన టెక్నిక్‌పై ఎలాంటి ప్రభావం ఉండదని ఎందుకంటే అక్కడ బంతి బౌన్స్ మాత్రమే అవుతుందని సీమ్ అంతగా ఉండదని అన్నారు. సీమ్, బౌన్స్ ఉన్న పిచ్‌లపై మాత్రమే అతడు ఇబ్బంది పడుతున్నాడని చెప్పాడు.

గెలిచే మ్యాచ్చే... గెలువలేకపోయాం

- భారత్ ఓటమిపై కోహ్లి వ్యాఖ్య
- సఫారీలకు కలిసొచ్చిన వర్షం
- ప్రభావం చూపిన భారత పీల్డర్ల వైఫల్యం



జోహన్నెస్‌బర్గ్ : దక్షిణాఫ్రికాతో జరిగిన నాల్గో వన్డేలో కూడా గెలిచి సిరీస్‌ను ముందుగానే సాధించాలనుకున్న భారత జట్టుకు నిరాశే ఎదురైంది. వరుసగా మూడు వన్డేలు ఓడి.. సిరీస్ కోల్పోయే ప్రమాదంలో పడ్డ సమయంలో సఫారీలకు కొన్ని అంశలు కలిసొచ్చాయనే చెప్పాలి. తొలుత మ్యాచ్‌పై వర్షం ప్రభావం పడగా, ఆపై భారత జట్టు తమకు వచ్చిన అవకాశాల్ని చేజార్చుకోంది. ప్రధానంగా డేవిడ్ మిల్లర్ ఒకే ఓవర్‌లో రెండు సార్లు అవుటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకోవడం భారత జట్టు విజయంపై ప్రభావం చూపింది. దీనితో భారత కెప్టెన్ కోహ్లి కూడా ఏకీభవించాడు. మ్యాచ్ తర్వాత మాట్లాడిన కోహ్లి..' మాకు వచ్చిన అవకాశాల్ని చేజార్చుకున్నాం. ఏబీ అవుటైన తర్వాత మ్యాచ్‌లో విజయం ఖాయమని అనుకున్నాం. మిల్లర్– క్లాసెన్‌లు విజయాన్ని మాకు దూరం చేశారు. మా నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నారు. యజ్వేంద్ర చాహల్ బౌలింగ్ మిల్లర్ ఇచ్చిన డీప్ స్క్వేర్ లెగ్‌లో శ్రేయస్ అయ్యర్ వదిలేస్తే, అదే ఓవర్‌లో మిల్లర్ బౌల్డ్ అయినప్పటికీ ఆ బంతి నో బాల్ అయ్యింది. దాంతో మాకు విజయావకాశాలు సన్నగిల్లాయి. మరొకవైపు వర్షం కూడా మా విజయాన్ని దూరం చేసిందనే చెప్పాలి. వర్షం కారణంగా మ్యాచ్ ఒక్కసారిగా టీ20 తరహాలో మారిపోయింది. ఇవన్నీ ఫలితం మాకు ప్రతికూలంగా మారడానికి కారణం. తదుపరి వన్డేల్లో ఎటువంటి పొరపాట్లు చేయకుండా విజయాన్ని సొంతం చేసుకుంటామనే ఆశిస్తున్నా' అని కోహ్లి పేర్కొన్నాడు. నాల్గో వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 50 ఓవర్లలో ఏడు వికెట్లకు 289 పరుగులు చేసింది. అయితే పదే పదే వర్షం కురవడం వల్ల సఫారీల లక్ష్యం 28 ఓవర్లలో 202కు మారడం ఆ జట్టుకు వరమైంది. చేతిలో వికెట్లు ఉండటంతో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ టీ20 తరహాలో ఆడి జట్టును 25.3 ఓవర ల్లో 207 పరుగులు చేసి గెలిపించారు.

మాకు గెలిచే అర్హత లేదు

దక్షిణాఫ్రికాతో నాలుగో వన్డేలో భారత్‌కు గెలిచే అర్హత లేదని టీమిండియా సారథి విరాట్ కోహ్లి అన్నాడు. ఆతిథ్య సఫారీ జట్టు చేతిలో ఓడిన తీరుపై అతడు అసంతృప్తి వ్యక్తం చేశాడు. వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను కుదించారు. లక్ష్యాన్ని 28 ఓవర్లకు 202 పరుగులు చేయాల్సిందిగా నిర్ణయించారు. మ్యాచ్ అనంతరం కోహ్లి మాట్లాడుతూ.. లక్ష్యాన్ని కుదించడంతో ఈ వన్డే ఓ టీ20 మ్యాచ్‌లా మారింది. మాకు అనుకూలంగా వచ్చిన అవకాశాలను అందివుచ్చుకోలేకపోయాం. మేము మ్యాచ్‌లో గెలుపొందేందుకు అనర్హులం అని ఆవేదన వ్యక్తం చేశాడు. మ్యాచ్‌లో వచ్చిన ఛాన్స్‌లను పోగొట్టుకోకూడదు. ప్రత్యర్థులను కట్టడి చేయాలనుకుంటున్న తరుణంలో ఒకే ఓవర్లో డేవిడ్ మిల్లర్ రెండుసార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో విరాట్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఛేదనలో చాహల్ బౌలింగ్‌లో డేవిడ్ మిల్లర్ 6 పరుగులతో ఉండగా అతడి క్యాచ్‌ను శ్రేయాస్ అయ్యర్ వదిలేశాడు.. మళ్లీ అదే ఓవర్లో మిల్లర్ బౌల్డయినప్పటికీ.. అది నోబాల్‌గా తేలడంతో అతను మరోసారి బతికిపోయాడు. ఈ రెండు అవకాశాలే మ్యాచ్‌ను మలుపుతిప్పాయి.

కొంప ముంచిన వర్షం

- దానికితోడు మిల్లర్ ప్రదర్శన
- మ్యాచ్ ఓటమిపై ధావన్ వ్యాఖ్య



జొహానెస్‌బర్గ్ : రెండు సార్లు వర్షం అంతరాయం కలిగించడం, డేవిడ్ మిల్లర్ దూకుడుగా ఆడటంతో టీమిండియా అవకాశాలు దెబ్బతిన్నాయని ఓపెనర్ శిఖర్ ధావన్ అన్నాడు. ఆరు వన్డేల సిరీస్‌లో భాగంగా శనివారం జరిగిన నాలుగో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. దీంతో సిరీస్ 3–1గా మారింది. మ్యాచులో మిల్లర్‌కు రెండు సార్లు జీవన దానాలు లభించాయి. 6 పరుగుల వద్ద క్యాచ్ మిస్సవ్వగా, 7 పరుగుల వద్ద చాహల్ నోబాల్ విసిరాడు. ఆ తర్వాత అతడు చెలరేగి ఆడి 28 బంతుల్లోనే 39 పరుగులు చేశాడు. క్యాచ్ చేజారడం, నోబాల్‌కు వికెట్ పడటమే కీలకంగా మారాయి. వాటితో మ్యాచ్ గమనం మారింది. లేదంటే మేం అప్పటికే మంచి స్థానంలో ఉన్నాం. వర్షం ప్రభావమూ ఉంది. దాంతో గత మూడు మ్యాచుల్లో తిప్పినట్టు మా స్పిన్నర్లు బంతిని తిప్పలేకపోయారు. బంతి తడిచినప్పుడు ఆట భిన్నంగా ఉంటుంది అని ధావన్ అన్నాడు. రెండు సార్లు వర్షం రావడంతో దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 28 ఓవర్లకు కుదించారు. రెండు సార్లు వర్షం రావడంతో ఔట్‌ఫీల్డ్ అంతా చిత్తడిగా మారింది. దానికి తోడు మిల్లర్ చాలా బాగా ఆడాడు. అతనికి అదృష్టమూ తోడైంది. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మ్యాచ్ గమనాన్ని మార్చేశాడు. మా యువ స్పిన్ ద్వయం ఇప్పటి వరకు చాలా మంచి ప్రదర్శనలు చేసింది. వారికి మేమెప్పుడూ మద్దతుగా నిలుస్తాం. ప్రతి ఒక్కరికీ ఇలాంటి రోజులు ఉంటాయి. స్పిన్నర్లు వికెట్లు తీస్తారని మా సారథి భావించి ఉంటాడు. అందుకే భువి, బుమ్రాకు బంతి ఇవ్వలేదు. నా వందో మ్యాచులో వంద పరుగులు చేయడం చాలా సంతోషం. నా లయను చక్కగా కొనసాగించాను అని ధావన్ అన్నాడు.

అజార్, గేల్‌లను అధిగమించిన కోహ్లి



జొహానెస్‌బర్గ్ : రికార్డుల రారాజు, టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి మరో అరుదైన ఘనతను చేరుకున్నాడు. అజారుద్దీన్, క్రిస్ గేల్ రికార్డులను అధిగమించి.. భారత్ తరవున అత్యధిక వన్డే పరుగులు సాధించిన టాప్–5 ఆటగాళ్ల జాబితాలో చేరాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగో వన్డేలో కోహ్లి 83 బంతుల్లో 75 పరుగులు చేశాడు. దీంతో మొత్తం 206 వన్డేల్లో కోహ్లి చేసిన పరుగులు 9,423కు చేరాయి. ఈ పరుగులతో కోహ్లి.. మాజీ కెప్టెన్ అజారుద్దీన్ (9378 పరుగులు), వెస్టిండీస్ ఆటగాడు క్రిస్ గేల్ (9,420)లను అధిగమించాడు. అజారుద్దీన్ 308 ఇన్నింగుల్లో (334 మ్యాచ్‌లు) 9,378 పరుగులు సాధిస్తే.. కోహ్లి 198 ఇన్నింగుల్లోనే(206 మ్యాచ్‌లు) ఈ ఘనత సాధించడం విశేషం. మరోవైపు కోహ్లి.. వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించిన టాప్–5 భారత ఆటగాళ్ల జాబితాలోకి చేరాడు. ఈ జాబితాలో సచిన్ (18,426), గంగూలీ (11,363), ద్రవిడ్ (10,889), ధోని (9,954) వరుసగా మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నారు. దక్షిణాఫ్రికాతో శనివారం జరిగిన నాలుగో వన్డేలో భారత్ ఓటమిపాలైన విషయం తెలిసిందే. వరుసగా మూడు వన్డేల్లో ఓడిన సఫారీలు ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్ కోల్పోయే ప్రమాదం నుంచి బయటపడ్డారు. వర్షం వల్ల దక్షిణాఫ్రికా లక్ష్యం 28 ఓవర్లలో 202గా మారడంతో.. 25.3ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

నన్ను కోహ్లి ఆశ్చర్యానికి గురిచేశాడు'



జోహన్నెస్‌బర్గ్ : భారత క్రికెట్ జట్టులో డెత్ ఓవర్ల స్పెషలిస్టులుగా గుర్తింపు తెచ్చుకున్న పేసర్లు భువనేశ్వర్ కుమార్, బూమ్రాలకు సాధ్యమైనన్ని ఎక్కువ ఓవర్లు ఇవ్వకపోవడంపై దక్షిణాఫ్రికా ఆటగాడు క్లాసెన్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. తమ జట్టు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో స్లాగ్ ఓవర్లలో బూమ్ర, భువీలకు భారత కెప్టెన్ కోహ్లి బౌలింగ్ ఎందుకు ఇవ్వలేదో తనకు అర్థం కాలేదన్నాడు. వీరిని పక్కకు పెట్టి స్పిన్నర్లు చాహల్, కుల్దీప్ యాదవ్‌లు చేత డెత్ ఓవర్లు వేయించడంతో ఆశ్చర్యపోయానన్నాడు. 'నన్ను కోహ్లి కచ్చితంగా ఆశ్చర్యానికి గురి చేశాడు. భారత జట్టులో డెత్ ఓవర్ల స్పెషలిస్టులుగా బూమ్రా, భువనేశ్వర్‌లు అందుబాటులో ఉన్నారు. మరి అటువంటప్పుడు చివరి ఓవర్లలో వారిని దూరంగా పెట్టి స్పిన్ ద్వయం చేత ఎందుకు బౌలింగ్ చేయించినట్లు. భారత పేసర్లతో ఆఖర్లో కనీసం రెండేసి ఓవర్లు వేయిస్తారని మిల్లర్–నేను అనుకున్నాం. కానీ అందుకు భిన్నంగా స్పిన్నర్ల చేత కోహ్లి బౌలింగ్ చేయించి ఆశ్చర్యపరిచాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకూ స్పిన్నర్లని ఎదుర్కోవడానికి ఇబ్బంది పడ్డాం. కానీ సిరీస్ ఆరంభంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవు. మేము పూర్తిగా స్పిన్ ఎదుర్కొనడానికి కసరత్తులు చేశామని చెప్పను. గత మూడు రోజుల నుంచి కుల్దీప్ బౌలింగ్‌పై బాగా హోమ్‌వర్క్ చేశాం. చైనామన్ బౌలర్(ఎడమచేతి మణికట్టు స్పిన్నర్) కుల్దీప్‌ను ఆడటానికే ఎక్కువ ఇబ్బంది పడుతున్నాం. దాంతో అతన్ని తిప్పికొట్టడానికి ఎక్కువ ప్రాక్టీస్ చేశాం' అని క్లాసెన్ పేర్కొన్నాడు. డీకాక్ స్థానంలో తుది జట్టులోకి వచ్చిన కాస్లెన్ 27 బంతుల్లో 47 పరుగులు చేసి సఫారీల విజయంలో కీలక పాత్ర పోషించాడు. నాల్గో వన్డేలో కుల్దీప్–చాహల్‌లు 11.3 ఓవర్లు బౌలింగ్ వేసి 119 పరుగులిచ్చారు. అదే సమయంలో మూడు వికెట్లను మాత్రమే సాధించారు.

దక్షిణాఫ్రికాకు జరిమానా

జొహానెస్‌బర్గ్ : భారత్‌తో జరిగిన నాలుగో వన్డేలో దక్షిణాఫ్రికా జట్టుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) జరిమానా విధించింది. శనివారం వాండరర్స్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో తొలుత టీమిండియా బ్యాటింగ్ చేసింది. నిర్ణీత సమయానికి మించి ఒక ఓవర్ ఆలస్యంగా వేసినందుకు ఐసీసీ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ ఈ నిర్ణ యం తీసుకున్నారు. ఐసీసీ నిబంధనల ప్రకారం స్లో ఓవర్ రేట్ కారణంగా సఫారీ జట్టుకు వారి మ్యాచ్ ఫీజులో 10శాతం, కెప్టెన్‌కు 20శాతం జరిమానా పడుతుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత స్లో ఓవర్‌రేట్ కారణంగా జరిమానా విధిస్తున్నట్లు చేసిన ప్రతిపాదనకు ఎలాంటి వాదనలు చేయకుండానే తాత్కాలిక సారథి మార్‌క్రమ్ అంగీకరించాడు.

పాండ్యతో డేటింగ్‌పై స్పందించిన నటి ఎల్లీ



ముంబయి : ప్రముఖ క్రికెటర్ హార్దిక్ పాండ్య.. బాలీవుడ్ నటి ఎల్లీ అవ్రమ్‌తో డేటిం గ్‌లో ఉన్నాడంటూ కొంతకాలంగా వార్తలు వెలువుడుతున్నాయి. హార్దిక్ సోదరుడు కృనాల్ పాండ్య వివాహ వేడుకకు ఎల్లీ హాజరైంది. అప్పుడు ఎల్లీ.. హార్దిక్ పక్కనే నిలబడి ఫొటో దిగడంతో వదంతులకు మరింత ఊతమిచ్చినట్లైంది. ఈ విషయం గురించి తాజాగా ఎల్లీ స్పందించింది. ఈ విషయం గురించి ఇప్పుడు తానేం చెప్పినా ఎవ్వరూ నమ్మరని అంటోంది. ప్రజలు నా గురించి ఏమన్నా అనుకోనివ్వండి. ప్రతీ విషయంలో సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన అవసరం నాకు లేదు. హార్దిక్‌తో డేటింగ్‌లో ఉన్నానంటూ వస్తున్న వదంతులపై స్పందిస్తే నాకు నేనే మరిన్ని పుకార్లు సృష్టించుకున్నట్లు అవుతుంది. ఇప్పటివరకు నా గురించి ఎన్నో తప్పుడు వార్తలు రాశారు. వాటి గురించి కూడా నేనెప్పుడూ స్పందించలేదు. సెలబ్రిటీలంటే అంతే. ఇలాంటి విషయాలు తెలుసుకోవాలని ఉవ్విళ్లూరుతుంటారు. అలా అని మేము మా పనులను మానుకోలేం. అని చెప్పుకొచ్చింది ఎల్లీ. గతంలో హార్దిక్..బాలీవుడ్ నటి పరిణీతి చోప్రాతో డేటింగ్‌లో ఉన్నాడని కూడా వార్తలు వెలువడ్డాయి. పరిణీతి ట్విటర్‌లో పోస్ట్ చేసిన ఓ ఫొటోపై హార్దిక్ కామెంట్ చేయడంతో వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని వదంతులు వినిపించాయి. ఆ తరువాత అలాంటిదేమీ లేదని హార్దిక్ క్లారిటీ ఇచ్చాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·